RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 287, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 21 - జనవరి - 2026 , వెల రూ.5/-






ఫ్రాన్స్ షాంపేన్ పై 200 శాతం పన్ను..

## ట్రంప్ తాజా వార్నింగ్



- అమెరికా శాంతి మండలిలో చేరబోనన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్
- తన ఆహ్వానాన్ని తిరస్కరించడంపై ట్రంప్ సీరియస్
- ఫ్రాన్స్ నుంచి అమెరికా దిగుమతి చేసుకునే షాంపేన్, వైన్ లపై భారీ

2లో

ఆ కంపెనీని కొనమంటారా, వద్దంటారా...

## ఎక్స్ యూజర్లను అభిప్రాయం అడిగిన ఎలాన్ మస్క్

ర్యాన్ఎయిర్ సీఈఓతో మాటల యుద్ధం తర్వాత మస్క్ సంచలన పోల్



- ఎయిర్‌లైన్స్‌ను కొనుగోలు చేయాలా అని ఎక్స్‌లో యూజర్ల అభిప్రాయ సేకరణ
- విమానాల్లో స్టార్‌లింక్ వైఫై ఏర్పాటుపై వివాదంతో మొదలైన గొడవ

2లో

## రోడ్లు, నీళ్లు చంపేస్తుంటే.. ఎవరు జవాబుదారీ

నోయిడా టెకీ మరణంపై రాహుల్ గాంధీ



- ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే ఆ ఘటన చోటుచేసుకుంది
- సరైన జవాబుదారీతనం లేకపోవడంవల్లే దేశంలో పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు
- “రోడ్లు (నోయిడా ఘటనను ఉద్దేశిస్తూ).. నీళ్లు (ఇందౌర్ ఘటన).. అగ్నిప్రమాదాలు (గోవా ఘటన) ప్రాణాలు తీస్తున్నాయి

ఢిల్లీ : ఉత్తర్‌ప్రదేశ్ నోయిడాలో నీటిగుంతలో పడి సాఫ్ట్ వేర్ ఉద్యోగి యువరాజ్ మెహతా మరణించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే ఆ ఘటన చోటుచేసుకుందని ఆరోపించారు. ఇటీవల ఇందౌర్‌లో చోటుచేసుకున్న మిగతా.. 2లో



2లో

బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు

## వసూలు చేయవద్దు

- హైకోర్టు కీలక ఆదేశాలు
- వాహనం లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదన్న హైకోర్టు
- వాహనదారుడు చెల్లిస్తేనే చలానా మొత్తం తీసుకోవాలన్న హైకోర్టు
- వాహనదారుడికి చెల్లించడం ఇష్టంలేకపోతే నోటీసులు జారీ చేయాలన్న హైకోర్టు

ఇకపై నితిన్ నబినే నా బాస్..

# నేను కార్యకర్తను మాత్రమే

- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని



ఢిల్లీ: బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన మిగతా.. 2లో



## యూఏఈ ఆర్థిక మంత్రితో చంద్రబాబు కీలక భేటీ

- దావోస్‌లో అల్ మార్రీతో చంద్రబాబు సమావేశం
- మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు అంశంపై చర్చ
- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కలిసి పనిచేయడానికి ఇరు పక్షాల అంగీకారం

వరుస భేటీలతో రాష్ట్రానికి

## పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం



- దావోస్‌లో సీఎం చంద్రబాబు బిజీబిజీ.. యూఏఈ మంత్రితో కీలక భేటీ
- దావోస్ పర్యటనలో బిజీగా ఉన్న సీఎం చంద్రబాబు
- యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రితో సమావేశం
- ఆహారం, లాజిస్టిక్స్, ఇంధన రంగాలపై కీలక చర్చలు
- ఐదు రోజుల పాటు కొనసాగనున్న దావోస్ సదస్సు

అమరావతి: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు చురుగ్గా పాల్గొంటున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆయన వివిధ దేశాల మంత్రులు, పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలతో బిజీగా గడుపుతున్నారు. మిగతా.. 2లో

మెట్రో ఫేజ్-II కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున

# చేయాల్సిన కార్యక్రమాలన్నీ చేపడుతోంది

మెట్రో రైల్ ఫేజ్-II మంజూరు కోసం నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం

పెండింగ్ లో ఉన్న ఫేజ్-II ప్రాజెక్టును తన పలుకుబడిని ఉపయోగించి వీలైనంత తొందరగా ఆమోదింపజేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాసిన లేఖ



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-II మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ గారితో జరిగిన సమావేశం మేరకు, మెట్రో ఫేజ్-II కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేయాల్సిన కార్యక్రమాలన్నీ చేపడుతోందని తెలియజేస్తూ ముఖ్యమంత్రి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారికి లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-II నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఇద్దరు అధికారులతో కూడిన ఒక సంయుక్త కమిటీలో చేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇద్దరు అధికారులను నామినేట్ చేసేందుకు వేచి చూస్తోందని కిషన్ రెడ్డి జనవరి 15 వ తేదీన రాసిన లేఖలో పేర్కొన్న అంశాలను ప్రస్తావిస్తూ, దానికి సంబంధించిన వివరాలను కూడా ముఖ్యమంత్రి తన లేఖలో తెలియజేశారు. కమిటీ కూర్పునకు సంబంధించిన వివరాలను ఇప్పటికే కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. మెట్రో రైల్ ఫేజ్-II మంజూరు కోసం నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నామని, ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న ఫేజ్-II ప్రాజెక్టును తన పలుకుబడిని ఉపయోగించి వీలైనంత తొందరగా ఆమోదింపజేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాసిన లేఖలో కోరారు.



2లో

## అది సిట్ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

- హరీశ్ రావు సిట్ విచారణపై కేటీఆర్ ఆగ్రహం
- అది సిట్ విచారణ కాదు, పిచ్చి విచారణ అని వ్యాఖ్య
- సింగరేణి టెండర్ల స్కాంలో సీఎం బావమరిది సూత్రధారి అని ఆరోపణ
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను

# మించిన గమ్యస్థానం లేదు

దావోస్ లో చంద్రబాబు టీమ్ బిజీ బిజీ

- ఒక్కసారి ఏపీకి వచ్చి చూడాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- కూటమి ప్రభుత్వ వ్యాపార వేగం కళ్లారా చూడాలని సూచన






అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను మించిన ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను, పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో తాము పాటిస్తున్న ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ విధానాలను చూసిన తర్వాతే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, సీఐఐ నిర్వహించిన మిగతా.. 2లో

సిట్ నోటీసులు.. డైవర్షన్ కోసం

## రేవంత్ ఆడుతున్న సిల్లీ డ్రామా

సీఎం రేవంత్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడబోం



- డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో తనకు సిట్ నోటీసులు ఇచ్చారు
- చట్టాలపై గౌరవముంది.. పిలిచిన సమయానికి విచారణకు హాజరవుతా. నేను ఏ తప్పూ చేయలేదు.. భయపడను
- రేవంత్ బామ్మర్ది బాగోతం, మున్సిపల్ ఎన్నికల ముందు అవినీతిని బయటపెట్టినందుకే నోటీసులు ఇచ్చారు

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడబోమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో మిగతా.. 2లో

## ఆ కంపెనీని కొనమంటారా, వద్దంటారా...
### ఎక్స్ యూజర్లను అభిప్రాయం అడిగిన ఎలాన్ మస్క్

ఢిల్లీ: టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తన సోషల్ మీడియా పోస్ట్‌తో సంచలనం సృష్టించారు. యూరప్‌కు చెందిన అతిపెద్ద బడ్జెట్ ఎయిర్‌లైన్ 'ర్యాన్ఎయిర్'ను కొనుగోలు చేయమంటారా? అంటూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోల్ ప్రారంభించారు. ర్యాన్ఎయిర్ సీఈఓ మైఖేల్ ఓ'లియరీతో జరిగిన తీవ్ర వాగ్వాదం తర్వాత ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ర్యాన్ఎయిర్ విమానాల్లో స్టార్‌లింక్ సేవలను ఇన్‌ఫ్లైట్ వైఫైగా ఉపయోగించడంపై మొదలైన వ్యాపార విభేదం వ్యక్తిగత దూషణల వరకు వెళ్లింది. తమ వ్యాపారానికి స్టార్‌లింక్ ఖర్చులు సరిపడవని ర్యాన్ఎయిర్ ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ర్యాన్ఎయిర్ సీఈఓ ఓ'లియరీ.. మస్క్‌ను "ఒక ఇడియట్" అని, అతడిని ఎవరూ పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. దీనిపై మస్క్ ఘాటుగా స్పందిస్తూ ఓ'లియరీ "అట్టర్ ఇడియట్" అని, "అతడిని ఉద్యోగంలో నుంచి తీసేయండి" అని పోస్ట్ చేశారు. ఈ మాటల యుద్ధం నేపథ్యంలోనే మస్క్.. ర్యాన్ఎయిర్‌ను కొనుగోలు చేయాలా వద్దా అని పోల్ నిర్వహించారు. కొద్ది గంటల్లోనే ఈ పోల్‌కు 7,50,000కు పైగా ఓట్లు రాగా, 76.8 శాతం మంది కొనుగోలుకు మద్దతు తెలిపారు. తనదైన శైలిలో స్పందించిన మస్క్, "ర్యాన్ఎయిర్‌ను 'ర్యాన్' అనే వ్యక్తి నడపాలి, అతడిని అసలైన పాలకుడిగా చేయడం మీ విధి" అంటూ చమత్కరించారు. అయితే, ఇది కేవలం సరదా పోలా లేక నిజంగానే టేకోవర్ చేసే ఉద్దేశం ఉందా అనే దానిపై మస్క్ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

## అది సిట్ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్ రావును సిట్ విచారించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇది సిట్ విచారణ కాదని, పిచ్చి విచారణ అని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. న్యాయం కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకైనా వెళతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతోందని ఆరోపించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలు సూత్రధారి ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డేనని సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు వాహనాల పెండింగ్ చలాన్‌లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్‌ల విషయంలో వాహనదారులను బలవంత పెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్‌లు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్‌ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ట్రాఫిక్ పోలీసులకు ఈ ఆదేశాలు జారీ చేసింది. చలాన్‌లు చెల్లించాలని వాహనాల తాళాలు లాక్కోవడం, వాహనాన్ని ఆపడం వంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాఫిక్ పోలీసులకు సూచించింది. వాహనం ఆపినప్పుడు వాహనదారు స్వచ్ఛందంగా చలాన్‌లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేయవచ్చని పేర్కొంది. వాహనదారులు చలానా చెల్లించడానికి ఇష్టపడకుంటే చట్ట ప్రకారం వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

### ఫ్రాన్స్ షాంపేన్ పై 200 శాతం పన్ను..
## ట్రంప్ తాజా వార్నింగ్

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. గాజా పునర్నిర్మాణం కోసం తాను ప్రతిపాదించిన శాంతి మండలి (బోర్డ్ ఆఫ్ పీస్)లో చేరేందుకు విముఖత ప్రదర్శించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఫ్రాన్స్ నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వైన్, షాంపేన్ లపై ఏకంగా 200 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. అయితే, టారిఫ్ లు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న బెదిరింపులకు తాము లొంగబోమని మాక్రాన్ స్పష్టం చేశారు.

మండలి నిబంధనలపై మాక్రాన్ అభ్యంతరం..

ఇజ్రాయెల్ తో జరిగిన యుద్ధంలో గాజా పూర్తిగా చితికిపోయిన విషయం తెలిసిందే. యుద్ధం జరుగుతున్న సమయంలోనే గాజా పునర్నిర్మాణ బాధ్యత తమదేనని ట్రంప్ ప్రకటించారు. శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించి ఇజ్రాయెల్ తో యుద్ధం విరమింపజేశారు. గతంలో చెప్పినట్లుగానే గాజా పునర్నిర్మాణం దిశగా ట్రంప్ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలోనే శాంతి మండలి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. అందులో చేరాలంటూ వివిధ దేశాలకు ఆహ్వానం పలికారు. ఫ్రాన్స్ కు కూడా ఆహ్వానం పలకగా.. మాక్రాన్ సున్నితంగా తిరస్కరించారు. శాంతి మండలి నిబంధనలు గాజా ప్రాంతానికే పరిమితం కాదని, మండలి పరిధి విస్తృతంగా ఉందని మాక్రాన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి సూత్రాలకు విరుద్ధంగా ఉండే అవకాశం ఉందన్నారు. అందుకే ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు మాక్రాన్ వెల్లడించారు. రష్యా, అర్జెంటీనా, భారత్, పాకిస్థాన్ సహా పలు దేశాలను శాంతి మండలిలో చేర్పించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. దావోస్‌లో జరగనున్న సదస్సులో దీనిపై సంతకాలు చేయించాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఈ మండలిలో శాశ్వత సభ్యత్వం ఆశించే దేశాలు కనీసం 1 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చాలని ట్రంప్ నిబంధన పెట్టారు.

### సిట్ నోటీసులు.. డైవర్షన్ కోసం
## రేవంత్ ఆడుతున్న సిల్లీ డ్రామా
### సీఎం రేవంత్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడబోం

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడబోమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో తనకు సిట్ నోటీసులు ఇచ్చారని.. సీఎం ఆడుతున్న సిల్లీ డ్రామా ఇది అని వ్యాఖ్యానించారు. సిట్ విచారణకు హాజరయ్యే ముందు కోకాపేటలో మాజీ మంత్రి కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. "సోమవారం రాత్రి 9 గంటలకు నోటీసులు ఇచ్చి మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. చట్టాలపై గౌరవముంది.. పిలిచిన సమయానికి విచారణకు హాజరవుతా. నేను ఏ తప్పూ చేయలేదు.. భయపడను. రేవంత్ బామ్మర్ది బాగోతం, మున్సిపల్ ఎన్నికల ముందు అవినీతిని బయటపెట్టినందుకే నోటీసులు ఇచ్చారు. ఇలాంటివి నాకు కొత్త కాదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు ఎన్ని కేసులు పెట్టినా కేసీఆర్ నాయకత్వంలో పోరాడాం. ఆరు గ్యారంటీలు, ఇతర హామీల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. బొగ్గు కుంభకోణం, వాటాల పంచాయతీ ప్రజలకు అర్థమైంది. వాటి నుంచి ప్రజలు, మీడియా దృష్టి మళ్లించేందుకే ఇలాంటి చర్యలు చేపట్టారు. పంచాయతీ ఎన్నికల్లో రేవంత్ అంచనాలు తప్పాయి. వారు ఊహించని స్థాయిలో బీఆర్ఎస్‌కు స్థానాలు వచ్చాయి. కృష్ణా నీటిని ఆంధ్రాకు అప్పగిస్తున్నారు. రెండేళ్ల నుంచి ఫోన్ ట్యాపింగ్‌పై డ్రామాలు ఆడుతున్నారు. గతంలో నాపై పెట్టిన కేసులను హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టేశాయి. న్యాయం మావైపు ఉంది. సుప్రీంకోర్టే కొట్టివేసిన తర్వాత మళ్లీ నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడమేంటి? ఎన్నిసార్లు పిలిచినా వస్తాం. అవినీతి బాగోతాలను బయటపెడుతూనే ఉంటాం" అని హరీశ్‌రావు అన్నారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి బహిరంగ లేఖ

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వానికి సింగరేణిలో 49 శాతం వాటా ఉందని.. అక్కడ జరుగుతున్న అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డితో కుమ్మక్కు కాకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డిని కోరారు. అన్ని ఆధారాలు ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.

## యూఏఈ ఆర్థిక మంత్రితో చంద్రబాబు కీలక భేటీ

అమరావతి: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక భేటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో సీఎం చంద్రబాబు సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఏపీ యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కలిసి పనిచేయడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. ఈ సందర్భంగా యూఏఈకి చెందిన దాదాపు 40 సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని అల్ మార్రీ వెల్లడించడం విశేషం. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, ఎగుమతులకు ఇది పెద్ద అవకాశంగా మారనుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లోనూ యూఏఈ పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ భేటీతో ఏపీకి అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులు వచ్చే అవకాశాలు మరింత పెరిగాయని విశ్లేషకులు చెబుతున్నారు.

## వరుస భేటీలతో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం

అమరావతి: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు చురుగ్గా పాల్గొంటున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆయన వివిధ దేశాల మంత్రులు, పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలతో బిజీగా గడుపుతున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆహారం, మల్టీ మోడల్ లాజిస్టిక్స్, ఇంధనం, ఓడరేవులు, రిటైల్ వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో సమావేశానికి సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. ఆదివారం రాత్రి గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక బృందంతో దావోస్‌కు బయలుదేరిన చంద్రబాబుకు యూరప్‌లోని ప్రవాస తెలుగు వారు, స్విట్జర్లాండ్‌లోని భారత రాయబారి ఘన స్వాగతం పలికారు. ఐదు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో భాగంగా చంద్రబాబు మరిన్ని సమావేశాల్లో పాల్గొని, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనున్నారు.

### ఇకపై నితిన్ నబినే నా బాస్..
## నేను కార్యకర్తను మాత్రమే

మొదటి పేజి తరువాయి

నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్రమే" అని మోదీ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోదీ అన్నారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు. అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

### రోడ్లు, నీళ్లు చంపేస్తుంటే..
## ఎవరు జవాబుదారీ

మొదటి పేజి తరువాయి

ఇటీవల ఇండోర్‌లో చోటుచేసుకున్న కలుషిత నీటి మరణాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. సరైన జవాబుదారీతనం లేకపోవడంవల్లే దేశంలో పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "రోడ్లు (నోయిడా ఘటనను ఉద్దేశిస్తూ).. నీళ్లు (ఇండోర్ ఘటన).. అగ్నిప్రమాదాలు (గోవా ఘటన) ప్రాణాలు తీస్తున్నాయి. వంతెనలు, కాలుష్యం, అవినీతి.. ఇలా అనేక కారణాలతో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. పట్టణాల్లో ఇలాంటి ఘటనలకు నిధులు, సాంకేతికత, పరిష్కారం లేకపోవడం కారణం కాదు. సరైన సమయంలో ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడమే అసలైన సమస్య. ప్రభుత్వ పట్టింపు లేని చర్యలే ఈ మరణాలకు కారణం" అని మండిపడ్డారు. ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేస్తోన్న యువరాజ్ గతవారం విధులు ముగించుకొని ఇంటికి తిరిగొస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. నోయిడాలోని సెక్టార్-150లోని ఏటీఎస్ లే గ్రాండియోస్ కూడలి వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి మురుగుకాలువ గోడను ఢీకొట్టి పక్కనే ఉన్న నీటి గుంతలో పడింది. ఊపిరాడక ఆ టెకీ ప్రాణాలు కోల్పోయారు. ఈ నీటి గుంత గురించి గతంలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా.. ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపించారు.

## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన గమ్యస్థానం లేదు

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు, సీఐఐ నిర్వహించిన "ఇండియా ఎట్ ది సెంటర్: ది జాగ్రఫీ ఆఫ్ గ్రోత్ - ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే సెషన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని, అది ఒక వ్యూహాత్మక ప్రయోజనం (స్ట్రాటజిక్ అడ్వాంటేజ్) అని పారిశ్రామిక దిగ్గజాలకు చెప్పినట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "భారత్‌లోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో దాదాపు నాలుగో వంతు వాటాతో, మా వ్యాపార నిర్వహణ వేగం ఏపీని ఒక ప్రధాన పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టింది. దీర్ఘకాలిక వృద్ధి కోసం మాతో భాగస్వాములు కావాలని ప్రపంచ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని, ఈ పరివర్తనలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని అధికారిక విడుదల వెల్లడించింది. ఈ సెషన్‌లో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఫ్యూయల్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలపై చర్చ జరిగింది.


భవిష్యత్ ప్రణాళికలు, ప్రభుత్వ మద్దతు

వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, పెట్టుబడి అవకాశాలను చంద్రబాబు నాయుడు విస్తృతంగా వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, విమానాశ్రయాలు, హైవే కనెక్టివిటీ వంటి అంశాలపై తాము ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సంకీర్ణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. వ్యవసాయ, వైద్య రంగాల్లో డ్రోన్‌లను వినియోగించనున్నట్లు, 2026 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి డ్రోన్ అంబులెన్స్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1,054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలే తమ బలం అని సీఎం పేర్కొన్నారు. రాబోయే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

దావోస్ అనుభవం, మారిన పరిస్థితులు

"నేను దశాబ్దాలుగా దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదికకు హాజరవుతున్నాను. ప్రతిసారీ ఇక్కడికి వచ్చినప్పుడు పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటాను. కొత్త ఆలోచనలను పంచుకుంటాను. టెక్నాలజీతో సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని, దానికి అనుగుణంగా విధానాలను రూపొందిస్తాను. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలను అర్థం చేసుకుని రాష్ట్రాన్ని వ్యాపార అనుకూల రాష్ట్రంగా మారుస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు. "నాలెడ్జ్ ఎకానమీ (జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ) దేశ ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుంది. సంపద సృష్టి జరుగుతుంది. భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారు. టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలం. ప్రపంచంలో మరే దేశానికీ లేని యువశక్తి భారత్‌కు ఉంది. దేశానికి ప్రస్తుతం అసమానమైన, సమర్థవంతమైన నాయకత్వం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామికవేత్తలను తీసుకురావడం చాలా కష్టంగా ఉండేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. తెలుగు ప్రజల విజయాలు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఒక సానుకూల అంశంగా మారాయి" అని చంద్రబాబు వివరించారు.

## మా పోర్టుల్లో హైడ్రోజన్ పైలట్ వాహనాలను తయారు చేయండి




అమరావతి: విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్ ట్రాక్టర్స్ పైలట్ వాహనాలను తయారు చేసి వినియోగించాలని కాంప్లెక్ట్ వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్ అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఏఓ సంస్థను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. స్పెయిన్‌కు చెందిన ఎవల్యూషన్ సినర్జిటిక్ ఆటోమోటివ్ ఎస్ఎల్ సంస్థ ఎండీ జోస్ మెల్లాడోతో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏపీ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, జీరో-ఎమిషన్ వెహికల్స్ (జడ్ఈవీ) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వాములను బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉంది. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కులు, పోర్టులు, ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తూ ఏపీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయబోతోంది. ఏపీ పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్/హైడ్రోజన్ ఆఫ్ రోడ్ వాహనాల కోసం కో-పైలట్‌ను అభివృద్ధి చేసి, రీడిజైన్, ఆప్టిమైజేషన్‌కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్ బెడ్‌లు, అనుమతులను ఏపీ ప్రభుత్వం అందిస్తుంది. ఏపీ ప్రారంభ దశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ప్రొటో టైప్ అభివృద్ధికి, ఇంజినీర్ల శిక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్ లేదా అడమిక్ క్యాంపస్‌లో చిన్న ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తుంది' అని తెలిపారు.

## తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కండి..



హైదరాబాద్: ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని పారిశ్రామికవేత్తలను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. మంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్ లో ఏర్పాటు చేసిన "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేయడంతో పాటు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవాలని పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ....భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానిని నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.... అందుకు అనుగుణంగా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు, అవకాశాలు, ఇక్కడి ఎకో సిస్టం వివరాలు మంత్రి పారిశ్రామికవేత్తలకు వివరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందని మంత్రి తెలిపారు. 2026లో కూడా అదే స్ఫూర్తితో పారిశ్రామికాభివృద్ధికి ఉత్తమిచ్చేలా రూపొందించిన పాలసీలను వివరించి, దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. "తెలంగాణ బ్రాండ్" మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ 2.ఓ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐహెచ్)ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## దావోస్‌లో ఐబీఎం చైర్మన్ తో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రపంచ ప్రఖ్యాత టెక్ సంస్థ ఐబీఎం చైర్మన్, సీఈవో అరవింద్ కృష్ణతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్, ప్రత్యేకించి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు పూర్తి సహకారం అందించాలని వారు ఐబీఎంను కోరారు. ఈ భేటీ ఫలప్రదంగా జరిగిందని, రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఇదే భేటీలో యువతకు కృత్రిమ మేధ లో శిక్షణ ఇచ్చే అంశంపైనా చర్చ జరిగింది. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు ఏఐలో నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఐబీఎం సిద్ధంగా ఉందని అరవింద్ కృష్ణ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 10 లక్షల మంది యువతకు అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో భాగంగా చంద్రబాబు, లోకేశ్ బృందం టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐబీఎంతో జరిగిన ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

## వైఎస్ వివేకా హత్య కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం

అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా? అనే అంశంపై సీబీఐని సుప్రీంకోర్టు స్పష్టంగా ప్రశ్నించింది. ఎవరిని కస్టడీలోకి తీసుకుని విచారించాలనుకుంటున్నారో, ఏయే అంశాలపై మరింత విచారణ అవసరమో వివరంగా తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం కేసు విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు ట్రయల్ కోర్టును ఆశ్రయించినప్పటికీ, తమ పిటిషన్‌లో ప్రస్తావించిన కీలక అంశాలను పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదని ఆయన తెలిపారు. పిటిషన్‌లో లేని అంశాల ఆధారంగా పరిమిత స్థాయిలో మాత్రమే పాక్షిక దర్యాప్తుకు అనుమతిచ్చారని, ఇది న్యాయసమ్మతం కాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, కేసులో ఇంకా దర్యాప్తు అవసరమా అనే విషయంపై సీబీఐ స్పష్టత ఇవ్వాలని కోరింది. దీనిపై సీబీఐ తరపు న్యాయవాది స్పందిస్తూ, దర్యాప్తు అధికారితో చర్చించి పూర్తి వివరాలు సమర్పించేందుకు రెండు వారాల గడువు కావాలని తెలిపారు. దీంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## సంప్రదాయబద్ధంగా శబరిమల ఆలయం మూసివేత

అమరావతి: కేరళలోని ప్రఖ్యాత శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో రెండు నెలలకు పైగా సాగిన మండలమకరవిళక్కు వార్షిక తీర్థయాత్ర మంగళవారం ఉదయంతో ముగిసింది. సంప్రదాయబద్ధమైన పూజల అనంతరం ఉదయం 6:45 గంటలకు ఆలయ ద్వారాలను మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) ప్రకటించింది. ఆనవాయితీ ప్రకారం పందలం రాజకుటుంబ ప్రతినిధి పునర్తం నాళ్ నారాయణ వర్మ చివరి దర్శనం చేసుకున్న తర్వాత ఆలయాన్ని మూసివేశారు. అంతకుముందు ఉదయం 5 గంటలకు గణపతి హోమంతో నిత్య పూజలు ప్రారంభమయ్యాయి. ప్రధాన పూజారి (మేల్శాంతి) ఈడీ ప్రసాద్ నంబూద్రి, అయ్యప్ప స్వామి విగ్రహానికి విభూతి అభిషేకం నిర్వహించి, రుద్రాక్ష మాలతో అలంకరించారు. అనంతరం పవిత్రమైన 'హరివరాసనం' గానం తర్వాత గర్భగుడి తలుపులను మూసివేశారు. ఆలయ తాళపు చెవులను రాజకుటుంబ ప్రతినిధికి అప్పగించగా, ఆయన వాటిని శబరిమల పరిపాలనా అధికారి ఎస్. శ్రీనివాసన్‌కు అందజేశారు. నెలవారీ ఖర్చుల కోసం ఉంచే డబ్బుల సంచిని కూడా ఇదే సమయంలో అప్పగించడం ఇక్కడి సంప్రదాయం. ఇదే సమయంలో పవిత్ర తిరువాభరణాల తిరుగు ప్రయాణం కూడా మొదలైంది. 30 మంది సభ్యుల బృందం ఈ ఆభరణాలను తిరిగి పందలం ప్యాలెస్‌కు తీసుకువెళ్తోంది. ఈ బృందం ఈ నెల 23న పందలం చేరుకుంటుందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది మండల-మకరవిళక్కు సీజన్ చాలా ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిందని టీడీబీ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా యాత్ర పూర్తయిందని తెలిపారు. పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

### మళ్లీ తెరిచేది ఎప్పుడంటే?

తాజాగా ఆలయాన్ని మూసివేసినప్పటికీ, నెలవారీ పూజల కోసం ఫిబ్రవరిలో మళ్లీ తెరవనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు కుంభం మాసపు పూజల కోసం ఆలయాన్ని తెరిచి, ఫిబ్రవరి 17వ తేదీ రాత్రి 10 గంటలకు తిరిగి మూసివేస్తారు. ఈ సమయంలో భక్తులు దర్శనానికి రావొచ్చని టీడీబీ స్పష్టం చేసింది.

## అయ్యబాబోయ్.. ఒక్కరోజే రూ. 12 వేలు పెరిగిన వెండి.. బంగారం ధరకు రెక్కలు

ఢిల్లీ: బంగారం ఇప్పటికే సామాన్యులకు కలగా మారితే... ఇప్పుడు వెండి కూడా అదే బాటలో నడుస్తోంది. ఇటీవలి రోజుల్లో వెండి ధరలు ఊహించని స్థాయిలో పెరిగి ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌తో పాటు, సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు), 5+ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వెండి వినియోగం భారీగా పెరగడం దీనికి ప్రధాన కారణంగా నిపుణులు చెబుతున్నారు. గత నాలుగు రోజుల్లోనే కిలో వెండి ధర ఏకంగా రూ.24 వేల వరకు పెరగడం గమనార్హం. ఇందులో ఒక్క రోజులోనే రూ.12 వేల పెరుగుదల నమోదైంది. దీంతో హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.3,30,000కు చేరింది. ఇంతవరకు వెండిని తక్కువ ధరకే కొనుగోలు చేసే అవకాశం ఉండగా, ఇప్పుడు అది కూడా అందని స్థాయికి చేరింది. ఇక బంగారం ధరలు కూడా అదే దిశగా పరుగులు తీస్తున్నాయి. మంగళవారం ఒక్కరోజే 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,040 పెరిగి రూ.1,47,280కు చేరింది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.950 పెరిగి రూ.1,35,000గా నమోదైంది. 24 క్యారెట్ల బంగారం ధర త్వరలోనే రూ.1,50,000 మార్క్‌ను తాకుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ధరలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. వచ్చే నెల నుంచి శుక్ర మౌఢ్యమి ముగిసి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుండటంతో బంగారం, వెండి ఆభరణాలపై డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో రాబోయే రోజుల్లో ధరలు ఇంకా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

# గోకవరంలో ఇరుకు వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల

## బోనకల్ ప్రాథమిక పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఘనంగా ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి



బోనకల్ , జనవరి 20 :: **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సీఎం కప్ క్రీడలను సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడలను ప్రారంభించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ మరియు పోటీ స్ఫూర్తి పెరుగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు క్రీడల్లో రాణించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ తరపున క్రీడలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ కార్యదర్శి కోళ్ల రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సభ్యులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.



## బోనకల్ గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

### ఈజీఎస్ నిధులతో పశువులకు షెడ్ల నిర్మాణ పనులు చేపట్టిన బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి



బోనకల్ , జనవరి 20 :: **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామంలో పశు పోషణకు ప్రాధాన్యతనిస్తూ ఈజీఎస్ (ఉపాధి హామీ) నిధులతో పశువుల కోసం షెడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి , ఉప సర్పంచ్ కొండ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని పశువుల పెంపకదారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ పశు షెడ్ల నిర్మాణం ద్వారా పశువులకు ఎండ, వర్షం నుంచి రక్షణ లభించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా ఉపయోగపడుతుందని గ్రామస్తులు తెలిపారు. అలాగే ఈజీఎస్ పనుల ద్వారా గ్రామంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలగడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తోందన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాప్రయోజన పనులను మరిన్ని చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, 2.వ వార్డు సభ్యుడు మరిదు శేషు, గ్రామపంచాయతీ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ సిబ్బందిచే 12వ వార్డు లో నీటి సరఫరా మరియు పారిశుధ్యం పనులు చేయిస్తున్న - షేక్ నౌషిన్



బోనకల్ :: **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో 12వ వార్డులో పెండింగ్ లో ఉన్న మంచినీటి సరఫరా మరియు పారిశుద్ధ పనులను 12.వ వార్డ్ మెంబర్ షేక్ నౌషిన్ దగ్గరుండి పంచాయతీ సిబ్బందిచే మంచినీటి సరఫరా పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బోనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ కొండ పంచాయతీ పాలకవర్గం సూచనలతో మరియు పంచాయతీ సిబ్బంది సమన్వయం తో, తన భర్త షేక్ బాజీ సహకారం తో. విజయవంతంగా 12.వ వార్డులో దానికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు షేక్ నౌషిన్ తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి సౌకర్యాల మెరుగుదలతో పాటు ఇతర అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.








## ఐద్వా జాతీయ మహాసభలు సందర్భంగా జెండా మరియు వాల్ పోస్టర్ ఆవిష్కరణ




బోనకల్ , జనవరి 20 :: **(నేటి శుభోదయ):** ఈనెల 25వ నుండి 28వ తేదీ వరకు హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్న మహిళా సంఘం జాతీయ మహాసభలు సందర్భంగా ఈరోజు బోనకల్ మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట భవనము నందు ఐద్వా జెండాను ఆ సంఘం మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత ఎగరవేశారు అనంతరం ఐద్వా 14వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత మాట్లాడుతూ ఐద్వా జాతీయ మహాసభలు సందర్భంగా ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ మహానగరంలో జరిగే బహిరంగ సభకు ఇంటికో మహిళ ఊరుకో వాహనం కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల రజని, ధరావతు సునిత, నల్లమోతు వాణి, మహిళా సంఘం నాయకులు దారెల్లి పద్మ ,ఆళ్ల పుల్లమ్మ, దారెల్లి నాగేంద్రం, మార్కపుడి రజని, బోయినపల్లి లక్ష్మి ,నోముల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రేడ్ -2 రెవిన్యూ అధికారిగా మట్టా రాజా



గుడివాడ, జనవరి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): గుడివాడ మునిసిపల్ గ్రేడ్. 2 రెవిన్యూ అధికారిగా మట్టా రాజా మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పెడన మున్సిపాలిటీ మేనేజర్ గా పనిచేసిన రాజా పదోన్నతి పై గుడివాడకు బదిలీ పై వచ్చారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మునిసిపల్ కమీషనర్ లను గౌరవంగా కలిశారు. గతంలో గుడివాడ మునిసిపల్ మేనేజర్ గా పనిచేసి పెడన బదిలీ అయ్యారు. ప్రస్తుతం పదోన్నతి పై గుడివాడకు గ్రేడ్ 2 రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.



నేటిశుభోదయ-గోకవరం.: మండల కేంద్రమైన గోకవరం తానా సెంటర్ వద్ద ఉన్న ఇరుకు వంతెనను సోమవారం జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వంతెనని ఉద్దేశించి మాట్లాడుతూ గోకవరం లో ఇరుకు వంతెన స్థానంలో నూతన వంతెన కట్టాలని కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు కావడం జరిగిందని, వంతెన రూట్ మ్యాప్ ఏర్పాటు చేసిన విధానంలో ఇబ్బంది ఉన్న కారణంగా ఇక్కడ కొంతమంది కోర్టుకు వెళ్లడం జరిగిందని అసలు వీరు కోర్టుకి వెళ్లడంలో న్యాయం ఎంత ఎంత వరకు ఉంది అన్నారు. ఈ రూట్ మ్యాప్ లో తప్పులు ఉన్నాయా ఏంటి అన్న దానిమీద సోమవారం ప్రత్యేకంగా డిపార్ట్మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్, మేము కలిసి వంతెనని పరిశీలన చేయాలని ఇక్కడికి రావడం జరిగింది అన్నారు. ఈ వంతెన ను పరిశీలన చేయడం జరిగింది అన్నారు. ఇందులో ఎవరికి ఇబ్బంది లేనటువంటి విధానంలో కొద్దిగా పది మీటర్లు వెనక్కి జరిపినట్లైతే



ఎవరికి ఇబ్బంది లేకుండా మనకు పని పూర్తి అయ్యేటట్లు ఉంటాదని మేము గుర్తించడం జరిగింది అన్నారు. దానికి డిపార్ట్మెంట్ వారు అభ్యంతరం ఏంటంటే ఒన్స్ డిపిఆర్ ఎప్రోల్ అయితే అది మళ్ళీ తిరిగి సెంట్రల్ కి వెళ్ళాలి.డిపిఆర్ తయారు చేయాలి దీనికి టైం పడతాది కాబట్టి ఆ సొల్యూషన్ కరెక్ట్ కాదు అన్నది వారు ఓపెనిన్ వ్యక్తం చేస్తున్నారు అన్నారు. మేము ఏమంటాం అంటే సంవత్సరం నర నుండి ఆగిపోయింది ఇది. ఈ సంవత్సరం నర లో పరిహారం మీరు అడ్వైజ్ ఇస్తే పని అయిపోయోదని మళ్లీ డిపిఆర్ కి వెళ్లడం ఎప్రోల్ కావడం పని మొదలుపెట్టడం ఆగిపోవడం ఇది ఇలాగ చేసుకుంటూ పోతే ఎన్ని సంవత్సరాలు అయినా కొనసాగుతూనే ఉంటాది కాబట్టి ఇప్పుడైనా సరే డిపిఆర్ మార్పు చేయడానికి మీరు మాకు సహకరించండి. మా వంతు ప్రయత్నం కూడా చేసి అవసరం అనుకుంటే సెంట్రల్ దాకా వెళ్లి డిపిఆర్ మార్పు చేసుకొని ఎవరికీ ఇబ్బంది లేని పరిస్థితిలో భవిష్యత్తులో దీనిమీద ఎవరికి కూడా ఇబ్బందులేని పరిస్థితి కల్పించే విధంగా మేము సూచించిన నటువంటి సూచన మేరకు ఏప్రోలు తెచ్చుకుంటామని వారికి రిక్వెస్ట్ చేయడం జరిగిందన్నారు. దాన్ని డీపీఆర్ తయారుచేసినట్లయితే మేము వెళ్లి అక్కడ అవసరం అనుకుంటే గత్కరి ని కూడా కలిసి దీన్ని అక్కడ మన మంత్రులు ఉన్నారు కాబట్టి వారితో ప్రయత్నించి దీన్ని అప్రోలు చేయించే ప్రయత్నం చేస్తానని అన్నారు. అప్పటి వరకు కూడా ఇక్కడ చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఉందని ట్రాఫిక్, ఇప్పుడు ఇక్కడ తాత్కాలికంగా ఈరోజు మీరు ఇమిడియట్ గా మనం బ్రిడ్జి మొదలుపెట్టిన సరే అర్జెంటుగా ఆ బ్రిడ్జి సంవత్సరం లో పూర్తయ్యే పరిస్థితి లేదు కాబట్టి దీనికి సమయం పడుతుంది కాబట్టి తాత్కాలికంగా డైలీ బ్రిడ్జి ఏర్పాటు చేసి ఈ ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేసేటువంటి ఆలోచన చేయండి అని చెప్పి డిపార్ట్మెంట్ వారిని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూరు మండలం పరిధిలోని బద్రు తండా గ్రామానికి చెందిన ఓ బి సి మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు-మల్లేశ్వరి దంపతుల కుమార్తె వైష్ణవి ఓణీ ల ఫంక్షన్ కార్యక్రమాని ఎల్లంకి గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, కొప్పుల ప్రభావత రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరావు, తాళ్లూరి నవీన్, నల్లమల శివకుమార్, భువనేశ్వర్ రాజు, మాలోత్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపు.

ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో డి రాంచందర్ అధ్యక్షతన.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 20: మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సమావేశానికి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని అయన అన్నారు. మున్సిపాలిటీ లలో కనీస సౌకర్యలు లేక చాలా ఇబ్బందులకు గురువుతున్నారు. రోడ్లు, డ్రైనేజీ, వాటర్, సమస్య లతో ప్రజలు కొట్టు మిట్టడుతున్నారని, పాలకులు ఈ సమస్యలపై దృష్టి పెట్టకుండా ఇప్పటి వరకు పాలించిన పాలకులు గాలికి వదిలేశారని అన్నారు. మున్సిపాలిటీ లలో పేదలకు పని దొరకడం కరువైందని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనిని చేపట్టాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కడిగాళ్ళ భాస్కర్, బి.సామెలు,కందుకూరి జగన్, ఎర్పుల నర్సింహా,డి.జగదీష్ జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, అలంపల్లి నర్సింహా,సి.ఎచ్. బుగ్గరాములు,పి.అంజయ్య,కె. శ్రీనివాస్ రెడ్డి,ఎన్.శ్యామ్ సుందర్, జాజాల రుద్ర కుమార్,గోరెంకల నర్సింహా, డి. కిషన్, కిసరి నర్సిరెడ్డి, పి. జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కుసంగి గ్రామంలో ఉచిత మేగా వైద్య శిబిరం



టేక్మాల్ జనవరి 20 నేటి శుభోదయ :- మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ వద్ద ఎంఎన్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఇందులో ఉచిత ఆపరేషన్లు కంటి ఆపరేషన్లు గడ్డలు కంతులు అర్షమొలలు వంటి పలు వ్యాధులకు వివిధ జనరల్ సర్జరీల పరీక్షల కోసం గ్రామస్తులు పరీక్ష చేసుకోగా వీరిలో కొంత మందికి డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్స కోసం ఎంఎనచవతీతీచర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు రెఫరెంట్ చేయడం జరిగింది. ఉచిత వైద్య సేవలు చేయడం జరుగుతుందని ఈ వైద్య శిబిరానికి సహకరించిన ఎం ఎన్ ఆర్ ఆస్పత్రి యాజమాన్యానికి వైద్య బృందానికి గ్రామం తరపున యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్, సుబ్బారావు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ పెద్దలు నారాయణ గౌడ్, వెంకట్, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాంరెడ్డి, అడివయ్య, రమేష్, ఆంజనేయులు, యాద గౌడ్, అనిల్ గౌడ్, యాదయ్య, ఏం ఎన్ ఆర్ ,వైద్య బృందం పలువురు పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ చైర్ పర్సన్ బరిలో యడ్లపల్లి వనజ



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపల్ చైర్ పర్సన్ రేసులో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్లపల్లి వీరయ్య చౌదరి సతీమణి ఎడ్లపల్లి వనజ చైర్పర్సన్ బరిలో ఉన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా వనజ పని చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైనా నాయకత్వం లక్షణం కలిగిన వనజ గడచిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజయం కోసం ఆమె ఎంతో కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఆమె భర్త అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తమ వంతు పాత్ర వహించారు. మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో మధిర వైరా నియోజక వర్గాలో ఆమె పాల్గొన్నారు. మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, ప్రస్తుత జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కుటుంబానికి ఎంతో సన్నిహితంగాఉంటున్నారు. విద్యావంతురాలు అయిన వనజ సమస్యల పట్ల అవగాహనతో వ్యక్తి మున్సిపల్ బరిలో ఉంటే అభివృద్ధి మరింతగా ముందుకు సాగుతుందని పలువురు తెలుపు తున్నారు. ఏది ఏమైనప్పటికీ మల్లు భట్టి విక్రమార్క కుటుంబానికి దగ్గరగా ఉన్న వనజ రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## యాడికి శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర మాఘ శుద్ధ విదియ 20 వ తేదీ మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు




యాడికి శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర మాఘ శుద్ధ విదియ 20 వ తేదీ మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు గణపతి పూజ నవగ్రహ పూజ శివపార్వతులకు మరియు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృతాభిషేకము, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణము 11 గంటలకు అమ్మవారి గుండ ప్రవేశము, పూర్ణాహుతి, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.అలాగే ఉదయం నుండి అల్పాహారము, మధ్యాహ్నము అన్న ప్రసాదము వితరణ చేయడం జరిగింది.ఆలయ ప్రాంతమంతా జై వాసవి మాత జై జై వాసవి మాత అంటూ నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమం అంతా యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు..





## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు

### భట్టి విక్రమార్కను సన్మానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కళాశాల అధ్యాపకులు



వైరా, నేటి శుభోదయ ::: వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మరియు జూనియర్ కళాశాల అధ్యాపకులు సన్మానించారు. జూనియర్ కళాశాల నుండి 18 తరగతి గదిలో నిర్మాణానికి ఎమ్మెల్యే రామదాసు నాయక్ సిఫార్సు మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడంతో మధిర నుండి ఖమ్మం వైపు వెళుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కళాశాల అధ్యాపకులు సన్మానించారు. నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా తరగతి గదులను నిర్మించాలని అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని అలాగే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఏకమై సమిష్టిగా పనిచేయాలని 20కి 20 వార్డులు కైవసం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు,మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. కన్నెగంటి నాగేష్. పాలేటి నరసింహారావు రాంపుడి రోశయ్య, పొదిల హరినాథ్. ధర్నా రాజశేఖర్, గరిడేపల్లి కిషోర్.పమ్మి అశోక్. పల్లపు కొండలు దాసరి దానియల్. బత్తుల గీత గుడిపూడి సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బరిలో డాక్టర్ కాపా చంద్రకళ



### సేవే పరమ వారిదిగా ఆమె సేవలు

### లయన్స్ క్లబ్బులో చురుకైన పాత్ర

నేటి, శుభోదయ ::: డాక్టర్ కాపా చంద్రకళ గత 20 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో వైరా మండలం, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గైనకాలజీ విభాగంలో విశేష సేవలు అందిస్తూ ఖమ్మం జిల్లాలోని ప్రముఖ గైనకాలజీ నిపుణులు (చల్లని కాన్పుల తల్లి) గా మంచి పేరు సంపాదించారు. భర్త డాక్టర్ కాపా మురళీకృష్ణ అనెస్థిషియా వైద్యునిగా ఉంటూ సేవారంగంలో విశిష్టమైన పేరు సంపాదించారు. డాక్టర్ కాపా చంద్రకళ వైద్య వృత్తిలో ఫుల్ బిజీగా ఉంటూ కూడా సేవ రంగంలో భర్తకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి గా ఉన్నారు. వైరా లయన్స్ క్లబ్ సభ్యురాలుగా ఆమె ఉన్నారు. చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉంటూ ఉన్నత ర్యాంకులు సంపాదించి ఎంబిబిఎస్ ఎండిఓబిజి గ్రాడ్యుయేషన్ గవర్నమెంట్ కాలేజీ లో పూర్తి చేశారు. 2007వ సంవత్సరం నుండి వైరాలో ఆమె భర్త సహకారంతో మురళి కృష్ణ హాస్పిటల్ స్థాపించి కొన్నివేల తల్లుల కలలకు ఆనందానికి కారణమయ్యారు. వారు ప్రజలకు చేసిన సేవ ప్రతి ఇంట్లో ఏదో ఒక రూపంలో కనబడుతుంది అంటే అతిశయోక్తి కాదు. విద్యార్థులకు ఎడ్యుకేషన్ సపోర్ట్, మహిళలకు ఆర్థిక భరోసా (కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు) కొన్ని వేల మందికి కంటి చూపును ప్రసాదించడం గవర్నమెంట్ బడులల్లో మౌలిక వసతులు కల్పించడం లోనూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానన్న భరోసా కల్పించడం లోనూ వారికి పెట్టింది పేరు. వీరి కూతురు కూడా తల్లిదండ్రుల బాటలోనే వైద్య వృత్తిని స్వీకరించి త్వరలో గైనకాలజీ ఎండి పూర్తి చేస్తున్నారు. వైరా మున్సిపల్ బరిలో అవకాశం వస్తే నిలబడటానికి ఆమె సన్నద్ధమవుతున్నారు. ఇటువంటి సేవ మూర్తి చంద్రకళకు రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.








## కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు అభినందనలు తెలిపిన..

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి , జనవరి 20 నేటి శుభోదయ: కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువకులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన 3 నెలల ఉచిత శిక్షణ కోర్సులో పాల్గొన్న దాసం శ్యామ్, బి. ప్రశాంత్ లకు సి.ఐ.ఎస్.ఎఫ్ లో , రావవవేని స్వప్న కు బి.ఎస్.ఎఫ్ కేంద్ర బలగాలలో కానిస్టేబుల్ గా ఉద్యోగులు రావడం జరిగిందని, భవిష్యత్తులో వీరు మరింత కష్టపడి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

**శుభోదయ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సేవారత్న అవార్డ్ గ్రహీత : నంగునూరి సత్యనారాయణ గుప్తా.**



గజ్వేల్ నియోజకవర్గం 20 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ అంగడిపేట హనుమాన్ వద్ద పులిహోర పంపిణీ చేసిన దొంతుల సత్యనారాయణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ముఖ్యమని, పేదల ఆకలి తీర్చడంలో చాలాతృప్తి కలుగుతుందని, అందరూ సేవ భావం అలవర్చుకోవాలి సూచించారు. అనంతరం సేవారత్న అవార్డు గ్రహీత, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ శుభోదయ నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల శుభోదయ పత్రిక ముందుకు సాగాలని కోరుకుంటూ, ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. శుభోదయ పత్రిక



స్థాపించిన అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిందని శుభోదయ పత్రికను కొనియాడారు. ఈ కార్యక్రమంలో, ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మాల్యాల భద్రయ్య, దూబకుంట లచ్చుల్ సెట్, కైలాస ప్రశాంత్, నేతి శ్రీనివాస్, రాధకృష్ణ, ప్రజా తెలంగాణ న్యూస్ తెలుగు రాష్ట్రాల ఇంచార్జి గౌసోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



వైరా,నేటి శుభోదయ ::: వైరా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక ప్రారంభించారు. వైరా ఎస్సై పుప్పాల రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రయాణించండి జీవించండి. అని నినాదంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగమని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన తెలిపారు. ప్రమాదాలు నివారిస్తే ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పుప్పాల రామారావు. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్,వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. రాంపుడి రోశయ్య. పొదిల హరినాథ్ పాలేటి నరసింహారావు కన్నెగంటి నాగేష్ డాక్టర్ కాపా మురళీకృష్ణ,గరిడేపల్లి కిషోర్ పమ్మి అశోక్ ధర్నా రాజశేఖర్. చెరుకూరి కిరణ్. దాసరి దానియల్. మిట్టపల్లి నాగి. బీడీకే రత్నం. పెద్దప్రోలు లక్ష్మయ్య. మాజీ కౌన్సిలర్ బత్తుల గీత. గుడిపూడి సురేష్. వీరంశెట్టి సీతారాములు. తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు

**సమాజం ను పట్టిపీడిస్తున్న కృత్రిమ ఎరువులను నిరోధించాలి**

**సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్, డాక్టర్ కంకణాల నారాయణ**




ఖమ్మం , నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: సేంద్రియ వ్యవసాయం తోనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని అందు కోసం జరిగే ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్, డాక్టర్ కంకణాల నారాయణ పేర్కోన్నారు. మండల కేంద్రంలో సిద్దార్థ యోగ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం లో మార్పులు రావాలని కోరారు. గత వ్యవసాయం వైభవం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత వ్యవసాయం కార్పోరేట్ కంపెనీలకు, హాస్పిటల్స్ కు ఉపయోగ పడుతుందని అన్నారు. సమాజం ను పట్టిపీడిస్తున్న ఎరువుల ను నిరోధించాలని సూచించారు. చిన్న జీయర్ లౌకికఆలోచనలు వున్న వ్యక్తి అన్నారు.



తాను ఈ కార్యక్రమం కు వచ్చినందుకు విమర్శలు చేయవచ్చునని, కానీ వాటిని నేను లెక్క చేయనన్నారు. తాను చివర వరకు కమ్యూనిస్టుగానే ఉంటానని అన్నారు. సుఫలా యాత్ర కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆర్టీఐ కమీషనర్ పీ.వీ. శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, నల్లమల్ల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, బాలిన కృష్ణంరాజు, పోలంపల్లి నారాయణ, ఆలేటి ఉమామహేష్, ఎస్.కె సత్తార్, మూడు శీను తదితరులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం లో తాళ్లూరి దిలీప్



ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీనియర్ న్యాయవాది తాళ్ళూరి దిలిప్ సమావేశంలో పాల్గొని ఖమ్మం బార్ ను ఉద్దేశించి మాట్లాడుతూ బార్ కౌన్సిల్ లో న్యాయవాదుల సంక్షేమం నికి పాటుపడతానని చెప్పారు. యువ న్యాయవాదులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం, హెల్త్ కేర్ బెనిఫిట్స్ కోసం ముందు ఉండి పని చేస్తానని అన్నారు, రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో న్యాయవాదుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాని అన్నారు. రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బార్ కౌన్సిల్ మెంబర్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీనియర్ న్యాయవాదులు విక్కరాల రాంబాబు, మందా సురేష్, తెల్లాకుల రమేష్ బాబు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైరా లో పొగమంచు దుప్పటి

**దట్టంగా అలుముకున్న పొగ మంచు**

**శ్వాసకోశ వ్యాధులతో అవస్థలు పడుతున్న ప్రజలు.**

**పొగ మంచుతో ప్రయాణం, ప్రాణ సంకటం**

**పొగ మంచు కారణంగా నత్త నడకన సాగిన ప్రయణాలు**



నేటి, శుభోదయ ::: తొలి మంచు కరిగింది. తలుపులు తీయనా ప్రభూ, నీ చరణ కిరణాలు పలక రించిన చాలు..భాను మూర్తే..అంటూ అప్పుడెప్పుడో స్వాతి కిరణం సినిమా లో సింగర్ వాణి.. జయరాం పాడిన పాట గుర్తుకొచ్చింది.వైరా పట్టణ వాసులకు మంగళవారం వేకువ జామున సిరివెన్నెల సీతారామశాస్త్రి వ్రాసిన ఈ పాటకు కె.వి.మహదేవన్ సంగీత దర్శకత్వంలో ఎంత ఆదరణ వచ్చిందో.. అంతకు మించిన అనుభూతిలభించింది.వాతావరణం ఒక్క సారిగా మారి పోయింది.గత కొన్ని రోజుల నుండి ప్రతిరోజు వైరా మండలంలో మంచు దుప్పటి భారీ పొగ మంచుతోఅలుముకుంటుంది.ప్రధాన రహదారిలో ఒక వాహనం కూడా కనిపించకుండావిపరీతంగా మంచు కురుస్తోంది.మంచుదు ప్పటి అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రి నుంచే..తెల్లవారుజామున వరకు..భారీ పొగ మంచు కురుస్తుంది.ని త్యం క్ష ణం తీరక లేకుండా జాతీయ రహదారిపై వెళుతున్న వాహనాలు ఒక్క సారి గా నెమ్మదించాయి.అర్ధ రాత్రి దాటిన తర్వాత రెండు గంటల నుంచి తె ల్లవా రుజాము వరకు..భారీ పొగ మంచు దట్టంగా అలుముకొని ఉండడము తో చిన్నపాటి వర్షపు జల్లులను తలపించాయి.దీంతో దట్టంగా పొగ మంచుబాగాఅలుముకుంది.మేఘాలు నేలను ముద్దాడి నట్లుగా మండల కేంద్రంలో ఎటు చూసినా శీతల ప్రదేశంతో కూడిన కాశ్మీర్ అందాలను తలపించింది.ఈ ఏడాది ఎప్పుడు లేని విధంగా పొగ మంచు అలుముకోవడంతో మండల వా సులను కనువిందు చేసింది.మరోవైపు మార్నింగ్ వాకర్స్ వాకింగ్ చేయడానికి వెళ్లి పొగ మంచు అందాలను వీక్షించారు.జాతీయ రహదారిపై పొగ మంచు తీవ్ర ప్రభావం ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.కను చూ పుమేర ఎటు చూసినా వాహనాలు కనిపించిన పరిస్థితి నెలకొంది.అదేవి ధంగాగ్రామాలలో రోడ్లపై వాహనదారులు మార్గం కనిపించక ఇబ్బందులు ప డ్డారు.నిత్యం పరిమితిని మించిన వేగంతో వెళ్లే వాహనాలు పొగ మంచును చీల్చుకొని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ముందుకు సాగారు.రెండు గజాలు ముందున్న వాహనం..ఉన్న మనిషి కూడా కనిపించ లేని స్థితిలో దట్టంగా భా రీ పొగమంచు అలుముకుంది.ఈ పొగ మంచు ప్రభావం వలన ఉదయం ఇళ్ల ల్లో నుంచి జనాలు బయటికి రావడానికి జంకుతున్నారు. ఉదయం 9:00 గం టలు దాటుతున్న మంచు తగ్గపోవడంతో మండల కేంద్రంలోప్రజలుఇబ్బందులుపడుతున్నారు. సూర్యోదయం తర్వాత కూడా పొగ మంచుదట్టంగా అలుముకోవడంతో. పొగ మంచు ఇంతగా కురవడం ఎప్పుడు చూడలేద నివాహనదారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. భారీ పొగ మంచు తీవ్రత పెర గడంతో పంటలపై చీడపీడలు ఆశించే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొగమంచు కారణంగా పంటలపై ప్రభావం పడే అవకాశం లేకపోలేదు.భారీగా కురుస్తున్న పొగ మంచు వలన మామిడి పూత రాలి పో యే ప్రమాదం ఉందనిరైతులుఅంటున్నారు.భారీగా పొగ మంచుతో కూడిన దుమ్ము..ధూళి కణాలు..శ్వాస ద్వారా ఊపిరితిత్తులోకి వెళ్లడం వల్ల ఆస్తమా బాధితులు..పిల్లలు అస్వస్థతకుగురవుతున్నారు.ఇప్పటికే చిన్నపిల్లలు తీవ్రదగ్గు.. జలుబుతోసతమతమవుతున్నారు.వైద్యులను సంప్రదించి తగిన జా గ్రత్తలు తీసుకుంటున్నా కానీ తగ్గుముఖం పట్టడం లేదని తల్లిదండ్రులు తెలు పుతున్నారు.

### ముంచే మంచుకు కారణం ఏంది..!?

భూమికి దగ్గరగా గాలిలో ఉన్న నీటి ఆవిరి చల్లగా మారి చిన్న చిన్న నీటి బిం దువులుగా మారినప్పుడు పొగమంచి ఏర్పడుతుంది.ఇవి గాలిలో తేలియా డే సూక్ష్మ నీటి బిందువులు..ఉష్ణోగ్రత..తేమ..గాలి నిరంతరత..ఈ మూడు క లిసి పొగ మంచు ఏర్పడడంతో ప్రధాన పాత్ర పోషిస్తాయి.గాలి వీయని సమ యంలో పొగ మంచు ఎక్కువగా ఉంటుంది.నదులు.. చెరువులు..కాలువలు.. ఉన్న ప్రాంతాలలో నీటి ఆవిరి ఎక్కువగా ఉండటం వల్ల పొగ మంచు తీవ్రంగా కనిపిస్తుంది.

### శీతలం ప్రయాణం ఎలా..?

శీతాకాలం ప్రయాణం వచ్చిందంటే చాలు..అనేక ప్రమాదాలు.. ఎన్నో మరణా లు..మరెన్నో దుర్ఘటనలు చూస్తూనే ఉంటాము. ఉదయం.. సాయంత్రం..ప్ర యాణాలను శీతాకాలంలో నిషేధించడం అత్యుత్తమ మార్గం.పొగ మంచు క మ్మినా..ప్రయాణం తప్పనిసరి అనిపించిందా..మన కుటుంబం కోసం..మన కోసం అనేక జాగ్రత్తలు పాటించితీరాల్సిందే..పొగముంచులోసురక్షితంగా ప్ర యాణించడానికి వాహనదారులు తప్పక పాటించాల్సిన నిబంధనలను పోలీ స్ శాఖ అనేక సూచనలు చేస్తున్నారు.పొగ మంచులో ప్రయాణించేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి వేగం తగ్గించడం అత్యంత ముఖ్యం.గంటకు 30 కిలోమీటర్ల వేగానికి మించి డ్రైవింగ్ చేయరాదు.ఈ నియమం పాటించ డం వల్ల బ్రేకులు వేయడానికి అవసరమైన దూరం తగ్గి..ప్రమాదాల భారి నుం చి తప్పిం చుకోవచ్చు.లైట్లు వినియోగం విషయానికొస్తే కచ్చితంగా లో-భీమ్ లైట్లను మాత్రమే ఉపయోగించాలి.హై-బీమ్ లైట్లు పొగమంచు కాంతిని వెన క్కి పంపడం వలన దృశ్యత మరింత తగ్గుతుంది. వాహనానికి ఫాగ్ లైట్లు(ప సుపు రంగు లైట్లు) ఉంటే వాటిని తప్పనిసరిగా వాడాలి.ఫాగ్ టైల్లు రోడ్డును మరింత స్పష్టంగా చూపుతాయి.ఇతర వాహనాలతో దూరం పాటించడం త



ప్పనిసరి.సాధారణ దూరంకంటే..రెట్టింపు దూరం ఉండటం వలన అకస్మాత్తు గా బ్రేక్ వేయాల్సి వచ్చినా సులభంగా నియంత్రించవచ్చు. పొగ మంచు దట్టం గా ఉన్నప్పుడు ఓవర్ టేక్ ప్రయాణాలు మాత్రం.. ఎంత మాత్రం చేయ కూడ దు.ఇది ప్రాణాలకు ప్రమాదం.మన వాహనం ఇతరులకు తెలియజేయడానికి ప్రతి నిమిషం 30-40 సెకండ్లకు ఒకసారి నెమ్మదిగా హరన్ ఇవ్వడం మంచిది. అలాగే వాహనం నెమ్మదిగా కదులుతున్నప్పుడు..లేదా అత్యవసర పరిస్థితు ల్లో హైజార్డ్ లైట్లను(నాలుగు ఇండికేటర్లు) ఉపయోగించి వెనుక వస్తున్న వా రికి సాంకేతం ఇచ్చి జాగ్రత్త పడాలి.

### అప్రమత్తదే కాపాడుతుంది...

వీలైనంత వరకు వింటర్ ప్రయాణాలు నిలిపి వేసుకోవాలని పోలీస్ అధికారు లు తెలుపుతున్నారు.ప్రయాణం తప్పనిసరి అయినప్పుడు ప్రతి వ్యక్తికి వేగం మీద స్వయం నియంత్రణ ఉండాలని..రహదారి మలుపులు వద్ద..మరింతవే గం తగ్గించి సిగ్నల్ లైట్లు వినియోగించాలని చెబుతున్నారు.

# వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**20 వార్డులకు 20 వార్డులు గెలవాలి**

**నాయకులు కార్యకర్తలు అంతా ఏకమై పని చేయాలి**

**కష్టపడి పని చేసే వారికి పదవులు వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయి**



వైరా, నేటి శుభోదయ ::: వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు అధ్యక్షత నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో 20 వార్డుల నుండి ముఖ్య కార్యకర్తలు యొక్క అభిప్రాయాన్ని సేకరించి అనంతరం ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని. అందుకు తన రాజకీయ ప్రస్థానమే ఉదాహరణ అని ఆయన అన్నారు. గతంలో ఎన్నో మార్లు ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగపడి టికెట్ రాకపోయినా పార్టీని నమ్ముకొని ఉన్నానని. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన తెలిపారు. అలాగే పార్టీని నమ్ముకుని పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఎప్పుడూ ఉంటుందని. ఆయన అన్నారు. మున్సిపాలిటీలో 20 వార్డులు కైవసం చేసుకోవాలని అందుకు నాయకులు కార్యకర్తలు అందరూ ఏకమై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధిష్టానం అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తే అతని గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందరూ ఏకంగా పనిచేస్తే విజయం సులభం అవుతుందని ఆయన అన్నారు. అధికారం కోల్పోయి అడ్రస్ లేకుండా పోయిన కొందరు నాయకులు వైరాలో అవాకులు, చవాకులు పేలుతున్నారని. వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే ఆ పనులు కావంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన మాటను నూటికి నూరు శాతం అమలు చేస్తామని మరో ఆరు నెలల వ్యవధిలోనే మునిసిపాలిటీలో సై డ్రైనేజీలు సిసి రోడ్లు పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు, మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు,పొదిల హరినాథ్, రాంపుడి రోశయ్య, గరిడేపల్లి కిషోర్, పమ్మి అశోక్, ధర్నా రాజశేఖర్, దాసరి డానియల్, గుడిపూడి సురేష్, బత్తుల గీత, గుగులోత్ లక్ష్మీబాయి, డాక్టర్ కాపా మురళి కృష్ణ, మిట్టపల్లి శ్రీనివాసరావు, కొప్పు రావూరి శబరినాథ్, షేక్ అన్వర్, పెద్దప్రోలు



లక్ష్మయ్య, కన్నెగంటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

**ఓపి సమయంలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి**

**రోగులతో ఆసుపత్రి సిబ్బంది మెరుగ్గా ప్రవర్తించాలి**

**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

మంథని/పెద్దపల్లి, జనవరి-20 నేటి శుభోదయ: ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించేలా మన పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో డ్యూటీ టైం లో





డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ఫీడ్ బ్యాక్ అందుతుందని, ప్రతి డిపార్ట్మెంట్ పరిధిలో వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావడంతో పాటు డ్యూటీ టైం లో తప్పనిసరిగా డాక్టర్లు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు ఏ విభాగంలో తగ్గుతున్నాయో గమనించి రెగ్యులర్ గా రివ్యూ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు బాగా చూస్తారు అనే నమ్మకం సాధించాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది, వైద్యుల సెలవులను క్రమ పద్ధతులు వినియోగించుకోవాలని, అందరికి ఒకేసారి సెలవు మంజూరు చేయవద్దని అన్నారు. ఆసుపత్రిలో నర్సింగ్ , పారా మెడికల్, సెక్యూరిటీ సిబ్బంది రోగులు, రోగి సహాయకుల తో వ్యవహరించే తీరు మర్యాదపూర్వకంగా ఉండాలని అన్నారు. సిబ్బంది ప్రవర్తన తీరు రెగ్యులర్ గా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో సమన్వయం చేసుకుంటూ ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి సేవలు పెరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులో కొరత ఉండటానికి వీలు లేదని, వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చే మందుల స్టాక్ కాకుండా ఇంకా ఏవైనా మందులు అవసరం ఉంటే ప్రతిపాదనలు అందిస్తే కలెక్టరేట్ నుంచి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వద్ద వైద్య పరీక్షలు అక్కడే నిర్వహించేందుకు అవసరమైనపరికరాలు సమకూర్చుకోవాలని అన్నారు. జిజిహెచ్ సిబ్బంది హాజరు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ,గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్,ఆరచవతీతీచంఓ కృప బాయ్,డాక్టర్ రాజు,డాక్టర్ అరుణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచు కురిసే వేళలలో....







ఏన్కూర్, నేటి శుభోదయ:: మండల వ్యాప్తంగా తెల్లవారుజాము నుంచి పొగ మంచు దట్టంగా అలుముకుంది ఉదయం 9 గంటల వరకు సూర్యుడు కనిపించలేదు. దీంతో ఇళ్లల్లో నుంచి ప్రజలు రాలేని పరిస్థితి నెలకొంది. వర్షం ల మంచు కురవడంతో రోడ్లు కనిపించక వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మంచు వల్ల వరి, మిర్చి, మొక్కజొన్న, మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు తెలిపారు .పూత దశలో ఉన్న మామిడి పంటలపై మంచు ప్రభావం తీవ్రంగా ఉంటుందని దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల

### మాజీ ఎంపీ నామ సంతాపం

### బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: బీఆరఎవతీచస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాతృమూర్తి, జాలిముడి గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల బీఆరఎవతీచస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె గ్రామ సర్పంచ్ గా ప్రజలతో ఆత్మీయంగా మమేకం అవటం తో పాటు గ్రామ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆమె కుమారుడు, బీఆరఎవతీచస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోని పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ పై అక్రమ కేసులకు తగిన బుద్ధి చెప్తాం

### సుప్రీం కోర్టు క్లీన్ చిట్ ఇచ్చినా వేధింపులు సిగ్గుచేటు

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందునే ఫోన్ ట్యాపింగ్ కేసు

### గజ్వేల్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం



గజ్వేల్ నియోజకవర్గం 20 జనవరి 2026 : నేటి శుభోదయ : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందునే మాజీ మంత్రి హరీష్ రావుపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నట్లు గజ్వేల్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు హరీష్ రావుకు క్లీన్ చిట్ ఇచ్చినప్పటికీ రాష్ట్రంలో సీట్ ఏర్పాటు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసులను చూసి తెలంగాణ ఉద్యమ కారులు భయపడతారని అనుకుంటే అది వారి అజ్ఞానానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం రాజకీయ ప్రతీకార చర్యలు తప్ప పేదల సంక్షేమశీ మర్చినట్లు విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అవినీతి పేరుకుపోగా, సీఎం రేవంత్ రెడ్డి సమైక్యవాదుల చేతుల్లో కీలుబొమ్మగా మారినట్లు ఆరోపించారు. బిఆరఎవతీచస్ నేతలపై కేసులు కాంగ్రెస్ దివాళా రాజకీయానికి అద్దం పడుతుండగా, ప్రజలే తగిన బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. బొగ్గు గనుల్లో కాంగ్రెస్ చీకటి ఒప్పందాలు బహిర్గతం చేసిన రోజునే హరీష్ రావుకు సిట్ నోటీసులు ఇవ్వగా, సీఎం రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడేది లేదని వివరించారు.

## యువకుడి పై ఎస్సై దాష్టీకం

### విచక్షణారహితంగా చేయి చేసుకోవడంతో మూర్చతో కుప్ప కూలిన వైనం

### ఆసుపత్రిలో యువకుడిని పరామర్శించిన సిపిఐ నేతలు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఓ కాంగ్రెస్ నేత ప్రోత్బలంతో ఓ ఎస్ ఐ విచక్షణారహితంగా చేయి చేసుకోవడంతో యువకుడు మూర్చతో ఆసుపత్రి పాలైన ఘటన ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం రూరల్ మండలం దారేడు గ్రామంలోని ఎస్సీ వర్గానికి చెందిన సిపిఐ మాజీ సర్పంచ్ బత్తిని సీతారాముల, కుమారుడు కిరణ్ కు ఇంటి పక్కన ఓ కుటుంబంతో ఓ కుటుంబ విషయంలో ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబం వ్యక్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చిన ఎస్సై హరికృష్ణ, మరి కొంతమంది కానిస్టేబుల్స్ తో కలిసి సెల్లో విచక్షణ రహితంగా చేయి చేసుకున్నాడు. దీంతో భయపడిపోయిన సదరు యువకుడు మూర్చ వచ్చి కింద పడిపోయాడు. స్టేషన్ బయట ఉన్న తల్లిదండ్రులకు విషయం తెలియజేయడంతో వారు హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాగా సదరు యువకుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. నా కుమారుడిపై పోలీసులు దాడి చేయడంలో కాంగ్రెస్ నాయకుడు వెంకటరెడ్డి ప్రమేయం ఉన్నట్లు బత్తిని సీతారాములు ఆరోపిస్తున్నాడు.

### సిపిఐ నేతల పరామర్శ

విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ వందేళ్ల సెమినార్ నుంచి హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి యువకుడిని పరామర్శించారు. అధైర్య పడవద్దని యువకుడికి భరోసాను కల్పించారు. అలాగే సీతారాములను ధైర్యంగా ఉండాలంటూ ఓదార్చారు. యువకుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. న్యాయం జరిగేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని భరోసాను కల్పించారు.

## యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విప్ బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 20 (నేటి శుభోదయ): ఆలేరు నియోజకవర్గం పరిధిలోని యాదగిరిగుట్ట పట్టణం, మోటకొండూరు, ఆలేరు పట్టణాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య శుక్రవారం యాదగిరిగుట్టకు విచ్చేశారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా,వారికి లడ్డూ ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులను స్కూల్ కు పంపించేది నిర్మాణ పనుల కోసమేనా..?

### మైనర్ విద్యార్థులతో భవన నిర్మాణ పనులు

### ప్రజ్ఞ స్కూల్ యాజమాన్యం తీరు

### యజమాన్యశీపై కఠిన చర్యలకు డిమాండ్



మంచిర్యాల జనవరి 20, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలో ఓ ప్రైవేట్ పాఠశాల యజమాన్యం చిన్నారులతో భవన నిర్మాణ పనులు చేపిస్తున్న సంఘటన చర్చనీయాంశంగా మారింది. యజమాన్యం ఇష్ట రాజ్యాన్ని ఈ సంఘటన బయటపెట్టింది. విద్యాబుద్ధులు నేర్పిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపిస్తే ఆ యజమాన్యం భవన నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్నారు. బరువైన పనులు చేపిస్తూ విద్యార్థుల జీవితాలతో స్కూలు యజమాన్యం చెలగాటమాడుతోంది.. ఇది ఎక్కడో కాదు కన్నెపల్లి మండలంలో ప్రజ్ఞ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులతోటి భవన నిర్మాణ కూలి పనులు చేపిస్తున్న సంఘటన వెలుగు చూసింది. ముక్కు పచ్చలారని విద్యార్థులతో వెట్టి పనులు చేయిస్తున్న స్కూల్ యజమాన్యం కసాయి తనం విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారింది. విద్యార్థులతో బరువైన పనులను చేపిస్తున్నారు. నెత్తిన బరువెత్తుకొని మెట్లెక్కి పనులను విద్యార్థులు చేస్తున్నారు. బరువులు ఎత్తుకొని మెట్ల ఎక్కి కింద పడితే ఇక వారి ప్రాణాలు గాలిలో కలుసుడే. విద్యార్థులతో ప్రాణాంతకమైన నిర్మాణ బరువు పనులను చేపిస్తున్న సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విద్యాబుద్ధులు చెప్పించాల్సిన పాఠశాల లో విద్యార్థులు కూలీలుగా మార్చి వేశారు. కన్నెపల్లి మండల విద్యాధికారి కార్యాలయానికి, ఎంఈవో పని చేసే ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కూత వేటు దూరంలో ఉన్న ప్రజ్ఞ మోడల్ స్కూల్ లో విద్యార్థులతో భవన నిర్మాణ పనులు చేస్తున్నారు. విద్యార్థులతో ఇసుక భవనం పైకి మోపించడం వారికి మనసేలా వచ్చిందని స్థానికులు వాపోతున్నారు. ప్రజ్ఞ పాఠశాల యజమాని సోదరుడైన ప్రిన్సిపల్ పర్యవేక్షణలో ఉపాధ్యాయుల కనుసన్నల్లో విద్యార్థులతో భవన నిర్మాణ పనులు చేపిస్తున్నారు. ఈ ఘటనను గమనించిన గ్రామస్తులు వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఈ సంఘటన వెలుగు చూసింది. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు చదువుకు బదులు వారితో వెట్టిచాకిరి చేయించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తలెత్తుతున్నాయి. పాఠశాల యజమాన్యం తీరు విద్యార్థుల తల్లిదండ్రులను కలిచి వేసింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పనులు చేయించిన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రజ్ఞ మోడల్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి:

### పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి డిమాండ్

పాఠశాల కు చదువు కునేందుకు వచ్చే విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పించాల్సిన ప్రజ్ఞ మోడల్ స్కూల్ యాజమాన్యం వారిచే భవన నిర్మాణ పనులు చేయించడం సరైనది కాదని పీ డీ ఎస్ యూ జిల్లా కార్యదర్శి చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులచే పనులు చేయించిన యజమాన్యంపై కేసు నమోదు చేయాలని బాల కార్మిక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



మంచిర్యాల జనవరి 20, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్నుం డి మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి,



బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, పి ఓ, ఓ పి ఓ లకు శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి – కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు


### రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

### మధిర మున్సిపాలిటీలో నేడు పదివేల చీరల పంపిణీ

### ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: స్వయం సహాయక సంఘాల మహిళకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు డివిజన్లో డిప్యూటీ సీఎం చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడే మధిర మున్సిపాలిటీ పరిధిలో 10,272 చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని, మరో 5000




మంది చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏడాది కాలంలో పూర్తి అవుతాయని, సుచి శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర, సిమెంటు వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుందని, ఇల్లు పూర్తయిన తర్వాత హాయిగా అనిపిస్తుందని అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించి, సహకరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రీట్మెంట్ చేస్తారని ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ రేషన్ కార్డ్ ఆధారంగా మధిర పట్టణంలోని 22 వార్డుల్లో 10272 ఇందిరమ్మ చీరెల పంపిణీ మంగళవారం జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే ఇందిరమ్మ చీరెలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం పెంచి, ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత జీవితం

### మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

### “అరైవ్--అలైవ్” కార్యక్రమం లో భాగంగా

### ఆటో,లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



మంచిర్యాల జనవరి 20, నేటి శుభోదయ బ్యూరో: రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ. భాస్కర్ అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడం అనే ముఖ్య ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “అరైవ్--అలైవ్” కార్యక్రమం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్?లో ఆటో,లారీ డ్రైవర్లు మరియు వాహన యజమానులకు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 150 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.ఈ ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం,అతివేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, మన కుటుంబాల భద్రతకు సంబంధించిన అంశమని తెలిపారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతను తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారు లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,మానసిక వేదన మరియు కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావాన్ని ప్రజలకు, వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు,ఆర్టీఓ గోపీనాథ్,పోలీస్ అధికారులు, డాక్టర్లు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.



## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం



గజ్వేల్ నియోజకవర్గం 20 జనవరి 2026 : నెటీ శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లో, 17 వార్డులో బిజెపి పార్టీ జెండాను మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎగొండ గౌడ్, కాశమైన రమేష్ ముదిరాజు లు మాట్లాడుతూ 17 వ వార్డులో నూతన గద్దెను నిర్మించుకుని బిజెపి జెండాను రఘునందన్ రావు చేతులమీదుగా ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని, భారతీయ జనతా పార్టీ అంటే సిద్ధాంతాల పార్టీ అని అన్నారు. వార్డుల్లోని ప్రజలకు భారతీయ జనతా పార్టీ కేంద్రం నుండి ఏ ఏ నిధులు అందిస్తుందో ప్రజలకు వివరించాల్సిన అవసరం భాజపా కార్యకర్తలపై ఉందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో భాజపా కార్యకర్తలు సైనికుల వలె పనిచేసి గెలుపులో భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. గజ్వేల్ గడ్డపై కాషాయం జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కొన్నే రాజశేఖర్ రెడ్డి, ఉప్పల మధుసూదన్, నరసింహులు గౌడ్, వెంకటరెడ్డి కాశబోయిన రమేష్, లక్ష్మీ నరసింహ రెడ్డి, పవన్ కుమార్, నరసింహారెడ్డి, వెంకటరామిరెడ్డి, మార్కండేయ కొండ, జనార్ధన్ పెండ్యాల శ్రీనివాస్, రేవంతుల రవి, మహిళా మోర్చా నాయకులు మేక ఉమా, సుమతి, మమత, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పార్లమెంట్ ను విజయవంతం చేయండి

### అన్ని డిఏ లను విడుదల చేయాలి : రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యాహక్కు చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పార్లమెంట్ సమావేశాల్లో టెట్ పై చట్ట సవరణ చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర అధ్యక్షులు సదానందంగౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక యస్టీయు కార్యాలయంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొడ్డా వరప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ప్రథమ కార్యవర్గ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 5 వ తేదీన ఆల్ ఇండియా ఉపాధ్యాయ సంయుక్త ఉద్యమ కార్యాచరణ సమితి (ఏ.ఐ. జాక్టో) తలపెట్టిన చలో పార్లమెంట్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టెట్ పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ నిర్లక్ష్య ధోరణితో ఈ తీర్పు వచ్చిందని, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 51 ఫిట్మెంట్ తో పి.ఆర్సి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పు మేరకు, కేంద్ర ఉత్తర్వులకు అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్ రద్దు చేయాలన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు 90 జి.పి.ఎఫ్ ఏరియర్స్ 30 వాయిదాలలో చెల్లించే విధానం సరికాదన్నారు. జి.పి.ఎఫ్ వడ్డీరేటు నిర్ణయించి పెండింగ్ లో ఉన్న జి.పి.ఎఫ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ రూపొందించి వేసవి సెలవుల్లో బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని, హెల్త్ కార్డ్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయులకు మరియు సూ ర్యాపేట జిల్లా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయులకు నివాళులర్పించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరామత్ అలీ, ఆర్థిక కార్యదర్శి శ్రీధర్?బాబు జిల్లా నివేదికలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జానకిరాణి, మాలిని, ఉషశ్రీ వివిధ మండల ఆఫీసు బేరర్లు సైదా,పెద్ద బోణాల, సీతారామారావు, రాము బోస్ బాబు, కరుణాకర్, మల్లికార్జునరావు, నరసింహారావు, నరేందర్, మక్బూల్, పుల్లయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు యూకే ఎన్జీవో, కృష్ణరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు

### మధిర పట్టణం దెందుకూరు లో యూకే, ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం చేయడం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా, మధిర



పట్టణం దెందుకూరు లో యూకే, ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా ఆ రోగులకు తెలియదని పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని, ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు ప్రసీద చిన్ననాటి నుంచి సేవాభావంతో తన నాన్న పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినంది స్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు. సినీ నటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహబంధం ఉందని కృష్ణరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు, ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు




చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. మధిర నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉందని, వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు. యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి



ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణు వద్ద చికిత్స చేయించు కోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు, సమయం పడుతుందని, కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, సూర్య విక్రమాదిత్య, కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద, స్పెషాలిటీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

### (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిఆరచవతీతీచస్ పార్టీ యువ నాయకులు సాయి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (టిఎస్ఎస్ఓ) చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. సాయి రెడ్డి తన స్వయంకృషితో ప్రజలలో పేరు తెచ్చుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ.. పిలవగానే వెంటనే స్పందించి స్కూల్స్ లలో విద్యార్థిని విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా ముందు అడుగులు వేయడం లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలియజేస్తూ.. ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎప్పుడూ ఇలాగే ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రజల ఆదరణ పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

## త్వరలో 24 అనుబంధ సంఘాలకు కమిటీలు కేఎల్ఆర్

### కార్యకర్తలు రాజకీయంగా ఎదగాలి: కిచ్చెన్న



( నేటి శు భోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల నాయకులతో లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను త్వరలోనే పూర్తి చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కో ఆర్డినేటర్స్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీకి సేవ చేసిన నాయకులకు త్వరలో మండల, జిల్లా,రాష్ట్ర, నామినేటెడ్ పదవులు ఇస్తామని కిచ్చెన్నగారు చెప్పారు. ఎస్సీ , ఎస్టి , బీసీ, మైనార్టీ వర్గాలకు వచ్చే జిహెచచవతీతీచంసి/ ఎంపీటీసీ/ జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు ఎక్కువగా కల్పిస్తామని... అందుకు సిద్ధం కావాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం నాయకులు, మార్కెట్ కమిటీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# దేశంలో వామపక్షాలదే భవిష్యత్

### ప్రమాదంలో ప్రజాస్వామ్యం
### మతతత్వ శక్తులను ఐక్యంగా ఎదుర్కొందాం
### వర్ధ రహిత సమసమాజ స్థాపనకు కృషి చేద్దాం
### సెమినార్లో వామపక్షాల నేతలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశంలో నామపక్షాల భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్న తరచూ వినిపిస్తున్నదని ఈ దేశ భవిష్యత్తే వామపక్షాలపై ఆధారపడి ఉందని నాలుగు ప్రధాన వామపక్షాల నేతలు ఇస్పష్టం చేశారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం మునుపెన్నడు లేనంత సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్నాయని ఆర్ఎస్ఎస్, బిజెపితో ఈ దేశంలో స్వేచ్ఛకు, హక్కులకు భంగం "కలుగుతుందని 'సర్' పేరుతో ఓటు హక్కును జనాభా లెక్కల పేరుతో అసలు జనాభా నుంచే తొలగించే కుట్రకు బిజెపి ప్రభుత్వం పూను కుందన్నారు. ఐక్య ఉద్యమాలే ఫాసిస్టు శక్తులను అడ్డుకోగలవని వామపక్ష నేతలు స్పష్టం చేశారు. ఈ దేశంలో మతోన్మాద శక్తులను నిలువరించగలిగే శక్తి కార్మిక వర్గం పక్షాన పోరాడగలిగే శక్తి ఆర్థిక అసమానతలు లేని కుల రహిత ఐసమాజాన్ని నిర్మించగలిగే శక్తి వామపక్షాలకే ఉందని భవిష్యత్ వామ పక్షాలదేనని వారు స్పష్టం చేశారు. త్వరలో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో మతతత్వ శక్తులను ఎదుర్కొవడంతో పాటు కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని కాపాడు కుంటామని లెఫ్ట్ నేతలు తెలిపారు. ఈ దేశంలో గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల కోసం వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన మాహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు చేసే కుట్రలను అడ్డు కుంటామని వారు తెలిపారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కలుపుకుని ఈ దేశంలో లౌకికవాదాన్ని ప్రజాస్వామ్యాన్ని భారతరాజ్యాంగాన్ని కాపాడు కునేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సందర్భంగా సిపిఐ "ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే జంతుపై మంగళవారం స్థానిక ఎసచవతీతీచర్ గార్డెన్స్లో సెమినార్లో నిర్వహించారు. ఈ సెమినార్కు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, సిపిఐ



(ఎంఎల్) లేబరేషన్ జాతీయ కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, అబిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి జి. దేవరాజన్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రసంగించారు. సెమినారన్ను ప్రారంభించిన డి. రాజా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాజకీయంగా ప్రజల పక్షాన పోరాడుతూ వందేళ్లు పూర్తి చేసుకున్నదన్నారు. చంద్ర రాజేశ్వరరావు, నీలం రాజశేఖర్ రెడ్డి, దాసరి నాగభూషణరావు, గిరిప్రసాద్, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, బసవపున్నయ్య లాంటి ఎందరో యోధులు కమ్యూనిస్టు పార్టీ ఐలోపేతం కోసం కృషి చేశారన్నారు. సాయుధ పోరాటం దేశ చరిత్రలో సువర్ణ అధ్యయ మన్నారు. వలస పాలనకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాంత్ర్యం కోసం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. ఈ దేశ స్వాతంత్ర్య పోరాటం మొదలు ఇప్పటి వరకు ఆర్ఎస్ఎస్, బిజెపిలకు ఎటువంటి స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆరచవతీతీచసచవతీతీచస్ వలస వాదులతో రాజీపడ్డారని రాజా ఆరోపించారు. కమ్యూనిస్టులు మాత్రమే స్వాతంత్ర్య పోరాటంలో హత్యకు గురికాబడ్డారని, నిర్బంధాలకు గురయ్యారని ఆయన తెలిపారు. 1925లో పార్టీ ఆవిర్భావించినప్పుడు బ్రిటీష్ రాజ్యం ఉంటే ఇప్పుడు వందేళ్ల తర్వాత బిజెపి రాజ్యం నడుస్తుందన్నారు. బిజెపి భారత రాజ్యాంగ విలువలను, లౌకికవాదాన్ని తుంగలో తొక్కుతుడని ఆరోపించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడానికి చరిత్రను వక్రీకరించడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. కేవలం ఆర్థిక పోరాటాలే కాకుండా సామాజిక వివక్షపై కూడా కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఉందని రాజా పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశించిన కుల నిర్మూలన దిశగా కృషి జరగాలని ఈ దేశంలో ప్రస్తుత పరిస్థితుల్లో నామపక్షాల ముందు మూడు ప్రధానమైన సవాళ్లు ఉన్నాయన్నారు. ఒకటి మతం, రెండు ఆర్థిక అసమానతలు, మూడు కుల నిర్మూలన అని వీటన్నింటిని ఒక పక్క రాజకీయంగా, మరో పక్క ప్రజలను "చైతన్యపరుస్తూ ఎదుర్కొవాలన్నారు. భారతదేశం అనేక రాష్ట్రాల సమ్మేళనమని కానీ ఇప్పుడు ఆ ఫెడరల్ వ్యవస్థకు బిజెపి తూట్లు పోడుస్తూ రాష్ట్రాల హక్కులను హరించివేస్తుందని రాజా ఆరోపించారు. ఆధునిక యుగంలో సైతం శ్రామికశక్తి కొత్త సవాళ్లను ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి విధానం ప్రపంచ వ్యాప్తంగా ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటూ సంక్షోభంలో ఉందని ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికల్లో వామపక్షాలు ప్రస్తుత కేరళ ప్రభుత్వాన్ని కాపాడుకుంటూనే మిగిలిన రాష్ట్రాల్లో బలపడాలన్నారు. ఉమ్యూనిస్టులు ఐలంగా ఉంటేనే రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మిక వర్గం, మహిళలు, సబ్బండ వర్గాల ప్రజల ప్రయోజనాలు ఐసురక్షితంగా ఉంటాయని రాజా స్పష్టం చేశారు. వామపక్షాల ఐక్యతే సరైన ప్రత్యామ్నాయమని ఆ దిశగా కలిసి పనిచేస్తామని ఆయన తెలిపారు.
















### పార్లమెంటును అస్థిపంజరంగా మార్చిన బిజెపి : బేబీ

నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటును అస్థిపంజరంగా మార్చిందని పార్లమెంటుకు వెలుపలే నిర్ణయాలు జరిగిపోతున్నాయని సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ తెలిపారు. రాజ్యాంగ విలువలను బిజెపి తుంగలో తొక్కి ఫాసిస్టు విధానాలను అమలు చేస్తుందని ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ చేతిలో కేంద్ర ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని ఆయన ఆరోపించారు, సెమినార్లో బేబీ మాట్లాడుతూ 2026 తర్వాత జరిగే నియోజక వర్గాల పునర్ విభజనలో దక్షిణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించి ఉత్తర భారతదేశంలో మూడింట రెండు వంతులు మెజార్టీని సాధించి భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని బిజెపి కలలు కంటుందని ఇది ఈ దేశంలో అతి పెద్ద కుట్ర అని దేవీ అభివర్ణించారు. ఇప్పటికే ఓటర్ల జాబితా నుండి బిజెపి వ్యతిరేక వర్గాలను తొలగిస్తున్నారని బీహార్ సహా అనేక రాష్ట్రాల్లో లక్షలాది ఓట్లను తొలగించారని ఆయన తెలిపారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పేరుతో బిజెపి తొలగింపు ప్రక్రియను చేపట్టిందని కానీ అది స్పెషల్ ఇంటెన్సీవ్ రిమూవల్ ప్రక్రియగా మారి పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి ఇప్పటికే తూట్లు పొడిచిందని భవిష్యత్తులో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్ని స్తుందన్నారు. రాంజీ పేరుతో "కొత్త పథకానికి రూపకల్పన చేసి గాంధీని మరిపించాలని అదే సమయంలో నిధుల కేటాయింపును తగ్గించి రాష్ట్రాలపై రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆయన తెలిపారు. మావోయిస్టు పార్టీకో నామపక్షాలకు విబేధాలు ఉన్నాయని కానీ ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపడాన్ని నాగరిక సమాజం అంగీకరించదని బేబీ తెలిపారు. చర్చల ద్వారా పరిష్క రించుకోవాలని రాజ్యం చేస్తున్న "హత్యలు సరైనవి కావన్నారు. భారత ప్రధాని దేశ ప్రయోజనాల కంటే అమెరికా, ఇజ్రాయిల్ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. వామపక్షాలు మత ఉన్మాదానికి -వ్యతిరేకం కానీ మతానికి కాదన్నారు. ఫాసిస్టు శక్తుల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని వామపక్షాలు లేని భారతదేశాన్ని ఊహించుకోలేమని వామపక్షాలే దేశ భవిష్యత్తు అని సవాళ్లను ఎదుర్కొని సరికొత్త సమాజం వైపు అడుగులు వేస్తామని ఆయన తెలిపారు.

### దేశ సంపద కార్పొరేట్లకు దారాదత్తం : దీపాంకర్



దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ ప్రయోజనాల కోసమే పని చేస్తుందని సిపిఐఎంఎల్ లేబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య ఆరోపించారు. రక్షణ, అణుశక్తి రంగాలను కూడా ప్రైవేటీకరించడం వెనక కార్పొరేట్ శక్తుల ఒత్తిడే కారణమని ఆయన తెలిపారు. బిజెపి ఓట్ల తొలగింపు ప్రక్రియ వెనక అతిపెద్ద కుట్ర ఉందని తమకు ఇష్టం లేని లేదా బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఓట్లను తొలగిస్తూపోతున్నారని చివరకు ఈ దేశంలో సంపన్న వర్గాలు బిజెపి అనుకూల మతతత్వ శక్తులకే ఓట్లు మిగులుతాయన్నారు. ఒక్క బెంగాల్లోనే 60 లక్షల ఓట్లను తొలగించారని ఆయన ఆరోపించారు. హిట్లర్ తొలుత ఎన్నికల ద్వారానే అధికారంలోకి వచ్చారని తర్వాత రాజ్యాంగాన్ని మార్చి నియంతగా మారాడని ఇప్పుడు మోడీ పలుకుతున్న ఒకే దేశం ఒకే నాయకుడు ఒకే పార్టీ ఆలోచన కూడా హిట్లర్ లాంటిదేనని భట్టాచార్య ఆరోపించారు. ఈ దేశంలో పౌర హక్కులు రానురాను ప్రమాదంలో పడుతున్నాయని మైనార్టీలకు రక్షణ కరువైందని ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో సొంత ఇండ్లలోనూ ప్రార్ధనలు చేసుకునే అవకాశం ఉండక పోవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా సొమ్ము చేసుకోవాలని ఫాసిస్టు శక్తులు ప్రయత్ని స్తున్నాయన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా వామపక్షాలు పనిచేయాలని సంఘటిత అసంఘటిత కార్మిక వర్గంతో పాటు రైతులు, మహిళలు, ఉద్యోగులు అందరిని కలుపుకుని ఒక ఐక్య ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా ముందుకు సాగాలని ఫాసిజం ఇప్పటికే విస్తరిస్తున్నదని ఈ విస్తరణను అడ్డుకుని ఎదురు నిలవాలని ఆయన తెలిపారు. 1925లో ఐసిఐ ఆవిర్భావం నాటి స్ఫూర్తిని మళ్లీ రగిలించాలని అప్పుడే ఈ దేశంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని దీపాంకర్ తెలిపారు. ప్రజాస్వామ్య అవకాశాలను కూడా ఐక్యతతో ఐసద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

### మారని, మాసిపోని సిద్ధాంతం కమ్యూనిజం : దేవరాజన్

మాలిపోని మాసిపోని సిద్ధాంతం కమ్యూనిజమని మారుతున్న కాలానికి అనుగుణంగా పనిచేయడం ద్వారా అద్భుత విజయాలను సాధించవచ్చునని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి. దేవరాజన్ తెలిపారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వామపక్షాలు సద్వినియోగం చేసుకోవాలని వామపక్షాలన్ని కేంద్రీకృతమై ఒక ఎజెండాతో పనిచేసినప్పుడు. సత్ఫలితాలు వస్తాయన్నాడు. సెక్యులర్ శక్తులతో కలిసి పనిచేసేటప్పుడు కూడా వామపక్ష ఐక్యతను ప్రదర్శించాలని ఆయన తెలిపారు. సిపిఐ వందేళ్ల ప్రస్థానం ఈ దేశానికి ఒక దిక్సూచిగా పనిలిచిందని ఈ దేశంలో పొలాల్లో పనిచేసే రైతులు, కూలీల దగ్గర నుంచి కార్మికుల వరకు అన్ని వర్గాల పక్షాన నిలిచిన చరిత్ర వామపక్షాలదన్నారు. ఫాసిజం ఆర్థిక దోపిడీ లాంటి ప్రమాదకర ఘటనలను వామపక్షాలు సరైన రీతిలో ఎదుర్కొవాలన్నారు. ప్రజా పోరాటాలు ఐక్యతతో పాటు ఎన్నికల్లోనూ ఐక్యత సత్ ఫలితాలను ఇస్తుందన్నారు. ఈ దేశ భవిష్యత్తు మతోన్మాద శక్తులది. సంపన్న వర్గాలది కాదని వామపక్షాలు కోరుకుంటున్న వర్గ రహిత సమాజ నిర్మాణమేనని దేవరాజన్ స్పష్టం చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా ఈ సెమినార్లో సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్ జిత్ కౌర్, గిరీష్ శర్మ, రామకృష్ణపాండే, సంజయ్కుమార్, కె. ప్రకాష్ బాబు, పల్లవ్సేన్ గుప్తా, కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సిసిఎల్ఎ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సర్వే ల్యాండ్ అధికారులతో భూభారతి గ్రామాల రి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా రీ సర్వేకు ఎంపికైన గ్రామాలలో ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించాలని, 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ అనంతరం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, 22ఎ జాబితాను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలకు ఇప్పటివరకు 3500మంది లైసెన్స్ సర్వేయర్లను కేటాయించినట్లు, ఈ నెలలో మరో 2000 మందిని కేటాయించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నక్షాలు లేని ములుగుమాడు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని సర్వే ప్రక్రియ చేసినట్లు తెలిపారు. 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ తర్వాత కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్సుడ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించి సమన్వయం చేసుకుంటామని తెలిపారు. 22 ఎ నిషేధిత భూముల జాబితాను సిసిఎలచవతీతీచ కు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరమున్న చోట సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయ నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భూ భారతి ఎన్ని స్లాట్ బుకింగ్ అయ్యాయి, ఎన్ని పూర్తి చేసినవి రోజువారీ నివేదిక సమర్పించాలన్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు కావాల్సిన కంప్యూటర్ లు, ప్రింటర్ల సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎం. రాజేందర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండల తహశీల్దార్లు సైదులు, శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### : శ్రీరాములు అందెల

### ముఖ్య నాయకుల సమావేశంలో దిశానిర్దేశం చేసిన జిల్లా ఎన్నికల కన్వీనర్, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:): మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్?పేట్ సర్కిల్ లో గల బడంగ్?పేట్, నాదర్గుల్, బాలాపూర్ డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్?, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్?చార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ ) ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.



ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేయాలని తెలిపారు. గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాడుతూ....పార్టీకి బలంగా నిలవాలని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు, కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వసతి సౌకర్యంతో కూడిన ఉచిత నాణ్యమైన విద్య ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టరేట్ నందు మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్ ను అవిష్కరించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్?స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్?ను మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకుల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ తో పాటు, 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్? లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అడ్మిషన్లకు సంబంధించి గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్, తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ కో ఆర్డినేటర్ ఎం.జె. అరుణ కుమారి, గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ తీవ్ర ఆగ్రహం..

## రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : పాతబస్తీలో ముస్లింలు విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు చెల్లించడం లేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై రంగా రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ తీవ్రంగా ధ్వజ మెత్తారు. ఈ ఆరోపణలు ముస్లిం సమాజాన్ని కించపరిచేలా ఉన్నాయని, ఎంపీ తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయాజ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మరొకసారి తమ నీచమైన రాజకీయ ఎత్తుగడలకు తెరలెపి మత విద్వేశాలు సృష్టించి ఎన్నికల్లో లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్న కోండ విశ్వేశ్వర్ రెడ్డి మరియు బిజెపి పార్టీ కుట్రలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుంది. జి హెచ్ ఎం సి జోన్ల మార్పుల పట్ల అభ్యంతరం తెలిపే హక్కు నికు ఉన్నది కాని చార్మినార్ జోన్లో ఉంటున్న మైనార్టీ సమాజాన్ని కించపరిచే హక్కు కోండాశవిశ్వేశ్వర్ రెడ్డికి లేదు అని తెలియజేస్తున్నమని తెలిపారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పాతబస్తీ ప్రజలు పన్నులు కట్టరనేది బీజేపీ ఎంపీ చేస్తున్న నిందలు అబద్ధమని కొట్టిపారేశారు. రికార్డులు పరిశీలిస్తే పాతబస్తీ నుంచి కూడా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోందని, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఒక సమాజాన్ని కింద పరుచుతు ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హెచ్చరించారు. ముస్లింలపై వివక్ష ఒక నిర్దిష్ట వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంపీ యొక్క వివక్షాపూరిత ధోరణికి అద్దం పడుతోందని విమర్శించారు. సమాజంలో మతపరమైన విభజన తీసుకురావడమే బీజేపీ లక్ష్యమని ఆయన ధ్వజమెత్తారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లిం సమాజం మనోభావాలను దెబ్బతీసినందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి. ఒక ఎంపీగా అందరినీ సమానంగా చూడాల్సిన వ్యక్తి, ఇలా ఒక వర్గాన్ని కించపరచడం దురదృష్టకరం, బిజెపి నీచ రాజకీయాలకు నిదర్శనంఅని అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే అభివృద్ధిపై చర్చించే సత్తా లేకనే బీజేపీ నేతలు ఇలాంటి మతపరమైన చిచ్చు పెడుతున్నారని అయాజ్ అహ్మద్ ఖాన్ విమర్శించారు. గంగా-జమున తెహజీబ్?కు నిలయమైన హైదరాబాద్ లో శాంతిని దెబ్బతీయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ముస్లిం సమాజం తరపున ఆందోళనలు ఉధృతం చేస్తామని అయాజ్ అహ్మద్ ఖాన్ హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యానికి సవాళ్లు విసురుతున్న కార్పొరేట్ శక్తులు

### సరికొత్త సందేశాన్ని ఇచ్చిన సాయుధ పోరాటం

### లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యత

సిపిఐ జాతీయ సెమినార్లో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాస్వామ్యానికి కార్పొరేట్ శక్తులు సరికొత్త సవాళ్లు విసురు తున్నాయని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల చేతిలో బంధీగా మారిందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. మతాన్ని అడ్డుపెట్టుకుని లబ్ది పొందేందుకు కార్పొరేట్, ఫాసిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ఖమ్మం ఎసచవతీతీచర్ గార్డెన్స్లో జరిగిన సెమినార్లో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ప్రజాస్వామ్యాన్ని బిజెపి నేతృత్వంలోని మతతత్వ శక్తులు నిర్వీర్యం చేస్తున్నాయని ఆర్థిక సామాజిక అంశాలను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. లౌకిక ప్రజాతంత్ర శక్తుల



ఐక్యతతోనే మతతత్వ శక్తులను అడ్డుకోగలమని ఆయన స్పష్టం చేశారు. దేశంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా వామపక్షాలు ఐక్యంగా కదలాలని మార్క్స్ చెప్పినట్లుగా వర్గ పోరాటాల ద్వారానే సమసమాజం -నిర్మితమవుతుందని మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. భారతదేశంలో ప్రస్తుతం పార్లమెంటు వ్యవస్థ ప్రశ్నార్థకమైందని ఒక పక్క ఫాసిస్టు వ్యవస్థ, మరోపక్క కార్పొరేట్ ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేయాలని ప్రత్నిస్తున్నాయని ఇటువంటి సమయంలో వామపక్షాలు బలపడటం ఈ దేశానికి అవసరమన్నారు. ఖమ్మం జిల్లా అనేక భావాజాలకు నిలయంగా ఉందని అదే సమయంలో అతిథ్యం అందించడంలో ఖమ్మం ముందు వరుసులో ఉంటుందని వామపక్షాలకు బలమైన కేంద్రం ఖమ్మంలో జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం వామపక్ష జాతీయ నేతలు హాజరుకావడం సంతోషకరమన్నారు. వందేళ్ల సిపిఐ చరిత్రలో ఎన్నో అటుపోట్లు ఉన్నాయని విక్రమార్క తెలిపారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో సిపిఐ ప్రముఖ భూమిక పోషించిందని ఆయన తెలిపారు. 1947లో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం రాలేదని ఇక్కడి నిజాం రాజును కూల్చడానికి కమ్యూనిస్టులు సాయుధ పోరాటం చేశారని ఆ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం పోరాడడంతో పాటు దున్నేవానికే భూమి దక్కాలని కమ్యూనిస్టులు పోరాడారని మహత్తర పోరాటాలతో విలసిల్లిన నేల



తెలంగాణ అని ఆయన తెలిపారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో ఏ ఇంటి తలుపు తట్టిన ఒక వీరగాథ వినిపిస్తుందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ కౌలుదారి చట్టాన్ని, భూ -సంస్కరణ చట్టాన్ని, 20 సూత్రాల ఆర్థిక పథకాన్ని, బ్యాంకుల జాతీయ కరణతో పాటు ఇటీవల కాలంలో సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూడా కాంగ్రెస్ తీసుకు వచ్చిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య రక్షణ కర్తవ్యాలుగా వామపక్షాలు ఇతర లౌకిక శక్తులు కలిసి పనిచేయాలన్నారు. ఇప్పటికే హక్కులు హరించబడుతున్నాయని ఓటు హక్కు సైతం ప్రమాదంలో పడిందని ఆయన తెలిపారు. ఈ దేశంలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి సుదీర్ఘకాలం పయనించాల్సిన అవసరం ఉందని ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని -విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా వందేళ్ల సిపిఐ సిడిని భట్టి విక్రమార్క ఆవిష్కరించారు.

## వెల్జాల్ దేవాలయనికి కుర్చీలు అదజేత

### వెల్జాల్, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి, విజయ్ కుమార్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి నవ దేవాలయనికి వెల్జాల్ గ్రామ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ 25 కుర్చీలు దేవాలయం కమిటీ అధ్యక్షులు కూన శ్రీనివాసులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలా గోపాలకృష్ణ, సూరిశెట్టి భాస్కర్, పోల ప్రభాకర్,యామునూరి మోహన్, శివ ఈశ్వరయ్య,కూన సువర్ణ,పోల వరలక్ష్మి, కూన మంజుల, పొద్దుటూరి లలితమ్మ,పోల శివ లీల, పొద్దుటూరి హరిణి,పోల రమాదేవి,శివ ప్రశాంతి, శివ పార్వతమ్మ, సూరిశెట్టి అనంతలక్ష్మి, యామునూరి శోభ, సూరిశెట్టి సులోష, సూరిశెట్టి రజిత అమ్మవారి ఆత్మర్పణ సందర్భంగా అమ్మవారి పారాయణం, ప్రత్యేకంగా పూజాలు నిర్వహించిన ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి, విజయ్ కుమార్ ను శాలువతో సన్మానించిన దేవాలయం కమిటీ సభ్యులు, సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన శివ విజయ్ కుమార్

## ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత

### మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

### స్వయంభు శ్రీ అనంత పద్మనాభ స్వామి

### రాజగోపురం నిర్మాణానికి రూ. 5,00,000/- లక్షల భారీ విరాళం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 20: ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో స్వయంభు శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ నూతన రాజగోపుర నిర్మాణానికి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి రూ.5,00,000/- లక్షల భారీ విరాళం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికత, క్రమశిక్షణ నిజాయితీగా జీవించడానికి అలవాటును నేర్పిస్తుందన్నారు. ప్రతీ వ్యక్తిభక్తిభావాన్ని అలవరుచుకోవాలన్నారు. స్వయంభుగా వెలసిన పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయంలో అనుకున్న కోరికలన్నీ నెరవేరుతాయని ఆయన అన్నారు.

## జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్

### హిందువుల శక్తి ప్రదర్శనను చూపి ధర్మ రక్షణ సభను విజయవంతం చేద్దాం శ్రీరాములు అందెల



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో. శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ..భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్?లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని



కోరుతూ ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో మండల బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్?చార్జ్ అందెల శ్రీరాములు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మండల నాయకులకు కరపత్రాలు అందజేసి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందువును జాగృతపరచి శనివారం నాడు జరగబోయే ధర్మరక్షణ సభకు వచ్చేలా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్ , మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మాజీ అధ్యక్షులు మాధవచారి, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, వివిధ క్షేత్రాల నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు కప్పాటి పాండురంగారెడ్డి

## ఉద్యమకారుల సమస్యలపై కవితక్కకు అధ్యయన నివేదిక అందజేత

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ...ఉద్యమకారుల సంక్షేమం కోసం కవితక్క చేస్తున్న పోరాటానికి ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల స్థితిగతులు, ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, అలాగే ఉద్యమ సమయంలోనూ, ప్రస్తుతం వారు అనుభవిస్తున్న కష్టనష్టాలపై 'తెలంగాణ జాగృతి ఉద్యమకారుల సంక్షేమ కమిటీ' గత పది రోజులుగా విస్తృత




అధ్యయనం చేసింది. ఈ అధ్యయనంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం హైదరాబాద్?లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కి, స్టీరింగ్ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ?ఈ కార్యక్రమంలో అధ్యయన కమిటీ సభ్యులు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షుడు నంగావత్ రాజేష్, శీలం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులపై ప్రభావం చూపుతున్న సామాజిక, ఆర్థికపరమైన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలను ఈ అధ్యయన నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నిరంతరం పోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గతంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చకుండా వారిని దగా చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం కవితక్క చేపట్టే పోరాటానికి రాష్ట్రంలోని ఉద్యమకారులు, ఉద్యమ సంఘాలు సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

# మత్తు పదార్థాల కు దూరంగా ఉండండి

## మంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోండి: యాడికి పోలీసులు



యాడికి జనవరి 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు మంగళవారం యాడికి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మీటింగ్ ఏర్పాటు చేసి మత్తు పదార్థములను వాడటం వలన జరిగే దుష్పరిణామాలని వివరిస్తూ వాటికి దూరంగా



ఉండమని తెలియజేస్తూ వాటి వలన జరిగే అనర్థాల గురించి చెప్పి సత్ప్రవర్తన మరియు క్రమశిక్షణ గురించి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో పోలీసులు మాట్లాడుతూ డ్రగ్స్? వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేందుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుందన్నారు. డ్రగ్స్? అలవాట్లకు పాల్పడిన వారిని 1908 నంబర్?కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది...

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: డా. పద్మశ్రీ నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలోని సోనీ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం , అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి ఒరిస్సా రాష్ట్ర ఇంచార్జి జెట్టి కుసుమ కుమార్, పీసిసి ప్రధాన కార్యదర్శి , శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి శ్రీ జగదీశ్వర్ గౌడ్, యంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, కమ్మ సంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కలగర శ్రీనివాసరావు, అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, వినోద్ రావు, మాజీ కార్పొరేటర్ యం భానుప్రసాద్, వురిటి వెంకట్ రావు, నల్ల సంజీవరెడ్డి, నడిమిటి కృష్ణ, శిరీష సత్తూర్ తదితరులు పాల్గొని యన్ టి ఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యన్ టి ఆర్ అభిమానులు పాల్గొని ఉత్సాహంగా 101 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 1500 మంది అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినీరంగంలో సమాజ నిర్మాణానికి దోహదపడే సినిమాల ద్వారా, రాజకీయాల్లో సంచలనాత్మక మార్పులు, బి సి ల కి రాజ్యాధికారం లో భాగస్వాములను చేసిన తీరు బృహత్కరమైన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్, మధు, రాజేంద్ర ప్రసాద్, ఆనంద రావు, సురేష్ కామినేని శ్రీనివాస్ రావు తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యుజేఐ నిరంతర పోరాటం



మంథని/కరీంనగర్, జనవరి- 20 నేటి శుభోదయ: రాష్ట్రంలోని గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుజేఐ ) పనిచేస్తున్నదని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ లు అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం, రామగుండం మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం కరీంనగర్ లో డబ్ల్యుజేఐ నేతలను కలిశారు. ఇప్పటివరకు కొనసాగుతున్న తమ ప్రెస్ క్లబ్ లను డబ్ల్యుజేఐ అనుబంధంగా నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా డబ్ల్యుజేఐ నాయకులు అంగీకరించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టులు, విద్యావేత్తల పాత్ర కీలకమన్నారు. డబ్ల్యుజేఐ కృషి వల్ల ప్రింట్ మీడియాతోపాటు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియాల్లో పనిచేసే జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, కార్మిక భద్రతా పరిధిలోకి వచ్చాయన్నారు. తమ యూనియన్ దీర్ఘకాలిక పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, దీనివల్ల ప్రింట్ జర్నలిస్టులతో సమానంగా డిజిటల్ మీడియా, టెలివిజన్, రేడియో జర్నలిస్టులూ అనేక ప్రయోజనాలు పొందనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల్లో ఐక్యత లోపించడం వల్లనే సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. డబ్ల్యుజేఐ నాయకులను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు పంజాల రాధాస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, కోశాధికారి నగునూరి రాజయ్య గౌడ్ లు ఉన్నారు.

# మేరా భారత్ మహాన్ సేవా పుష్కారం






మార్కాపురం నేటి శుభోదయ ప్రతినిధి: మార్కాపురం జిల్లాలోని గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి జనవరి 25వ తారీకు ఆదివారం మార్కాపురంలోని ప్రెస్క్లబ్ నందు మేరా భారత్ మహాన్ సేవా పురస్కారం 2026 అందజేయుచున్నారు ఈ కార్యక్రమం అతిరథ మహారాజులు చేయుచున్నారు ఫౌండేషన్ అధ్యక్షులు గొట్టుముక్కల చెన్నకేశవులు మాట్లాడుతూ వివిధ రంగాలలో సేవలు అందించే వారిని ప్రోత్సహించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు

## మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

### 11 గ్రామపంచాయతీలకు రూ.1.10 కోట్లు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న మొత్తం 11 గ్రామపంచాయతీలకు ఒక్కోటి రూ.1.10 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఈ భవనాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు గూడ వీరేష్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.

# భూములకు రెక్కలు వస్తే నిరు పేదల భూములే మీకు దిక్క

**మేము గుడిసెలు వేసుకొని రాలరప్పలలో జీవించినప్పుడు రాని భూ అక్రమార్కులకు నేడు బంగారం అయిందా.?**

**రాజేంద్రనగర్ తాసిల్దార్ చంద్ర సేన కన్నా ముందు నుంచి ఇళ్ల పట్టాల కోసం భూ పోరటం చేసాం.**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుని సైతం పట్టాలి ఇవ్వమని కొట్లాడం.**

**ప్రభుత్వ పెద్దలు తమకు న్యాయం చేయాలి:హనుమాన్ నగర్ వాసులు.**



రాజేంద్రనగర్,జనవరి20(నేటి శుభోదయ): దశాబ్దాలుగా తాము కుటుంబాలు దారి లేకపోయినా రాలరప్పలపై గుడిసెలు వేసుకొని జీవించిన మాకు నేడు భూముల రేట్లు ఆకాశాలు అంటే సరికి గుడిసెలు కాళీ చెయ్యి అనడం ఎంతవరకు సమంజసం అని హనుమాన్ నగర్ వాసులు ఆగ్రా వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా చుట్టుపక్కల ఉన్న భూములకు కోట్లల్లో విలువ పెరగడంతో అమాయకమైన అభాగ్యములో అభాగ్యులమైన,అభాగ్యులమైన,కూటికి లేని కటిక పేదలము గుడిసెలేసుకొని జీవిస్తే ఇంత దారుణంగా కొందరు పోలీసులతో కలిసి దౌర్జన్యంగా తమ ఇళ్ళను కూల్చి స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.అయ్యా భూ అక్రమార్కులరా రాజేంద్రనగర్ మాజీ తహసిల్దార్ చంద్రసేనారెడ్డి అతని కన్నా ముందు ఇద్దరు ఎమ్మార్వోలు మా గోడును విన్ని ఇక్కడే స్థిర నివాసం ఏర్పర్చుకోవాలని సూచించడం జరిగిందన్నారు.అందుకు మీకు అతి త్వరలో ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ట్రాన్ఫర్ అవ్వడంతో పట్టాలు మంజూరు చేయలేకపోయారన్నారు.తదనంతరం వారి స్థానంలో మూడో ఎమ్మార్వో గా రవీందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.కానీ చంద్రబాబు నాయుడు ఆదేశాలిస్తే వెంటనే మీకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన సూచించినట్లు గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శించడంతో సిపిఐ పార్టీ నాయకులతో కలిసి అనేక భూ పోరాటాలు చేసి ఇక్కడ జీవిస్తుంటే కొందరికి కళ్ళు మండి ఇల్లు కాలి చేయమని మమ్ములను ఇబ్బంది పెట్టడం చాలా బాధాకరమన్నారు. దానికి తోడు తాము జనవరి 9వ తేదీన హైకోర్టును ఆశ్రయించాల్సిన అవసరం వచ్చిందని హైకోర్టు వారు మూడు వారలు స్టేటస్ కో జరిచేయడం జరిగిందన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ వాసులు వెల్లడించారు.మంగళవారం హనుమాన్ నగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డి బాలమ్మ,పి సునీత,కే లక్ష్మీ,ఎస్ రాజమ్మ విలేకరు సమావేశంలో బోరుమల విలపించారు.70 సంవత్సరాలుగా హనుమాన్ నగర్ సర్వే నంబర్ 311,12 ప్రాంతంలో తమ తమ కుటుంబ సభ్యులుము నివసిస్తునమన్నరు.ఇప్పటికీ నాలుగవ తరం ప్రస్తుతం ఈ ఇళ్లలో నివాసం ఉంటున్నట్టు తెలిపారు.నాడు పంచాయతీగా ఉన్న సమయంలో తమ తాతలు ఇల్లు కట్టుకునేందుకు అనుమతి తీసుకుని ఇంటి నంబర్లను తీసుకున్నారని తెలిపారు.ఇంటికి ప్రతి సంవత్సరం ఆస్తి పనులు చెల్లిస్తున్నట్టు తెలిపారు.ఇంటి నెంబర్ పైనే కరెంటు మీటర్లు తెలుపు రంగు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఓటర్ ఐడి కార్డులు మంజూరు అయ్యాయన్నారు.ఈ పత్రాలన్నీ రికార్డు ప్రకారం గత ఐదు దశాబ్దాలుగా ఉన్నాయన్నారు.2020వ సంవత్సరం నుండి ఇక్కడి స్థలాలకు డిమాండ్ పెరగడంతో కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పట్టాభూమి మదని కొందరు వచ్చారని,అప్పుడు నుండి తమకు ఇబ్బందులు ప్రారంభమయ్యాయి అన్నారు.గతంలో సైతం మేము హైకోర్టును ఆశ్రయించామని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిందన్నారు.గత కొన్ని రోజులుగా సి.వివేకానంద అనే వ్యక్తితో రాజేంద్రనగర్ ఏసీపి కార్యాలయం,పోలీస్ స్టేషన్ నుండి తమకు బెదిరింపులు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్లను ఖాళీ చేసి వెళ్లాలని ఆ ఇళ్లను కూల్చివేయాలని తమను బెదిరిస్తున్నారని తెలిపారు.దీంతో తాము హైకోర్టును ఆశ్రయించామని వీరితో పాటు తమను రెవిన్యూ అధికారులు రెండు మూడు రోజులకు ఒకసారి వచ్చి వేధిస్తున్నారని బోరు నా విలపించారు.ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# మంథని మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగురాలే..

సమిష్టిగా పని చేస్తేనే విజయం సాధించగలం

పట్టణ ప్రజల్లో బీఆర్ ఎస్ పై విశ్వాసం ఉంది

రెండేళ్లలో కాంగ్రెస్? మోసాలను ప్రజలు గమనిస్తోండ్లు

భవిష్యత్? తరాల గురించి ఆలోచన చేయని ఎమ్మెల్యే

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, జనవరి-20 నేటి శుభోదయ: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపాలిటీపై గులాబీజెండా ఎగురాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్? అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో మున్సిపల్? ఎన్నికల నేపథ్యంలో ఆశావాహులు, బీఆర్?ఎస్? పార్టీ శ్రేణులతో ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్?లో మన అభ్యర్థుల గెలుపుకోసం కలికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టిగా పని చేస్తేనే విజయం సాధించగలమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఏ ఎన్నికలు జరిగినా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని, ఎవరి గెలుపు కోసమైనా ఒకే రకంగా పనిచేస్తామని అన్నారు. తనతో పాటు అందరూ సమానంగా పైకి రావాలని ఆకాంక్షిస్తానని, తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి నామినేటెడ్? పోస్టులు ఇచ్చామని, పలు ఎన్నికల్లో మన అభ్యర్థులకు గెలిపించుకుని వారి ఉన్నత పదవులు వచ్చేలా కృషి చేశామన్నారు. తనతో పాటు అందరూ గౌరవించబడాలనే ఆలోచనతో ముందుకు వెళ్తానన్నారు.



అయితే ఈసారి జరిగే మున్సిపల్? ఎన్నికల్లో పట్టణ ప్రజలు బీఆర్?ఎస్? పార్టీపై నమ్మకం విశ్వాసం చూపిస్తున్నారని, ఓట్ల కోసం వెళ్తే గౌరవించే అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాలంలో కాంగ్రెస్? మోసం చేసిన తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, మంథని ఎమ్మెల్యే ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా ఉండి రెండేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా యువత భవిష్యత్? తరాల కోసం ఆలోచన చేసిన దాఖలాలు లేవన్నారు. మున్సిపాలిటి పరిధిలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పించిన దాఖలాలు లేకపోగా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఓ ఇండస్ట్రీ కూడా తీసుకురాలేదన్నారు. అలాగే తాము పోతారం లిఫ్ట్? కోసం ప్రతిపాదన చేశామని, తద్వారా మున్సిపల్? పరిధిలోని బన్నెచెరువు, శీలసముద్రంతో పాటు కన్నాల ప్రాజెక్టులో పుష్కలంగా నీళ్లు వచ్చి రైతులకు ఉపయోగపడుతుందని మొదలుపెడితే ఇప్పటి వరకు మంథని ఎమ్మెల్యే దాని గురించి ఆలోచన చేయలేదన్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా మంథని మున్సిపాలిటీకి మానిఫెస్టో తీసుకువచ్చాడని, కానీ ఇప్పటి వరకు ఆ మానిఫెస్టో అమలు చేయలేదన్నారు. ఓట్లు వస్తేనే ఏ విధంగా వాడుకుంటారోననే విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్? పార్టీ అభ్యర్థులకు కేవలం మంత్రి ఉన్నాడని, అధికారంలో ఉన్నామనే ధీమా తప్ప ప్రజలు విశ్వసించే పరిస్థితులు లేవన్నారు. మంథని రక్షించబడాలంటే ప్రజలు బాగుండాలంటే ప్రశాంతమైన వాతావరణం ఉండాలంటే మున్సిపల్? బీఆర్?ఎస్? చేతుల్లో ఉండాలని ప్రజల్లో చర్చ జరుగుతోందని, ఆ దిశగానే ముందుకు సాగి విజయం సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

'దిశ' సమావేశంలో

ఎం.పీ ధర్మపురి అర్వింద్

పాల్గొన్న ఆర్మూర్,అర్బన్ ఎమ్మెల్యేలు,కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి



సమన్వయ,మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలు,పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు.గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు.ఎం.పీ లాడ్స్ నిధులను మంజూరు చేసేందుకు పలువురు కమీషన్ లు డిమాండ్ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని,ఈ ధోరణిని మార్చుకోవాలని సూచించారు.అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని,అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ,తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు.ఈ పథకం పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఓ.బీ,ఆర్.యూ.బీ పనులను త్వరితగతిన జరిపించాలని,ఆర్ అండ్ బీ,జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాలన్నారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని,ఈ పథకం అమలులో ద్వితీయ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని సూచించారు.కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలు చేరుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దిశా కమిటీ సభ్యులు కోరగా,సీ.జీ.జీ ఆధ్వర్యంలో ఇసుక తొలగింపు ప్రక్రియను త్వరలోనే జరిపిస్తామని,తద్వారా రైతులకు తోడ్పాటును అందించడమే కాకుండా జిల్లా యంత్రాంగానికి నిధులు కూడా సమకూరుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇదిలా ఉండగా,ఆయా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి మంజూరీలు లభించిన నేపథ్యంలో నిర్మాణ పనులు జరిపించే విషయంలో జాప్యం జరగకుండా సకాలంలో పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.ఎక్కడైనా స్థల సమస్య నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు.ఇప్పటికే పలుచోట్ల ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాలను కూడా కేటాయించడం జరిగిందని,నిధులు అందుబాటులో ఉన్నందున వెంటనేపనులు ప్రారంభం అయ్యేలా చూడాలని డీఎంహెచవతీతీచను ఆదేశించారు. అభివృద్ధి పనుల కోసం కేటాయించబడిన స్థలాలు కబ్జాకు గురైతే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.కాగా,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు లబ్ధి పొందేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చొరవ చూపుతున్నామని, ఫలితంగా 851 మందికి మంజూరీలు కూడా లభించాయని కలెక్టర్ తెలిపారు.ఈ పథకం గురించి సామాజిక,ప్రసార మాధ్యమాల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు.బాధిత కుటుంబాలకు ఒకే విడతలో 20వేల రూపాయలు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతాయని,కుటుంబ పోషణ చూసే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇది ఎంతో ఆదరువును అందిస్తుందని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కార్పోరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని,మడిగెలను సబ్ లీజ్ కు ఇచ్చి వేలాది రూపాయలు తీసుకుంటున్నారని అన్నారు.దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ ఇస్తూ..ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపామని,నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అద్దె పెంపు,లీజు రద్దు ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.కాగా,పులాంగ్ వాగు నిర్వహణ గురించి ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని,ఎక్కడికక్కడ కబ్జాలు జరుగుతున్నాయని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి,ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,డీఆర్డీఓ సాయాగౌడ్,దిశా కమిటీ ఆశన్న,లింగం,విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## దేవాలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

### ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్

### రాజగోపురం నిర్మాణానికి రూ. 5,00,000/- లక్షల భారీ విరాళం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 20 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలోస్వయంభు శ్రీ అనంతపద్మనాభ స్వామి అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో స్వయంభు శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ నూతన రాజగోపుర నిర్మాణానికి ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ రూ. 5,00,000/- లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెంజర్ల శ్రీ స్వయంభు అనంతపద్మనాభ స్వామి ఆలయం ఎంతో పూరతనమైన దేవాలయం అని ఇక్కడ కోరిన కోరికలు వెంటనే నెరవేరుతాయి భక్తుల నమ్మకమని ఆయన అన్నారు.

## మూడు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు

### వాజ్ పేయి నగర్ ఆర్ యూబీకి 27న భూమి పూజ



నేరేడ్ మెట్, జనవరి 20:(నేటి శుభోదయ):మూడు దశాబ్దాలుగా మల్కాజిగిరి ప్రజలను ఇబ్బంది పెట్టిన వాజ్?పేయి నగర్ రైల్వే గేటు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దిశగా అడుగు పడింది. ఈ నెల 27న వాజ్?పేయి నగర్ ఆర్?యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించనున్న నేపథ్యంలో రైల్వే అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లపై చర్చించారు. గత 30 ఏళ్లుగా రైల్వే గేటు మూసివేతలతో నిత్యం ట్రాఫిక్ జామ్?లు, అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యాలు, విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు ఎదుర్కొన్న అవస్థలు అన్నీ ఇన్నీ కావని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎన్నో ప్రజాప్రతినిధులు వచ్చినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోని పరిస్థితుల్లో, ఇప్పుడు ఆర్?యూబీ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం చరిత్రాత్మక ముందడుగుగా ప్రజలు భావిస్తున్నారు.



నేరెడ్మెట్, వినాయక్ నగర్, కాకతీయ నగర్, దినకర్ నగర్, దేవి నగర్, న్యూ విద్యానగర్, కేశవ నగర్, భగత్?సింగ్ నగర్, వాజ్?పేయి నగర్, మధురానగర్, రేణుక నగర్, సైనిక్ విహార్, సైనిక్ నగర్, సీతారాం నగర్, కాలనీ బ్యాంక్ కాలనీ, డిఫెన్స్ కాలనీ, జీకే కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు ఈ అభివృద్ధిని తమ జీవితాల్లో వచ్చిన పెద్ద మార్పుగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి, మౌలాలి సర్కిళ్లకు రాకపోకలు సులభమవుతాయని, రైల్వే చక్రబంధం నుంచి విముక్తి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సమస్య తీరుతున్న ఈ తరుణంలో స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ల కృషికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ, త్వరగా పనులు పూర్తయ్యి ప్రజలకు ఉపశమనం కలగాలని కోరుతున్నారు. వాజ్?పేయి నగర్ ఆర్?యూబీ నిర్మాణంతో మల్కాజిగిరి ప్రాంతానికి కొత్త ఊపిరి లభించనుందని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## అర్బన్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళ వారం నగరంలోని 16,17,37,38, 39,21, 44,46 వ డివిజన్ ల పరిధిలోనీ పలు ప్రాంతల్లో టియుఎఫ్ఐడి నిధుల కింద ఒక్కో డివిజన్ కి కోటి రూపాయలు చొప్పున అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే భూమి పూజ,శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వచ్చిన అర్బన్ ఎమ్మెల్యేకి ప్రతి డివిజన్లో అడుగడుగునా ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ కాలనీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్లోని అన్ని



ప్రాంతాలను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అర్బన్ నియోజకవర్గం ప్రజలు మద్దతు పలికి బిజెపి పార్టీని మెజార్టీ స్థానాల్లో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ,ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి,పబ్లిక్ హెల్త్ ఏఇ లు శివకృష్ణ,శంకర్ లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యుజేఐ నిరంతర పోరాటం



అంతర్గాం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోని గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుజేఐ ) పనిచేస్తున్నదని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం, రామగుండం మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం కరీంనగర్ లో డబ్ల్యూజెఐ నేతలను కలిశారు. ఇప్పటివరకు కొనసాగుతున్న తమ ప్రెస్ క్లబ్ లను డబ్ల్యూజెఐ అనుబంధంగా నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా డబ్ల్యూజెఐ నాయకులు అంగీకరించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టులు, విద్యావేత్తల పాత్ర కీలకమన్నారు.డబ్ల్యూజెఐ కృషి వల్ల ప్రింట్ మీడియాతోపాటు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియాల్లో పనిచేసే జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, కార్మిక భద్రతా పరిధిలోకి వచ్చారన్నారు. తమ యూనియన్ దీర్ఘకాలిక పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, దీనివల్ల ప్రింట్ జర్నలిస్టులతో సమానంగా డిజిటల్ మీడియా, టెలివిజన్, రేడియో జర్నలిస్టులూ అనేక ప్రయోజనాలు పొందనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల్లో ఐక్యత లోపించడం వల్లనే సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ద డబ్ల్యూజెఐ నాయకులను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు పంజాల రాధాస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, కోశాధికారి నగునూరి రాజయ్య గౌడ్ లు ఉన్నారు.

## బోదునంపల్లి వీధుల్లో నూతన వెలుగు

### సర్పంచ్ చొరవతో భద్రతకు బలం



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని భోదునంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ చొరవతో వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమం మంగళవారం చేపట్టారు. గ్రామంలో చాలా కాలంగా వీధులు చీకటిమయంగా ఉండటంతో ప్రజలు రాత్రి వేళ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ చర్య తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.అధికారుల పాలనలో భాగంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతోనే వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.వీధి దీపాలు వెలిగించడంతో గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు ప్రకాశవంతంగా మారాయి. దీని వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు రాత్రి సమయాల్లో నిర్భయంగా ప్రయాణించే అవకాశం కలిగిందని గ్రామస్తులు తెలిపారు. ప్రజా భద్రత పెరగడంతో పాటు గ్రామానికి నూతన రూపు వచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్? ను గ్రామ ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాయి ప్రసాద్ రెడ్డి, వార్డు సభ్యులు వెంకటయ్య, ఎదిరే బీరప్ప, పిప్పళ్ళ నరేందర్, తుడుం కిష్టయ్య తో పాటు గ్రామ పెద్దలు మెయిల్ గిరి యాదగిరి, డీలర్ వెంకటయ్య, నెహ్రూ, సత్తయ్య, కృష్ణయ్య, బాలరాజ్, ఆంజనేయులు, యాదయ్య, రోశయ్య, తిరుపతయ్య, మురళి, శ్రీకాంత్, శీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలపై పోరాటమే శరణ్యం

### ప్రమాదం అంచున పత్రికా స్వేచ్ఛ సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్

### సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు




నేటి శుభోదయ హైదరాబాద్, జనవరి 20: జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని, పోరాటాల ద్వారానే సమస్యలు సాధించుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు ఎదురవుతాయని, అందుకు జర్నలిస్టులు అప్రమత్తమై ఫెడరేషన్ నాయకత్వంలో పోరాటం చేసేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.



మంగళవారం హైదరాబాద్ రాంనగర్ లోని రాజ్ ఫంక్షన్ హాలులో టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు ప్రమాదపు అంచుల్లో ఉన్నాయని,పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వం జర్నలిస్టులను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, రివ్యూ కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి జర్నలిస్టులకు ఆందోళన కలిగించే జీవో 252 జారీ చేసిందని అన్నారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన పోరాటం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. మీడియా సంస్థలు, జర్నలిస్టుల జనాభా అధికంగా ఉన్న హైదరాబాద్ జిల్లాలో ఐక్యత కొరవడిందని, ఫెడరేషన్ ద్వారా జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేయాలని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, సీనియర్ సభ్యులు బొల్లం శ్రీనివాస్, సీహెచ్ వీరారెడ్డి తదితరులు మాట్లాడుతూ, హైదరాబాద్ లోని ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులంతా కలిసిరావాలని, జర్నలిస్టుల సమస్యల సాధనకు రాబోయే రోజుల్లో నిర్వహించే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె. పాండు రంగారావు, నాగరాజు, యర్రమిల్లి రామారావు, రఘురాం, హెచ్ యూజే నాయకులు వర్కాల కృష్ణ, గజ్జల వీరేశం, ఎన్ సీహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య పలువురు నూతన జర్నలిస్టులకు ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా సభ్యత్వం ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశంలో జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటైంది. కమిటీ కన్వీనర్ గా వి. రవికుమార్(బీజే టీవీ), కో- కన్వీనర్లుగా గజ్జల వీరేశం(సాక్షి), బి. గోపాల్ (ఆంధ్రజ్యోతి), వర్కాల కృష్ణయ్య (నమస్తే తెలంగాణ), కె. నర్సింగ్ రావు(సూర్య), ఆర్. వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రభ), వి.శ్రీనివాస్(మనం బ్యూరో), రాజేష్ గౌడ్(వార్త), బి. శ్రీనివాస్(ప్రజాజ్యోతి), ఎం.శ్రీశైలం (వాయిస్ టుడే), ఆర్. శ్రీనివాస్ గౌడ్(సాక్షి డిజిటల్ న్యూస్), వెంకట్(యామ్స్ న్యూస్ ఇంగ్లీష్ డైలీ), సీహెచ్ బ్రహ్మం(ఏబీ న్యూస్), వేణుగోపాల్(హెచ్ డీఎస్), పి.సంతోష్(టీఆర్ 9 న్యూస్) తదితరులు అడ్ హక్ కమిటీలో ఉన్నారు.

## క్రీడల పోటీలు మన స్నేహబంధానికి సూచిక

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### కేపీఎల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసిన అంజయ్య యాదవ్

### గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని పిలుపు

### క్రికెట్ టోర్నమెంట్ కి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం చేయడం పట్ల స్థానికుల హర్షం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 20 : గ్రామీణ స్థాయిలో నిర్వహించే క్రీడల పోటీలు మన స్నేహబంధానికి సూచికగా నిలుస్తాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు . మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలో కేపీఎల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో భాగంగా విజేతలకు బహుమతులను అందజేసిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను చూపి జాతీయ, అంతర్జాతీయ క్రీడల పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలు ప్రజల మధ్య సంబంధాలను పెంచడంతోపాటు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని చెప్పారు. ఇటీవల కాలంలో క్రీడల పోటీలు తరచుగా కొనసాగడం సంతోషకరమని, క్రీడలు ఆరోగ్యాన్ని అందిస్తాయని, నాయకత్వ లక్షణాలతో పాటు పట్టుదలను పెంపొందిస్తాయని చెప్పారు. క్రీడాకారులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సాయం అందజేయడం పట్ల స్థానిక క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆరచవతీతీచస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, స్థానిక సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ మాణయ్య, మాజీ సర్పంచ్ రామకృష్ణ, సర్పంచులు రాములు, శేఖర్, నాయకులు చందు, యాదగిరి, శుకూర్, వెంకటయ్య, రాజనరసింహా రెడ్డి, సున్నాల శ్రీను, రమేష్, సంజీవ, వాసురి, పద్మారావు, ప్రశాంత్, చెన్నయ్య, సాయి, సచిన్ తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు

## పోలవరం ప్రాజెక్ట్ లో రెండోరోజు కొనసాగుతున్న విదేశీ నిపుణుల బృందం పర్యటన



పోలవరం, ఏలూరు, నేటి శుభోదయ ::: పోలవరం ప్రాజెక్ట్ లో విదేశీ నిపుణుల బృందం రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గర్ , డేవిడ్ బి పాల్ , జియాన్ ఫ్రాంకో డి సీకోలతో పాటు కేంద్ర జల వనరుల శాఖలోని వివిధ విభాగాల సీనియర్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. రెండో రోజు మధ్యాహ్నం వీరు మెయిన్ డాం గ్యాప్ 2 ఇసుక రీచ్, మెటీరియల్ లభ్యత మొదలైన వాటిని పరిశీలిస్తారు .అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులతో సమావేశమై తోలి రోజు ఫీల్డ్ లో తమ దృష్టికి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వర రావు, ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్ట్ ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, ఎం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి తదితరులు అంతర్జాతీయ నిపుణుల బృందంతో పాటు కేంద్ర జలవనరుల శాఖ అధికారులకు వివరాలు అందించారు. వారి వివరాలతో పాటు తాము ఫీల్డ్లో సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించుకొని



సందేహాలు తీర్చుకున్నారు. ఈ బృందంలో కేంద్ర ప్రభుత్వ అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి , మనీష్ రాథోర్, గౌరవ్ తివారి, హేమంత్ గౌతమ్, సిఎసచవతీతీచంఆరచవతీతీచస్ అధికారులు మనీష్ గుప్తా , రవి అగర్వాల్ , సీడబ్ల్యూపీఆరచవతీతీచస్ ప్రతినిధి వి ఎస్ రామారావు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్, ఎన్ ఐ ఆర్ ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతాని ఉన్నారు.

## సెల్ టవర్ నిర్మాణ పనులను ఆపాలి

### నిర్మాణ పనులు ఆపకపోతే దీక్ష కార్యక్రమం చేపడతామన్న గ్రామస్తులు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సెల్ టవర్ పనులు నిలిపివేయాలంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కూలి పనులు చేసుకుని ఇల్లు గడుపుకునే మేము మా కుటుంబాల ఆరోగ్యాలతో చలగాటాలు ఆడుతున్నారా అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు నిరసన తెలిపారు.అనుమతులు లేకుండా గ్రామ సమీపం లో సెల్? కంపెనీ టవర్? ఏర్పాటుకు పనులు చేపడుతోందని, వీటిని నిలుపుదల చేయాలని గ్రామస్థులు డిమాండ్? చేశారు.ఈ మేరకు మంగళవారం పనుల వద్ద నిరసన తెలిపారు. సెల్ టవర్ నిర్మించే దగ్గర్లో స్కూలు, మసీదు, వాటర్ ట్యాంకు, పశువులు,మేకల పెంపకం మరియు నివాసాల నడుమ టవర్? ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణం వల్ల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కూలి పనులు చేసి జీవనం సాగిస్తున్న మా ఆరో గ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి టవర్? పనులను నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు..

## యువజన కాంగ్రెస్ ను గ్రామాల్లో బలోపేతం చేయాలి

### యూత్ నాయకులే రేపటి ప్రజా ప్రతినిధులు నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి.యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి,యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ శివ చరణ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ కో కన్వీనర్ -ఇంచార్జ్ రోషిని జైస్వాల్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్,కో కన్వీనర్ రోషిని జైస్వాల్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ...నేటి యూత్ నాయకులే రేపటి ప్రజా ప్రతినిధులని అన్నారు.కాంగ్రెస్ పార్టీ యొక్క సిద్ధాంతాలను ఆలోచనలను ప్రజల్లోకి




తీసుకెళ్లి,కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యాలను,ఘనతను ప్రజలకు వివరించాలని,దేశం కోసం త్యాగం ఎవరు చేసినారో ప్రజలకు వివరించాలన్నారు.రాహుల్ గాంధీ,ఇందిరా గాంధీ,నెహ్రూ,మహాత్మా గాంధీ మహానీయులు దేశం కోసం ప్రాణాలు అర్పించారని అన్నారు.బిజెపి వారు భారతదేశాన్ని అమ్ముతున్నారని ఆరోపించారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివశరణ్ రెడ్డి మాట్లాడుతూ..యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచులుగా గెలవడం ఎంతో సంతోషమని అన్నారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలు వేసి గ్రామస్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ యొక్క సిద్ధాంతాలను ఆశయాలను,సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఇంచార్జ్,కో కన్వీనర్ రోషిని జైశ్వాల్,నిజామాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ అనుపాల్,వినోద్,సతీష్ రెడ్డి,వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ చేసిన

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్




నేటి, శుభోదయ ::: వైరా మున్సిపల్ కార్యాలయం నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ మహిళా సంఘాలకు సుమారు ఒక కోటి 54 లక్షల రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే రామదాసు నాయక్ పంపిణీ చేశారు. మెప్మా టిఎంసి సుజాత అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. మహిళలను లక్షాధికారులు చేయాలని ఉద్దేశంతో ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇతన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గతంలో పరిపాలించిన టిఆర్ఎస్ మహిళలను మోసం చేసిందని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు. ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది



కాంగ్రెస్ పార్టీ అని గతంలో ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని ఆత్మహత్యలు చేసుకున్న వారు చాలామంది ఉన్నారని రాష్ట్రంలో పేదవారు అప్పులు పాలు కాకుండా మహిళలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మహిళలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిందని ఆయన అన్నారు. పదేళ్లలో టిఆర్ఎస్ కనీసం ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని 10 ఏళ్లలో మునిసిపాలిటీ పరిధిలో ఒక్కరికైనా ఇల్లు మంజూరు చేశారా అని. కేవలం రెండేళ్లలోనే ఒక మునిసిపాలిటీ పరిధిలోనే 500 ఇల్లు మంజూరు చేశామని ఆయన అన్నారు. మరో రెండు నెలలో మరో 500 ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 20 వార్డులలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న. జడ్పీ సీఈవో దీక్ష రైనా. మెప్మా టిఎంసి సుజాత. మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు పట్టణ అధ్యక్షుడు ఏదునూరి. సీతారాములు మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. ధర్నా రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ గురు లింగం తదితరులు పాల్గొన్నారు

# భార్య ఫిర్యాదు మేరకు భర్త పై కేసు నమోదు, అరెస్టు



యాడికి జనవరి 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : భార్యాభర్తల గొడవలు గాయపడి అభం శుభం తెలియని పసివాడు ప్రాణం కోల్పోవడం జరిగింది. ఈ విషయంపై భార్య చేసిన ఫిర్యాదు భర్తను అరెస్టు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని యాడికి సీఐ ఆర్ శ్రీనివాసులు పత్రికా సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో సీఐ ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 16 వ తేదీ సాయంత్రం చందన లక్ష్యం పల్లి గ్రామంలో నివసించే భార్యాభర్తలు మండల రమేష్ మరియు అతని భార్య మహేశ్వరి కుటుంబ విషయమై గొడవ పడుతూ ఉండగా భర్త రమేష్ కోపముతో ఇంటి వాకిలి తలుపు అడ్డంగా ఉంచిన ఒక చిన్న గుండ్రాయి ని తీసుకొని అతని భార్య మీదకు విసరగా సదరు రాయి భార్య చంకలో కూర్చొని పెట్టుకుని ఉన్న వారి బాలుడు రాహుల్ వయసు 04 సంలు, తలకు తగిలి బలమైన రక్త గాయం అయినది. తోలుత చికిత్స కొరకు తాడిపత్రి లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుని వెళ్లి అక్కడినుండి మెరుగైన చికిత్స కొరకు కర్నూలు లోని అమీలియా ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా చికిత్స చేపిస్తూ ఉండగా 18 వ తేదీ తెల్లవారుజామున చనిపోయినాడు. రమేష్ భార్య మహేశ్వరి యొక్క ఫిర్యాదు మేరకు భర్త రమేష్ మీద యాడికి ఇన్స్పెక్టర్ అర్. శ్రీనివాసులు కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తులో భాగంగా ముద్దాయి రమేష్ ను మంగళవారం సాయంత్రం 6.00 గంటలకు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాలను నివారించవచ్చు**

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

**కలెక్టరేట్ లో రోడ్డు భద్రత కమిటీ చర్యల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జంక్షన్ లు, ప్రధాన రహదారులపై జరిగే ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీ చేపట్టిన చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు. 30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆరచవతీతీచ ఏ. పద్మశ్రీ, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ సిద్ధత చర్యలు,వివిధ శాఖల మధ్య సమన్వయ విధానాల్లో భాగంగా,జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ

రాజేంద్రనగర్,జనవరి20(నీటి శుభోదయ):సాధారణ సిద్ధత చర్యలు,వివిధ శాఖల మధ్య సమన్వయ విధానాల్లో భాగంగా,జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహకారంతో, 21జనవరి 2026 (బుధవారం) రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని నాన్-ఏవియేషన్ డొమైన్ లో ఒక నిర్దేశిత విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించబడనున్నదని మీకు తెలియజేయడమైనది.ఇది పూర్తిగా ఒక మాక్ డ్రిల్ మాత్రమే కాగా,వాస్తవ అత్యవసర పరిస్థితి లేదా సంఘటన కాదు.విమానాశ్రయ కార్యకలాపాలు,ప్రయాణికుల భద్రతపై ఎలాంటి ప్రభావం ఉండదు.దయచేసి దీనిని కేవలం ఒక సూచనగా మాత్రమే పరిగణించి అనవసరమైన ప్రజాభ్రాంతి లేదా తప్పు అర్థాల్ని నివారించేందుకు,తప్పుదోవ పట్టించే లేదా ఊహాజనిత వార్తలను ప్రచురించకూడదని లేదా ప్రసారం చేయకూడదని మనవి చేశారు..

# వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి కొత్త చేరికలు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: ఆర్మూర్ పట్టణం 13 వార్డ్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ సమక్షంలో యువ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారిని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరుగురు పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో ఆర్ఎంజడ్ సంస్థ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

## దావోస్ లో మంత్రి లోకేష్ సమక్షంలో ఆర్ఎంజడ్ ప్రకటన




దావోస్ (స్విట్జర్లాండ్), నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ " ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో ఏపీలో మరో భారీ పెట్టుబడికి ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. మంగళవారం దావోస్ లో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేష్ జరిపిన చర్చలు ఫలవంత మయ్యాయి. ఆంధ్రప్రదేశ్ లో రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో లక్ష ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆర్ఎంజడ్ సంస్థ ముందుకు వచ్చింది. ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్?లో సుమారు 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో జిసిసి పార్క్?ను అభివృద్ధి చేయడానికి ఆర్ ఎం జడ్ గ్రూప్ అంగీకరించింది. దావోస్?లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండా ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మిక్స్ డ్ యూజ్, డిజిటల్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూనే, విశాఖపట్నాన్ని నెక్స్ట్ జెన్ మిక్స్డ్ యూజ్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా మార్చాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఆరచవతీతీచంజడ్ ఈ పెట్టుబడులు పెట్టనుంది. విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు లక్ష్య సామర్థ్యంతో హైపర్?స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్? ఏర్పాటుకు కూడా ఆర్ఎంజడ్ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దీనికి విశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుండి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్ కు మద్దతు ఇస్తుంది. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్? కు ప్రాధాన్యత ఇస్తుంది. ఇదిలావుండగా రాయలసీమలో టేకులోడు వద్ద ఆర్ ఎం జడ్ గ్రూప్ సుమారు 1,000 ఎకరాలలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్?ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించింది. ఈ ప్రాంతంలో పారిశ్రామిక తయారీ, గిడ్డంగులు, లాజిస్టిక్స్ కార్యకలాపాలను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్టులన్నింటిపై కలిపి రాబోయే ఐదేళ్లలో ఆర్ఎంజడ్ సంస్థ సుమారు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టనుంది. దీని ద్వారా ఐటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రంగాలలో సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంది. సింగిల్ విండో విధానం ద్వారా కాలపరిమితులతో కూడిన అనుమతులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ఏపీ ప్రభుత్వం తమ కమిట్ మెంట్ ను మరోసారి స్పష్టంచేసింది. ఏపీ ప్రభుత్వం అనుసరిసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి.

# "క్షేత్ర పశు వైద్యులకు యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై శిక్షణ"



రాజేంద్ర నగర్,జనవరి 20(నేటి శుభోదయ):పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం,సద్గురు ఫౌండేషన్,జెనెక్స్ అనిమల్ హెల్త్ మరియు ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వారి సహకారంతో క్షేత్రస్థాయి పశు వైద్యులకు ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పై రెండు రోజుల(20-21) శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన అనంతరం జాతీయ గేయం ఆలకించడం ద్వారా ప్రారంభమైనది.ఈ కార్యక్రమాన్ని గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ ఎం. జ్ఞాన ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.తన ప్రారంభప్రసంగంలో ఉపకులపతి యాంటీబయోటిక్ నిరోధకత మీద,సూక్ష్మజీవులు తమలో తాము మార్పులు చేసుకోవడం ద్వారా మందులకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని పెంచుకోవడం పట్ల,మోతాదుకు మించి అవసరం లేనప్పుడు కూడా ఆంటీ బయోటిక్స్ ని విచక్షణారహితంగా వినియోగించడం వలన సూక్ష్మజీవులలో వ్యాధిని ఎదిరించే నిరోధకత పెరగడం వలన చికిత్స కష్టతరంగా మారి రైతుకు తీరని నష్టాన్ని కలగజేయును అని తెలియపరిచారు.యూనివర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం. కిషన్ కుమార్ ప్రసంగిస్తూ జంతువుల వైద్య చికిత్సలో యాంటీబయోటిక్స్ ను బాధ్యతాయుతంగా ఉపయోగించడం ఎంతో కీలకమని అంటి మైక్రోబియన్ రెసిస్టెన్స్ అనేది పశువుల ఆరోగ్యం మీద మాత్రమే కాకుండా మానవ ఆరోగ్యం,పర్యావరణంపై కూడా తీవ్ర ప్రభావం చూపే ప్రపంచ వ్యాప్త సమస్యగా మారుతుందని తెలిపారు.క్షేత్రస్థాయిలో పనిచేసే పశు వైద్యులు శాస్త్రీయంగా సరియైన చికిత్స విధానాలను అవలంబించడం ద్వారా ఆంటీ మైక్రోబియన్ రెసిస్టెన్స్ నియంత్రణలో కీలకపాత్ర పోషించగలరని ఆయన పేర్కొన్నారు.అనంతరం కళాశాల అసోసియేట్ డీన్ డి. మాధురి మాట్లాడుతూ..ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు క్షేత్ర పశు వైద్యుల నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు తాజా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో సహకరిస్తాయని పేర్కొన్నారు.యాంటీబయోటిక్ వినియోగంలో మోతాదు,కాలవ్యవధి,సరైన నిర్ధారణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎల్.గోపాల మాట్లాడుతూ..ఈ శిక్షణ కార్యక్రమంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కి కారణాలు దాని ప్రభావాలు,బాధ్యతాయుత యాంటీబయోటిక్ వినియోగం, ప్రివెంటివ్ మేనేజ్మెంట్ పద్ధతులు, క్షేత్రస్థాయిలో అనుసరించవలసిన ఉత్తమ చికిత్స విధానాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా క్షేత్ర పశు వైద్యులు మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో సేవలందించగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో విస్తరణ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. సత్యనారాయణ, ఇతర అధ్యాపకులు డాక్టర్ ఎం.సోనాలి,డాక్టర్ పి.కళ్యాణి,డాక్టర్ కె.కవిత కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ముగింపులో డాక్టర్ జి. విశ్వేశ్వర్ కుమార్ వందన సమర్పణ చేశారు.ఈ సందర్భంగా ఆయన గౌరవ ఉపకులపతికి,అధ్యాపకులకు, నిర్వాహకులకి మరియు కార్యక్రమంలో పాల్గొన్న క్షేత్ర పశు వైద్యులకి కృతజ్ఞతలు తెలిపారు.


# గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి: -తోట నరసింహం

**కార్యకర్తలు తోనే పార్టీ ముందుకు -**

**గ్రామ స్థాయి లో 78 పదువులు -**



నేటిశుభోదయ-గోకవరం: మండల కేంద్రమైన గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఎస్. వి. ఆర్ కల్యాణ మండపం ప్రాంగణం లో వైస్సార్ సీపీ పార్టీ కార్యకర్తలు తో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ ఎం పీ,జగ్గంపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తోట నరసింహం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కాకినాడ జిల్లా వైస్సార్ సీపీ తూర్పు కాపు వర్గం నుండి జిల్లా అధ్యక్షులు గా సీనియర్ నాయకుడు సుంకర వెంకట రమణ నీ నియమించినట్లు, వారికి శుభాకాంక్షలు



తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తతో నేనుంటా అంటూ నియోజకవర్గ స్థాయిలో ప్రతి మండలంలో కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఇటీవల కాలం లో నిర్వహించినట్లు,మన నాయకుడు మన ప్రభుత్వంలో 32 లక్షలు ఇల్లు కట్టించి, 75 కోట్ల రూపాయలు విలువ చేసే ఇండ్ల స్థలాలు కేటాయించారన్నారు. అంతేకాకుండా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి లలో వర్గాలు వారీగా కార్యవర్గాలు ఏర్పాటు చేస్తున్నట్లు, గ్రామ కమిటీ లను మన నాయకుడు ప్రతిష్మాకంగా తీసుకున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రతి కార్యకర్తకు పార్టీలో పదవులు ఉంటాయని, అదేవిధంగా ఉత్సాహంగా ఉన్న కార్యకర్తలను మంచి గుర్తింపు ఇచ్చే పార్టీ మన పార్టీనే అని కార్యకర్తలకు గుర్తు చేసారు. ఒక్కొక్క గ్రామంలో మొత్తం 78 పదవులు ఉంటాయని, పార్టీ గుర్తింపు పదవిని ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తింపు కార్డునీ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉభయ గోదావరి జిల్లా ల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ మాట్లాడుతూ జగన్ 2.0 లో భాగంగా కార్యకర్తలతోనే జగన్ అని మరో సారి కార్యకర్తలతో తెలిపి, అదే విధంగా ఏ కార్యకర్తకైనా ఆపద వస్తే నేను ముందుంటానాని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రానున్న ఎన్నికలలో మరొక సారి మన నాయకుడు జగన్ నీ ముఖ్యమంత్రిగాను, చేయాలనీ,అదే విధంగా నియోజకవర్గం లో తోట నరసింహంనీ ఎం ఎల్ ఏ గా చేసుకోవాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వై సి పీ నాయకులు దాసరి చిన్నబాబు, సుంకర వీర బాబు, గుల్లా ఏడు కొండలు, సమ్మిట నాని, నరాలశెట్టి నరసయ్య, అక్షంతల రాజా, తోలేటి రామ్



ప్రసాద్,అంబటి అబ్రహం, కర్రీ సూరారెడ్డి, బులా అబ్బులు, కండెల్లి పెద్ది రాజు, బద్దిరెడ్డి అప్పన్న దొర, బద్దిరెడ్డి రెడ్డియ్య, బడిరెడ్డి నాగ వెంకటేశ్వరరావు, గోకాడ చిట్టి బాబు, కొల్లాటి రామకృష్ణ, నున్నం రాంబాబు, బీజ్జి రాజు,బాడితబోయిన చిన్న,దంగెటి వెంకట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తున్నాం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరనుందని మేయర్ పీఠం బిఆర్ఎస్ ప్రభుత్వం కైవసం చేసుకుంటుందని అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు.నిజామాబాద్ అర్బన్ లో ఎక్కడ లేని విధంగా సెంటర్ మీడియన్లు ఏర్పాటు చేసి మధ్యలో చెట్లు నాటి ఎంతో సుందరంగా చేసిన ఘనత బిఆర్ఎస్ కే చెందుతుంది.మినీ ట్యాంక్ బండ్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ హైదరాబాద్ తర్వాత అంతటి అభివృద్ధి నిజామాబాద్ లోచేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది.తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిజామాబాద్ని ఉంచడంలో ఎంతో కృషి చేశాను.పది సంవత్సరాల కాలంలో 70 ఏళ్ల చరిత్రని తిరగరాసి చూపించాను.అందులో మోడ్రన్ స్మశాన వాటికలు,అన్ని కులాలకు కళ్యాణ మండపాలు,సెంటర్ లైటింగ్,ప్రతి డివిజన్లో సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరిగింది.జిల్లాలో కళాభారతి నిర్మాణం పనులు చేపట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే దాన్ని ఆపినా ఘనత మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వందే.ఎన్నో సంవత్సరాల సమస్య రైల్వే కమాన్ బ్రిడ్జి వద్ద నీళ్లు నిలిచి ఇబ్బందులు ఎదుర్కొనే సమస్యను పూర్తిగా లేకుండా చేయడం జరిగింది.ఖలీల్వాడిలోని మార్కెట్ నిర్మాణం,హైమది బజార్,నూతన మున్సిపల్ భవనం కట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే.నిజామాబాద్ జిల్లాలో ఏ ప్రభుత్వం చేయనిది బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది.అందులో నూతన కలెక్టరేట్ కట్టింది మనమే,దాని పక్కనే ఉన్న ఐటీ హబ్ కట్టింది మనమే,గిరిరాజ్ కాలేజీలో నూతన భవనాన్ని నిర్మించింది మనమే.అభివృద్ధికి మారుపేరే బిగాల గణేష్ గా మిస్టర్ డెవలప్మెంట్ అని పేరు తెచ్చుకున్న ఘనత..బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపించుకుంటున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారు.బిఆరచవతీతీచస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వివరాలను ప్రజలకు తెలియజేయాలి. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ఇప్పటివరకు ఎన్ని అభివృద్ధి పనులు చేశారని నిలదీయండి.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపించమని అడగండి.ప్రతి డివిజన్లో 5000 ఓట్లు ఉంటాయి అందులో 3000 నుంచి 3,500 వరకు పోల్ అవుతాయి.ప్రతి డివిజన్లో అత్యధిక ఓట్లు బిఆర్ఎస్ వే..కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిందని చెప్పుకునేందుకు ఏమీ లేదు కానీ బిఆర్ఎస్ పార్టీ మాత్రం చాలా ఉన్నాయి.బిఆరచవతీతీచస్ పార్టీలోనే నిజమైన నికాసైన నాయకులు ఉన్నారు.అందుకే ఇతర పార్టీలు బిఆర్ఎస్ కార్యకర్తలపై కన్నేశారు.మున్సిపల్ ఎన్నికలు ఖరారు అయినట్లే ప్రభుత్వం లేకపోయినా టికెట్ల కోసం ఎంతోమంది ఆశవాహులు ఉన్నారు.ఎవరెవరికి ఇయ్యాలని ఆలోచించే పరిస్థితి ఏర్పడింది.నిజామాబాద్ నగరంలో ఈసారి గులాబీ జెండా ఎగరనుందని.కావున ప్రతి ఒక్కరు కష్టపడి గెలిపించుకునే అవసరం ఉంది.భారతదేశంలో తెలంగాణని నెంబర్ వన్ స్థానంలో ఉంచిన ఘనత కేసీఆర్ ది.






### రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ

భారతదేశంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానానికి తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అయితే నిజామాబాదుని తెలంగాణలో నెంబర్వన్ స్థానంలో ఉంచిన ఘనత బిగల గణేష్ గుప్తకి దక్కుతుంది.నిజామాబాదులోచాలా అభివృద్ధి జరిగింది.ప్రధానంగా రోడ్లు,సెంటర్ మీడియన్,మధ్యలో చెట్లు,నూతన మున్సిపల్ భవనం,నూతన కలెక్టరేట్,మోడ్రన్ స్మశాన వాటికలు ఎన్నో నిర్మించడం జరిగింది.హైదరాబాద్ తరహాలో అండర్ గ్రౌండ్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం గణేష్ గుప్తకే సాధ్యమైంది. మున్సిపల్ కార్పొరేషన్ లో బీఆరచవతీతీచస్ జెండా ఎగురవేస్తాము అని అన్నారు. నిజామాబాద్ బీఆరచవతీతీచస్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ శాసనసభ్యులు ఆశన్న గారి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నప్పుడు 10 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని అభివృద్ధి జరిగింది.అందులో నిజామాబాదులో మిస్టర్ డెవలప్మెంట్ అనే విధంగా చాలా సుందరీ కారణంగా ఉంది.ఎటు చూసినా పచ్చదనం సెంట్రల్ లైటింగ్ లతో కలకలలాడుతుంది.ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో చేసింది ఏమీ లేదు.బిగల గణేష్ గుప్తా చేసిన అభివృద్ధి తప్ప బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు చెప్పుకునేందుకు అభివృద్ధి అనేది లేదు.పది సంవత్సరాల కాలంలోనే అభివృద్ధి జరిగింది అన్నారు.

### నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే,మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ

నిజామాబాద్ నగరంలో 10 సంవత్సరాల కాలంలో బిఆరచవతీతీచస్ ప్రభుత్వం ఉన్నప్పుడే అభివృద్ధి జరిగింది.పట్టు వదలని విక్రమార్కుడిలా గణేష్ గుప్తా అండర్ గ్రౌండ్ పనులు పూర్తి చేశారు.మినీ ట్యాంక్ బండ్,మార్కెట్ల నిర్మాణాలు,కళాభారతి నిర్మాణాలు చేపట్టడం జరిగింది.ఇప్పటికీ అదే అభివృద్ధి కనబడుతుంది తప్ప ఈ రెండు సంవత్సరాల కాలంలో బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి లేదు ఉంటే చూపించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్,నగర మాజీ మేయర్ దండు నీతుకిరణ్,పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,సత్య ప్రకాష్,సుజిత్ సింగ్ ఠాకూర్,నవీద్ ఇక్బాల్,ఇమ్రాన్,శేహజాద్, మతీన్,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేడియల్ రింగ్ రోడ్డుతో నష్టపోయే రైతులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండ

## శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.



రేడియల్ రింగ్ రోడ్డుతో నష్టపోయే రైతులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..రేడియల్ రింగ్ రోడ్డుకు



సంబంధించి భూములు కోల్పోయి నష్టపోతున్న రైతులకు ప్రతి ఎకరాకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల సమస్యలను వివరించి, సమగ్ర పరిష్కారం సాధిస్తామని తెలిపారు.నిన్న నిర్వహించిన అఖిలపక్ష ధర్నాలో ఇతర రాజకీయ పార్టీలను ఆహ్వానించకుండా కేవలం బిఆర్?ఎస్ (బీఆర్?ఎస్) నాయకులే పాల్గొని రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు.గత పది సంవత్సరాల పాలనలో టీఆర్?ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమంపై నిజమైన శ్రద్ధ చూపలేదని,రైతులను ఆదుకున్న దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు.బిఆర్?ఎస్ నాయకులు ఎన్ని ధర్నాలు నిర్వహించినా ప్రజలను,రైతులను మభ్యపెట్టే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చౌదరిగూడ గ్రామ సర్పంచ్ లక్ష్మి లింగామయ్య,కాంగ్రెస్ పార్టీ నర్కుడ,చౌదరిగూడ గ్రామ అధ్యక్షులు చౌట శేఖర్,దేవేందర్,మాజీ ఎంపీటీసీ తొంట అశోక్,చందనవెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య,లింగ నవీన్,గూడెపు లక్ష్మణ్,కె.గణేష్,మోహన్ రావు,పార్టీ సీనియర్ నాయకులు నీరటి శేఖర్,నీరటి కృష్ణ,టి.కుమార్ గౌడ్,గుండాల విశ్వనాథ్,జాఫర్ బాయి,పర్వతం ప్రభు,నీరటి జంగయ్య,పర్వతం మల్లేష్,ఎం.ఏ.అజీజ్,పర్వతం టిల్లు,గడ్డం సందీప్,జగదీష్,కుమార్ తదితరులు హాజరయ్యారు.

## సాల్మన్ రాజు హత్య కి నిరసనగా విస్సన్నపేటలో

# వైసీపీ నాయకుల నిరసన

### శిరసాని ప్రకాష్ ఆధ్వర్యంలో క్రొవ్వత్తులతో నిరసన(వైసీపీ జిల్లా నాయకులు)



విస్సన్నపేట:నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): వైసీపీ జిల్లా నాయకులు మరియు లీగల్ సెల్ సభ్యులు శిరసాని ప్రకాష్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా గుంటూరు దగ్గర పిన్నెల్లి గ్రామంలో వైసీపీ దళిత నాయకుడు మందా సాల్మన్ రాజు హత్యకు నిరసనగా అంబేత్కర్ కూడలిలో వైసీపీ నాయకులు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శిరసాని ప్రకాష్ మాట్లాడుతూ సాల్మాన్ హత్యపై ప్రభుత్వం విచారణ జరిపి చట్టప్రకారం నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని లేని పక్షంలో హ్యూమన్ రైట్స్ ని ఆశ్రయిస్తామని సల్మాన్ మరణం ముమ్మాటికీ హత్యే అని ఖండించారు ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్,సుధారాణి,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లోకేశ్వరరెడ్డి,జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్, అధికార ప్రతినిధి,ముంగా జయరాజు, మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు,పట్టణ పార్టీ అధ్యక్షులు నెక్కలపు కుటుంబరావు,ఎంపీపీ గద్దల మల్లయ్య,ఎన్టీఆర్ జిల్లా యూత్ సెక్రటరీ చింతల ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీ కోపల్లి జైకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లెపాం లక్ష్మయ్య, మైనార్టీ నాయకులు దస్తగిరి,బీసీ సంఘ నాయకుడు లకుం పవన్,ఎస్టి నాయకులు ఖల్నాయక్,దళిత నాయకులు గొర్రె లాజర్,కోపూరి తిరుపతిరావు,వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్,తాతకుంట్ల ఎంపిటిసి మేడా తిరుపతిరావు,తాతకుంట్ల గ్రామ వైస్ ప్రసిడెంట్ మేడా మల్లయ్య,దళిత బహుజన నాయకుడు బడుగు భాస్కరరావు,విశ్రాంత ఉపాధ్యాయులు వీర్ల కిషోర్,వైఎసచవతీతీచర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## కాచారంలో ఘనంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా : 20 జనవరి 2026 : నేటి శుభోదయ: యాదాద్రి భువనగిరి జిల్లా : ఆలేరు సమీప కాచారం గ్రామంలోని శ్రీ వాసవి రేణుక బసవ లింగేశ్వర దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో జరుగు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కూడా సారే , చీరే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో ఉన్న నాగ దేవత పుట్ట ముందర ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించి విజేతలైన వారికి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. మాఘమాసం తొలి మంగళవారం సందర్భంగా వచ్చిన భక్తులకు పద్మశాలి సంఘం నాయకుల సహకారంతో చీరల పంపిణీ నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో వైశ్య నాయకులు బిజ్జాల విశ్వనాథం నిర్మల దంపతులతో పాటు దుబ్బాక మాజీ ఎంపీటీసీ ఏ మల్లేశ్వరి, వెంకన్న గౌడ్, గణేష్ గౌడ్, రాజేందర్, సంధ్యారాణి, దుంపలపల్లి వాస్తవ్యులు, ఆలేరు పట్టణం క్రాంతి నగర్ కాలనీ కు చెందిన మాధవి, సిహెచ్ బేధి, భాగ్య, గణపురం మణెమ్మ, అనిత, లింగమ్మ, బొమ్మ పద్మ, పొట్టి పెల్లి పద్మ, జిల్లా జయమ్మ, చిరు లక్ష్మి, కూల జ్యోతి, కూల లక్ష్మి, కూల మంగమ్మ, కోళ్ల ప్రమేల, దాసి పద్మ, బేతి పద్మ, ఎలగందుల పూజ, ఎక్స్ సర్పంచ్ బాబుపేట్, చిరు, పవన్, సిహెచ్ నరేందర్, వసూలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## మడికి మైనర్ బాబుని పరామర్శించిన తోట



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం తంటికొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన వైఎస్ ఎంపీపీ మడికి మైనరబాబుని జగ్గంపేట నియోజకవర్గం వైఎసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి, మరియు మాజీ



పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం,ఉభయ గోదావరి జిల్లాల వైస్సార్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీలు పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ విభాగం జనరల్ సెక్రెటరీ దాసరి చినబాబు, సీనియర్ వైసీపీ నాయకులు సుంకర రమణ,జిల్లా వైస్సార్ సీపీ టి.యూ.సి యూ ఉపాధ్యక్షులు నరాలశెట్టి నరసయ్య, సమ్మెట మోహన్,జిల్లా వైస్సార్ సీపీ ఆర్.టి.ఐ విభాగం సెక్రటరీ నున్నం రాంబాబు. బడిరెడ్డి రాంబాబు, బడిరెడ్డి ఆప్పన్న దొర, బడిరెడ్డి నాగ వెంకటేశ్వరరావు,జాలెం రాము,కె రాజశేఖర్,అరుణ్ తదితరులు ఉన్నారు.


## పి డి ఎస్ యు 23వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: జనవరి 23,24,25 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరగనున్న పి డి ఎస్ యు 23వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండీ.నసీర్,ఆర్.వినోద్ కుమార్ లు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం సంక్షోభంలో ఉందని,ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేవనీ,సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ,ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావట్లేదని,ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం కోసం ఒక్కో విద్యార్థి పై వెచ్చించే డైట్ చార్జీలు సరిపోవట్లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పాఠశాల విద్యను గాడిలో పెట్టేందుకు ఎంఈఓ,డీఈవో,డిప్యూటీ డిఇఓ రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి తగు చొరవ చూపాలన్నారు.23వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించనున్నట్లు,పలు తీర్మానాలు చేసి ఆయా సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు.23వ తేదీన వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన,బహిరంగ సభ ఉంటుందనీ విద్యార్థులు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నగర సహాయ కార్యదర్శి సృజన్,కళాశాల నాయకులు కిరణ్,ధీరజ్,రఘు,అతిఫ్,ముదసీర్,సౌమ్య,రమ్య,సాయి ప్రియ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన భూమికి సుప్రీం కోర్టు తీర్పు వర్తించదు

## - మీడియా అకాడమీ చైర్మన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం ప్రత్యేక జీవో, క్యాబినెట్ ఆమోదంతో కేటాయించిన 23.02 ఎకరాల భూమికి సుప్రీంకోర్టు తీర్పు వర్తించదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమర్పించిన వినతిపత్రానికి స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని స్థానిక ఎస్.ఆర్. గార్డెన్?లో జర్నలిస్టుల బృందాన్ని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య స్థానిక మంత్రుల స్థాయిలోనే పరిష్కారమయ్యే అంశమని, ఇందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు విలాసం కాదని, జీవన భద్రతకు సంబంధించిన మౌలిక అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, 23.02 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు వర్తిస్తుందన్న అయోమయం మీడియా అకాడమీ చైర్మన్ వ్యాఖ్యలతో పూర్తిగా తొలగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాలయాపన లేకుండా భూమిని జర్నలిస్టులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు ఉపేందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కుంభం రవి కుమార్ , పట్టణ అధ్యక్షులు గేంటెల కుమార్, కార్యదర్శి నాయిని స్వాతి, ఎలెక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, సభ్యులు చిన్నంశెట్టి రాంబాబు, కరాటే వేణు, కొండలరావు, జగదీష్, మధు, కందరబోయిన నాగకృష్ణ, శ్రీధర్, సొందుమియా, కిరణ్, పొదిలపు సంతోష్ కుమార్, రాకేష్, వేములకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కావడిగుండ్ల ప్రాంతం లో పెద్దపులి సంచారం

### పాపికొండల ప్రాంతం నుంచి వచ్చినట్లుగా అనుమానం

### ఆందోళనలో గిరిజన గ్రామాల ప్రజలు



అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: అశ్వారావుపేట మండలంలోని కావడిగుండ్ల అటవీప్రాంతంలో పెద్ద పులి సంచారం కలకలం రేపింది పెద్ద పులి దాడిలో రెండు ఆవులు చనిపోవటంతో సమీప గ్రామాల గిరిజనులు ఒక్కసారి గా ఆందోళనకు గురయ్యారు. అటవీశాఖ అధికారులు కూడా పెద్ద పులి జాడలను గుర్తుంచి అదికారికంగా ప్రకటించటంతో మరింత ఆందోళన వ్యక్తమవుతుంది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే మండలంలోని కావిడగుండ్ల గ్రామానికి చెందిన సోడెం నాగేశ్వరరావు అనే వ్యక్తి తన పశువులను తన జామాయిల్ తోటలో ఉంచారు. పగలంతా మేతకు వెళ్లిన ఆవులు సాయంత్రానికి తోటలోకి చేరతాయి. రోజువారిలాగే సోమవారం రాత్రి కూడా పశువులు అక్కడే ఉండగా మంగళవారం నాగేశ్వరరావు పశువులను మేతకు తోలుకెళ్లేందుకు జామాయిల్ తోట వద్దకు వెళ్లాడు. అక్కడ ఒక అవు చనిపోయి ఉండటం, మెడ కొరికి ఉండ టం, మరో గిత్త దూడ సుమారు 100 మీటర్ల దూరంలో వాగు వద్ద ముక్కలు ముక్కలుగా పడి ఉండటంతో పశువుల మందపై పెద్ద పులి దాడిచేసినట్లుగా అనుమానించి ఆందోళన చెందాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించాడు. గ్రామస్తులు వచ్చి చూడుగా పెద్ద పులి అడుగులు కనిపించటంతో పులి దాడిచేసినట్లుగా అనుమానించి ఆటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. రేంజర్ మురళీ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటన ప్రాంతానికి వెళ్లి పులి సంచార జాడలను గుర్తించారు. పశువులపై దాడిచేసింది పులిగా నిర్ధారించారు. పులి సంచారం నేపథ్యంలో గిరిజనులు జాగ్రత్తగా ఉండాలని రేంజర్ మురళీ సూచించారు.

### పాపికొండల ప్రాంతం నుంచి

చాలా అరుదుగా కనిపించే పెద్ద పులి ఆంధ్రాలోని పాపికొండల ప్రాంతంలో గల నేషనల్ పార్క్ నుంచి తెలంగాణాలోకి వచ్చినట్టుగా అటవీశాఖ అధికారులు అభిప్రాయపడ్డారు. అరుదుగా కనిపించే పెద్ద పులి వలన ఎటువంటి నష్టం జరగదని ప్రజలకు తగిన సూచనలు చేశామని రేంజర్ మురళీ తెలిపారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలో బోర్ వేయించిన ఎన్ సీ సంతోష్



గజ్వేల్ నియోజకవర్గం 20 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి పోచమ్మ ఆలయం వద్ద, మంగళవారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ సొంత నిధులతో బోర్ వేయించగా, పుష్కలంగా నీరు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఎన్.సి సంతోష్ మాట్లాడుతూ, ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల కోరిక మేరకు పోచమ్మ దేవాలయం వద్ద బోర్ వేయించడం జరిగిందని రాబోయే కాలంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా పోటీ చేయడం జరుగుతుందని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# ప్రైవేటు ట్రావెల్ బస్ బోల్తా

### 13 మందికి గాయాలు - తప్పిన బారీ ప్రమాదం



అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: అశ్వారావుపేట సత్తుపల్లి ప్రధాన రహదారిపై గట్టుగూడెం గ్రామ సమీపంలో మంగళవారం తెల్లవారు జామున అదుపు తప్పి కే.వి.ఆర్ ట్రావెల్స్ కు చెందిన స్లీపర్ బస్సు బోల్తా పడగా 13 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. ఈఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజమండ్రి నుండి హైదరాబాదుకు 46 మంది ప్రయాణికులతో కె వీఆర్ ట్రావెల్స్ చెందిన స్లీవర్ బస్సు బయలుదేరింది. ఆర్థరాత్రి దాటిన తరువాత గట్టుగూడెం గ్రామ సమీపంలో మూల మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది.ప్రయాణీకులు కొందరు 108 కాల్ సెంటర్ కు సమాచారం అందించటంతో హుటాహుటిన ప్రోగామ్ మేనేజర్ జనరుద్దీన్ స్పందించి సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి మండలాలకు చెందిన 108 అంబులెన్స్ లను అప్రమత్తం చేసారు. ఘటునా స్థలానికి చేరుకున్న అయిలెన్స్ లు క్షతగాత్రులను దమ్మపేట ప్రభుత్వవైద్యశాలకు తరిలించారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ కాళ్ల శ్యాంప్రసాదు, క్లీనర్ కాసాని తో పాటు మొత్తం 13 మంది గాయపడ్డారు. 11మందికి స్వల్పంగా గాయపడగా మరో ఇద్దరిని మెరుగైన వైద్య కోసం సత్తుపల్లి విద్యశాలకు తరిలించారు. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న దమ్మపేట ఎసచవతీతీచ సాయికిషోర్ రెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చెరుకొని వెంటనే సయహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణీకులు గాడ నిద్రలో ఉన్నారు. అర్ధరాత్రి బస్సు ప్రమాదం జరగటం తో కొందరు అద్దాలు పగులకొట్టుకొని బయటకు వచ్చి 108కు సమా వారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని మోటర్ వెహికల్ అదికారులు పరిశీలించారు. బస్సు లో ఉన్న మిగిలిన ప్రయాణికులను ప్రత్యామ్నాయ బస్సు లు ఏర్పాటు చేసి పంపించారు.

# శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు



నేటి, శుభోదయ ::: వైరా వాసవి కళ్యాణ మండపంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బుధవారం వాసవి మాత. ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం పూజలు అభిషేకం నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. వాసవి మాత అమ్మవారిని ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు వాసవిఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆర్యవైశ్య సంఘం ప్రథమ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు మాట్లాడుతూ త్యాగం ధర్మం సత్యం అనే మూడింటిని జీవనంగా మలుచుకున్న దివ్య మూర్తి శ్రీ వాసవి మాత అని ఆర్యవైశ్య సమాజ గౌరవాన్ని ఆత్మ గౌరవాన్ని రక్షించేందుకు తన ప్రాణాన్ని నేర్పించిన మహా త్యాగశీలి వాసవి మాత అని వారన్నారు ధర్మం కోసం నిలబడి అన్యాయానికి తలవంచకూడదని వ్యక్తిగత లాభం కన్నా సమాజ మంగళం ముఖ్యమని ఈ పవిత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఆర్యవైశ్యుడు నిజాయితీని తన వ్యాపార ధర్మంగా సేవ





భావాన్ని తన సామాజిక బాధ్యతగా ఐక్యతను తన శక్తిగా మార్చుకోవాలని వారు సూచించారు వాసవి మాత త్యాగం మనందరికీ ఆదర్శమని ఆమె ఆశయం మనకు మార్గదర్శకం అని వాసవి మాత ఆశీస్సులతో ఆర్యవైశ్య సమాజం సత్యం ధర్మం సమృద్ధి మార్గంలో ముందుకు సాగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు మిట్టపల్లి వెంకటరమణ వాసవి క్లబ్ డైమండ్ నూతన అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల ప్రసాదరావు గజ్జల కృష్ణమూర్తి కొల్లా రాంబాబు ఆర్యవైశ్య సంఘ మండల మహిళా సభ్యులు వాసవి వనిత క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ నియమితులైన సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షులుగా యువ నాయకులు నితిన్ నబిన్ నియమితులైన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని,ఇందూర్ జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ముఖ్య అతిథులుగా ఇందూర్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి,ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.భారతీయ జనతా పార్టీ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం.కేవలం 45 ఏళ్ల వయసులోనే,అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించడం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది యువ కార్యకర్తలకు నూతనోత్సాహాన్ని నింపింది.ఎబివిపి విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం మొదలుపెట్టి,యువమోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శిగా,బీజేవైఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు.బీహార్?లో 5 సార్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా,ఆపై ఛత్తీస్?గఢ్ ఎన్నికల సహ-ఇన్?చార్జిగా వారు చూపిన పనితనం అద్భుతం.ముఖ్యంగా ఛత్తీస్?గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో వారి వ్యూహాత్మక నాయకత్వమే పార్టీకి ఘన విజయాన్ని అందించింది.క్షేత్రస్థాయిలో పార్టీని ఎలా బలోపేతం చేయాలో వారికి స్పష్టమైన అవగాహన ఉంది.దేశంలో ఒకవైపు వారసత్వ రాజకీయాలు,కుటుంబ పార్టీలు రాజ్యమేలుతున్న తరుణంలో..కేవలం పనితనం,చిత్తశుద్ధి ప్రామాణికంగా ఒక సామాన్య కార్యకర్తను జాతీయ అధ్యక్షుడిని చేయడం ఒక్క బిజెపికి మాత్రమే సాధ్యం.కాంగ్రెస్ సహా ఇతర ప్రాంతీయ పార్టీలలో అధ్యక్ష పదవి కావాలంటే ఆ కుటుంబంలో పుట్టాలి.భారతీయ జనతా పార్టీలో మాత్రం..పార్టీ జెండాను భుజాన మోసిన సామాన్య కార్యకర్త కూడా,పార్టీ పగ్గాలు చేపట్టే స్థాయికి ఎదగగలడని నితిన్ నబిన్ నియామకం మరోసారి నిరూపించింది.ప్రధాని నరేంద్ర మోదీ 'వికాసిత్ భారత్' కలను సాకారం చేయడంలో నితిన్ నబిన్ యువ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుంది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి,పొతన్ కార్ లక్ష్మీనారాయణ,నాగోల్ల లక్ష్మి నారాయణ,న్యాలం రాజు,బద్దం కిషన్,ఇప్పాకాయల కిషోర్,గడ్డంరాజు,ఆనంద్ రావు,తరుణ్ వేణు,కోడూర్ నాగరాజు,మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమక్షంలో రేణు రెడ్డి జన్మదిన వేడుకలు

### గట్టు ఇప్పలపల్లి గ్రామ 12వ వార్డ్ సభ్యులు గాదె రేణు రెడ్డి



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామ 12వ వార్డ్ మెంబర్ గాదె రేణు రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్మదిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కటింగ్ చేసి శాల్వాతో ఘనంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి,మట్ట అంజయ్య,సొప్పరి శీను,జక్కుల మల్లేష్,5వ వార్డ్ మెంబర్ కోల శీను,మాజీ వార్డ్ మెంబర్ నరేందర్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ ఏదుల మహేష్,భరత్ రెడ్డి,జాంగిర్,వరుణ్ రాజ్,మహేష్, పవన్ వాల్మీకి,చింటూ,దుబ్బ అంజి,రైమద్,రాజు,రామ్ రెడ్డి, అంజన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు...



## నిజామాబాద్ జిల్లాలో స్కూల్,కాలేజీ యువ బాలురకు లింగ సమానత్వంపై శిక్షణా కార్యక్రమం






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా మహిళా అభివృద్ధి శాఖ కేంద్రం ఆధ్వర్యంలో "బేటీ బచావో -- బేటీ పఢావో" కార్యక్రమం భాగంగా ధర్మపురి హిల్స్?లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్--2 స్కూల్ అండ్ కాలేజీలో స్కూల్,కాలేజీ స్థాయి యువ బాలురకు లింగ సమానత్వంపై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఏఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ,మహిళా సంక్షేమ శాఖ సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లింగ సమానత్వ నిపుణురాలు కవిత,ఆర్థిక సాక్షరత నిపుణురాలు పుష్ప "బేటీ బచావో -- బేటీ పఢావో" కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.లింగ వివక్ష నిర్మూలనకు యువత చురుకైన భాగస్వామ్యం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.ఏఆర్ ఎడ్యుకేషన్ ట్రైనర్ సరి పుష్ప సమాజంలో లింగ వివక్ష వల్ల కలిగే సమస్యలను ఉదాహరణలతో వివరించి,యువ బాలురలో లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.శిక్షణ కార్యక్రమంలో బాలురు--బాలికల మధ్య సమాన హక్కులు,పరస్పర గౌరవం,అవగాహన ప్రాముఖ్యతను వివరించారు.మహిళలు,బాలికలపై జరిగే వివక్ష,హింసను అరికట్టడంలో బాలుర పాత్ర కీలకమని స్పష్టం చేశారు.బాల్యవివాహాలు,పిల్లలపై దుర్వినియోగం వంటి సామాజిక సమస్యలపై చర్చించి,సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత బాధ్యతను గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపల్ సూర్యకాంత్ రెడ్డి అధ్యక్షత వహిస్తూ,ఈ శిక్షణ ద్వారా యువ బాలురలో సానుకూల దృక్పథం ఏర్పడి,లింగ సమానత్వం పాటించే సమాజ నిర్మాణంలో వారు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సూర్యకాంత్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్,నర్మల్--ఆదిలాబాద్ జిల్లా మాజీ ఆర్?ఎల్?సీ డాక్టర్ సయ్యద్ హామిద్,లెక్చరర్లు,డీహెచ్?డబ్ల్యూ సిబ్బంది,పుష్ప,కవిత,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరహత్ బేగం,తదితరులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23,24,25,తేదీలలో జరిగే బ్రహ్మోత్సవాలకు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ మరియు ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ కు గుడి కమిటీ సభ్యులు తుమ్మ నరసింహ,పురుషోత్తం,బండి పాండు,బ్యాగరి రాములు,తుమ్మ కృష్ణయ్య,తుమ్మ నరసింహ,నాగరాజు,కి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి,మల్లేష,పవన్ వాల్మీకి,తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండ పేట బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: ఊరుకొండ మండలం ఊరుకొండ పేట లో శ్రీశ్రీశ్రీపతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం అసంఖ్యాక భక్తజన సంద్రంలో నిర్వహించడం జరిగింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న తలకొండపల్లి మాజీ ఎంపీపీ సి ఎల్, శ్రీనివాస్ యాదవ్ మరియు వెల్జాల్ గ్రామ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ మాజీ సర్పంచులు వెంకయ్య యాదవ్, గుండ్రాతి లింగం గౌడ్,బిఆరచవతీతీచస్ నాయకులు నరేందర్ గౌడ్ మరియు మాధవాచారి శివ స్వాములు పాల్గొని దర్శించుకోవడం జరిగింది.

## మున్సిపల్ బరిలో డాక్టర్ కాపా చంద్రకళ

### సేవే పరమ వారిదిగా ఆమె సేవలు

### లయన్స్ క్లబ్బులో చురుకైన పాత్ర




నేటి శుభోదయ: డాక్టర్ కాప చంద్రకళ గత 20 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో వైరా మండలం మరియు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గైనకాలజీ విభాగంలో విశేష సేవలు అందిస్తూ ఖమ్మం జిల్లాలోని ప్రముఖ గైనకాలజీ నిపుణులు (చల్లని కాన్పుల తల్లి) గా మంచి పేరు సంపాదించారు. భర్త డాక్టర్ కాపా మురళీకృష్ణ అనెస్థిషియా వైద్యునిగా ఉంటూ సేవారంగంలో విశిష్టమైన పేరు సంపాదించారు. డాక్టర్ కాపా చంద్రకళ వైద్య వృత్తిలో ఫుల్ బిజీగా ఉంటూ కూడా సేవ రంగంలో భర్తకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి గా ఉన్నారు. వైరా లయన్స్ క్లబ్ సభ్యురాలుగా ఆమె ఉన్నారు ఉంటూచిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉంటూ ఉన్నత ర్యాంకులు సంపాదించి ఎంబిబిఎస్ ఎండిఓబిజి గ్రాడ్యుయేషన్ గవర్నమెంట్ కాలేజీ లో పూర్తి చేశారు. 2007వ సంవత్సరం నుండి వైరాలో ఆమె భర్త సహకారంతో మురళి కృష్ణ హాస్పిటల్ స్థాపించి కొన్నివేల తల్లుల కలలకు ఆనందానికి కారణమయ్యారు. వారు ప్రజలకు చేసిన సేవ ప్రతి ఇంట్లో ఏదో ఒక రూపంలో కనబడుతుంది అంటే అతిషయోక్తి కాదు.విద్యార్థులకు ఎడ్యుకేషన్ సపోర్ట్ మరియు మహిళలకు ఆర్థిక భరోసా (కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు) కొన్ని వేల మందికి కంటి చూపును ప్రసాదించడం గవర్నమెంట్ బడులల్లో మౌలిక వసతులు కల్పించడంలోనూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానన్న భరోసా కల్పించడంలోనూ వారికి పెట్టింది పేరు.వీరి పాప కూడా తల్లిదండ్రుల బాటలోనే వైద్య వృత్తిని స్వీకరించి త్వరలో గైనకాలజీ ఎండిపూర్తి చేస్తున్నారు. వైరా మున్సిపల్ బరిలో అవకాశం వస్తే నిలబడటానికి ఆమె సన్నద్ధమవుతున్నారు ఇటువంటి సేవ మూర్తి చంద్రకళకు రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది

## టి ఎన్ జి ఓ డైరీ ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 20 నేటి శుభోదయ: మంగళవారం ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ఢ టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన,టీఎన్జీవో జిల్లా కార్యాలయ స్వర్గీయ బి.స్వామినాథం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన టీఎన్జీవో డైరీ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్,ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ఢ టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేని ముఖ్య అతిథులుగా హాజరై,టీఎన్జీవో డైరీ-2026 ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ..డైరీ ఆవిష్కరించుకున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులకు, జిల్లా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ... ఉద్యోగులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయటలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని,అదే వరవడితో నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మరం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎసచవతీతీచం హుస్సేనీ మాట్లాడుతూ.... నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యవర్గ బృందాన్ని అభినందించి,శుభాకాంక్షలు తెలుపుతూ... త్వరలో టిఎన్జీవో 80 వసంతాల మహోత్సవ కార్యక్రమం ఎల్బీ స్టేడియం హైదరాబాద్ నందు అట్టహాసంగా నిర్వహించుకోబోతున్నామని,ఈ సమావేశానికి ప్రతి ప్రాథమిక సభ్యులు హాజరు కావాల్సిందిగా,ఉద్యోగుల హక్కుల సాధన కొరకు ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నప్పటికీ సమస్యల పరిష్కారం అనుకున్న రీతిలో జరగకపోవడం బాధాకరమని,దీనికిగాను త్వరలో టిఎన్జీవో ఆధ్వర్యంలో ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన కొరకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.దీనికి ప్రతి ఉద్యోగి సమయతశీ కావలసి ఉందన్నారు.తదనంతరం నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం,నీటిపారుదల శాఖ,ఐసిడిఎస్ శాఖ,ఉద్యోగ సంఘాల క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం ముఖ్య అతిథులను టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన ఘనంగా సన్మానించి,ఆత్మీయ జ్ఞాపికను అందజేసిన టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యవర్గ బృందం,ఇట్టి కార్యక్రమానికి వీరితో పాటు టీఎన్జీవో రాష్ట్ర సహధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం,రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చూరి సతీష్,వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు నరాల వెంకటరెడ్డి,పరమేశ్వర్, నాగరాజు,జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు,చిట్టి నారాయణరెడ్డి,జిల్లా కోశాధికారి దినేష్ బాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు సునీత,మంజుల,జాఫర్ హుస్సేన్,మాణిక్యం, శివకుమార్,ప్రకాష్, సునీల్,స్వామి,గురు చరణ్,విశాల్ మహిళా కార్యవర్గ సభ్యులు గీతారెడ్డి, మంగమ్మ, విజయలక్ష్మి, ఇందిర,శ్రీవేణి అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, జ్ఞానేశ్వర్ రెడ్డి,శశికాంత్ రెడ్డి,రాజశేఖర్, సృజన్ కుమార్,సూర్యప్రకాష్ మారుతి,శ్రీనివాస్, విశాల్, నాగేష్, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు,క్లాస్ ఫోర్ఢ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఉద్యోగులు,మహిళా ఉద్యోగ సోదరిమణులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైరా మున్సిపల్ చైర్ పర్సన్ బరిలో య డ్లపల్లి వనజ



నేటి శుభోదయ: వైరా మున్సిపల్ చైర్ పర్సన్ రేసులో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్లపల్లి వీరయ్య చౌదరి సతీమణి శ్రీమతి ఎడ్లపల్లి వనజ చైర్పర్సన్ బరిలో ఉన్నారు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా గా వనజ పని చేశారు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైనా నాయకత్వం లక్షణం కలిగిన వనజ గడచిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజయం కోసం ఆమె ఎంతో కృషి చేశారు కాంగ్రెస్ పార్టీలో ఆమెభర్తఅడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తమ వంతు పాత్ర వహించారు. మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో మధిర వైరా నియోజక వర్గాలో ఆమె పాల్గొన్నారు. మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ ప్రస్తుత జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కుటుంబానికి ఎంతో సన్నిహితంగాఉంటున్నారు. విద్యావంతురాలుఅయినవనజ సమస్యల పట్ల అవగాహనతోవ్యక్తి మున్సిపల్ బరిలో ఉంటే అభివృద్ధి మరింతగా ముందుకు సాగుతుందని పలువురు తెలుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ మల్లు భట్టి విక్రమార్క కుటుంబానికి దగ్గరగా ఉన్న వనజ రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## గోకవరం ఇరుకు వంతెన ట్రాఫిక్ సమస్య పై తహాశీల్దార్ కి వినతిపత్రం



నేటిశుభోదయ-గోకవరం. మండల కేంద్రమైనా గోకవరం థానా సెంటర్ వద్ద ఉన్న ఇరుకు వంతెన ట్రాఫిక్ సమస్య పై మంగళవారం గోకవరం తహాసీల్దార్ పి రామకృష్ణ కి జనసేన, బీజేపీ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వాహనాలు కొత్తపల్లి, రామన్నపాలెం,మీదుగా మల్లించుట, సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయుట వంటి పలు సూచనలుతో కూడిన వినతి పత్రం తహాశీల్దార్ కి ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## డెక్కన్ విజన్ పత్రిక వార్తా కథనాలు భేష్..

### - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.






ఖమ్మం.జనవరి 20.(నేటి శుభోదయ) : ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వ్యవహరించే మీడియా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదలకు అందే విధంగా జర్నలిస్టుల పాత్ర ఉండాలని ఆ దిశగా పత్రికల్లో కథనాలు రావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు.. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో డెక్కన్ విజన్ ఆంగ్లపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అర్హులైన నిరుపేదలకుఅండగా నిలిచేది తమ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పత్రికలు , మీడియా కృషి చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. మధిర నియోజకవర్గ వార్తలతో కలుపుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని తమ వార్త కథనాలతో డెక్కన్ విజన్ ఇంగ్లీష్ డైలీ దినపత్రికలో ప్రచురిస్తున్న ఎడిటర్ అమన్ ఖాన్ కు, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇంచార్జ్ షేక్ జానీపాషా కు శుభాకాంక్షలు తెలిపారు..ఈకార్యక్రమంలో డెక్కన్ విజన్ ఇంగ్లీష్ డైలీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నియోజకవర్గ రిపోర్టర్లు, ఉమెన్ క్రికెట్ సెక్రటరీ మహమ్మద్ మతిన్ ఆర్టీ ఏ డైరెక్టర్ వెంకన్న తదితరులున్నారు

## జేసీగా బాధ్యతలు స్వీకరించిన ఆదర్శ రాజేంద్రన్



**చిత్తూరు, జనవరి 20,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా ఆదర్శ్ రాజేంద్రన్ మంగళవారం కలెక్టరేట్ లోని జేసీ చాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. 2020 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన ఆదర్శ్ రాజేంద్రన్ స్వస్థలం కేరళ. ఈయన గతంలో నూజివీడు సబ్ కలెక్టర్ గా, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈవోగా గతంలో విధులు నిర్వర్తించారు. తాజాగా అన్నమయ్య జిల్లా నుంచి బదిలీపై జిల్లాకు వచ్చారు.**

## ఎవరికీ జవాబుదారీతనం లేదు : రాహుల్?

న్యూఢిల్లీ : మంగళవారం తెల్లవారుజామున గ్రేటర్? నోయిడా 150 ప్రాంతంలో మురుగు కాలువలో కారు పడి 27 ఏళ్ల యువరాజ్? మెహతా అనే వ్యక్తి మృతి చెందాడు. ఇతను సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఈ ఘటనపై జవాబుదారీతనం లేకపోవడంపై లోక్?సభ ప్రతిపక్షనేత రాహుల్? గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్?లోని యోగి ప్రభుత్వంపై ఆయన తీవ్రంగా విమర్శలు చేశారు. 'రోడ్లు, వంతెనలు, మంటలు, నీరు మనుషుల్ని చంపుతాయి. అవినీతి, ఉదాసీనత సైతం చంపేస్తుంది. భారత దేశ పట్టణాల పతనానికి డబ్బు, సాంకేతికత లేదా పరిష్కారాలు లేకపోవడం కారణం కాదు.. కేవలం జవాబుదారీతనం లేకపోవడం వల్లే జరుగుతుంది. టిఐఎన్?ఎ : దేర్? ఈజ్? నో అకౌంటబులిటీ' రాహుల్? ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని గౌతమ్? బుద్ధ నగర్? సబ్? డివిజనల్? మెజిస్ట్రేట్? సదర్? అశుతోష్? గుప్తా వెల్లడించారు. కుమారుడి మరణంపై యువరాజ్? తండ్రి రాజ్?కుమార్? మెహతా మీడియాతో మాట్లాడుతూ.. 'నా కొడుకు ప్రాణాల్ని రక్షించుకోవడానికి ఎంతో ప్రయత్నించాడు. అక్కడున్న ప్రజల్ని కాపాడమని కేకలు వేశాడు. కానీ అక్కడున్న జనం చూస్తూ ఉండిపోయారే తప్ప సహాయం చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. పైగా వీడియోలు తీసుకున్నారు. నా కొడుకు ప్రాణాల్ని కాపాడుకోవడానికి రెండు గంటలు కష్టపడ్డాడు. ఆ సమయంలో అక్కడున్న అధికారులు, సిబ్బంది నా కొడుకును కాపాడలేదు. వారి దగ్గర ఎవరూ డ్రైవర్లు లేరు. ఈ సంఘటన జరగడానికి పరిపాలన నిర్లక్ష్యమే కారణం' అని ఆయన అన్నారు.

## గవర్నర్ ప్రసంగంలో తప్పులను సరిచేసిన

### ముఖ్యమంత్రి విజయన్

తిరువనంతపురం : కేరళ అసెంబ్లీలో మంగళవారం అసాధారణ ఘటన చోటుచేసుకుంది. ఈ ఏడాదిలో మొదటి అసెంబ్లీ సమావేశాలనుద్దేశించి గవర్నర్? రాజేంద్ర విశ్వనాథ్? అర్లేకర్? ప్రసంగించారు. గవర్నర్? నిష్క్రమించిన తర్వాత విధాన ప్రసంగంలోని కొన్ని తప్పులను ముఖ్యమంత్రి విజయన్? సరిచేశారు. గవర్నర్?కి వీడ్కోలు పలికిన తర్వాత, విజయన్? అసెంబ్లీకి తిరిగివచ్చి, విధాన ప్రసంగంలో 12,15 మరియు 16 పేరాలకు గవర్నర్? మార్పులు చేశారని ప్రకటించారు. కొన్ని భాగాలను తొలగించినప్పటికీ.. గవర్నర్? వాటిని చేర్చారని విజయన్? పేర్కొన్నారు. రాష్ట్రమంత్రి మండలి ఆమోదించిన ప్రసంగం ప్రకారం.. పేరా 12లో ఈ విధంగా ప్రారంభమైంది. " సామాజిక మరియు సంస్థాగత విజయాలు ఉన్నప్పటికీ, ఆర్థిక సమాఖ్యవాద రాజ్యాంగ సూత్రాలను బలహీనపరిచే కేంద్ర ప్రభుత్వ వరుస ప్రతికూల చర్యల కారణంగా కేరళ తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది" అని ఉంది. "సామాజిక మరియు సంస్థాగత విజయాలు ఉన్నప్పటికీ, అడ్వాన్సుల కోత కారణంగా తలెత్తే తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని కేరళ ఎదుర్కొంటోంది" అని అర్లేకర్? తన ప్రసంగంలో మార్చి చదివారు. పేరా 15లో గవర్నర్? ఈవిభాగాన్ని తొలగించారు. "రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులు చాలాకాలంగా పెండింగ్?లో ఉన్నాయి. మాప్రభుత్వం ఈ అంశాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వీటిని రాజ్యాంగధర్మాసనానికి నివేదించారు". పేరా 16లో క్యాబినెట్? ఆమోదించిన విభాగం ఈ విధంగా ఉంది. "పన్ను వికేంద్రీకరణ మరియు ఫైనాన్స్? కమిషన్? గ్రాంట్లు రాష్ట్రాల రాజ్యాంగ హక్కులు. దాతృత్వ చర్యలు కాదు. ఈ విధిని నిర్వహిస్తున్న రాజ్యాంగ సంస్థలపై ఒత్తిడి సమాఖ్య సూత్రాలను దెబ్బతీస్తుంది". గవర్నర్? ఈ సెక్షన్? ముందుమాటను "నా ప్రభుత్వం భావిస్తుంది" అని చేర్చారని విజయన్? హైలెట్? చేశారు. "భారత రాజ్యాంగ స్ఫూర్తికి, కేరళ అసెంబ్లీ పూర్వ ప్రమాణాలకు కట్టుబడి, రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగమే ప్రమాణమవుతుందని విజయన్? పేర్కొన్నారు. ఏడాది ప్రారంభంలో మొదటి సమావేశాల్లో గవర్నర్? శాసనసభనుద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన విధాన ప్రసంగాన్ని గవర్నర్? సభలో ప్రసంగించాల్సి వుంటుంది. కావున క్యాబినెట్? ఆమోదించిన 12,15 మరియు 16పేరాలు చెల్లుబాటు అవుతాయి" అని విజయన్? సభలో పునరుద్ఘాటించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్? 176 ప్రకారం.. సార్వత్రిక ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో, ప్రతి ఏడాది మొదటి సమావేశాల ప్రారంభంలో గవర్నర్? అసెంబ్లీనుద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేయాల్సి వుంటుంది. 2026లో మంగళవారం మొదటి అసెంబ్లీ సెషన్?, 15వ కేరళ అసెంబ్లీ 16వ మరియు చివరి సమావేశం. ఈ ఏడాది చివరలో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## పండక్కి రికార్డు ఎపి ఆర్టిసికి గల్లాపెట్టె ఫుల్లు ..!

అమరావతి : ఈ ఏడాది సంక్రాంతి ఎపిఎస్ఆర్టిసి గల్లాపెట్టె నింపింది. ఆదాయ ఆర్జనలో ఎపిఎస్ఆర్టిసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో జనవరి 19 న ఒక్కరోజే రూ.27.68 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. నిన్న ఒక్కరోజే 50.6 లక్షల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసింది. ఆర్టీసీ చరిత్రలో ఒకేరోజులో ఇంత ఆదాయం ఆర్జించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్?వైజర్లను ఆర్టీసీ ఎండీ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు ఉచిత ప్రయాణాన్ని కూడా జోరుగా చేశారు. ఈ నెల 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ ఏపీఎస్? ఆర్టీసీలో లక్షలాది మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు రాకపోకలను సాగించారని ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. ప్రయివేటు బస్సుల్లో ప్రయాణపు ఛార్జీలు ఎక్కువగా ఉండటంతో పాటు రైళ్లన్నీ ఫుల్లు కావడంతో ఆర్టీసీకి భారీగా ఆదాయం సమకూరింది.

## పంజాబ్ కేసరి వార్తాపత్రిక ప్రింటింగ్‌కు అనుమతించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : పంజాబ్ కేసరి గ్రూప్ వార్తాపత్రిక ప్రింటింగ్‌కు సుప్రీంకోర్టు మంగళవారం అనుమతించింది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు నిర్ణయం కారణంగా.. కొన్ని సంచికల ప్రచురణ ప్రభావితమవుతుందన్న పంజాబ్? కేసరి గ్రూప్? చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సూర్యకాంత్? నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. "మా వార్తాపత్రిక ఒక కథనం కారణంగా నిలిచిపోకూడదు. మా ప్రెస్‌కు విద్యుత్? సరఫరా నిలిపివేయబడింది" అని వార్తాపత్రిక తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్? రోహిత్గి కేసును అత్యవసర విచారణ కోసం ప్రస్తావిస్తూ పేర్కొన్నారు. "ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా పంజాబ్? కేసరిలో ప్రచురితమైన కథనం కారణంగా, ప్రింటింగ్ ప్రెస్‌లకు విద్యుత్? సరఫరా నిలిపివేయబడింది. యజమానుల హోటళ్లు మూసివేయబడ్డాయి. వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబడ్డాయి" అని ముకుల్? రోహిత్గి కోర్టుకు తెలిపారు. పంజాబ్? మరియు హర్యానా హైకోర్టు పిటిషన్?ను విచారించి తీర్పును రిజర్వ్ చేసిందని అన్నారు. అయితే మధ్యంతర ఉపశమనం మంజూరు కాలేదని ఆయన చెప్పారు. పంజాబ్ కేసరి గ్రూప్ కాలుష్య నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలిందని ఆప్? తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. "ఇరుపక్షాల హక్కులకు భంగం వాటిల్లకుండా, కేసు యోగ్యతపై ఎటువంటి అభిప్రాయాలు వ్యక్తం చేయకుండా, పంజాబ్ కేసరి ప్రింటింగ్? ప్రెస్?లు నిరంతరాయంగా కొనసాగాలని మరియు ఇతర ఆస్తులకు సంబంధించి యథాతథ స్థితిని కొనసాగించాలి" అని ధర్మాసనం ఆదేశించింది. పంజాబ్? మరియు హర్యానా హైకోర్టు ఆగ్రూప్ పిటిషన్‌పై తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రింటింగ్? ప్రెస్?లను అనుమతించే తమ ఉత్తర్వులు వారం పాటు కొనసాగుతాయని ధర్మాసనం పేర్కొంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620